RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS

We undertake
Printing of
Daily News Papers

హైదరాబాద్ 24 జులై 2025 గురువారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:49

## ఐదు గ్రామాలకు త్వరలో నక్షా మ్యాప్‌లు ఖరారు

ఆ గ్రామాల్లో సర్వేమ్యాప్, భూధార్ అమలుకు యోచన

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

వార్తా 2 లో



## మహిళలను కోటేశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

-ఘనంగా ఇందిరా మహిళా శక్తి సంబరాలు

-కార్మిక, ఉపాధి పరిశ్రమల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి

వార్తా 2 లో



## 42 శాతం బీసీ రిజర్వేషన్లతో

## ఎన్నికలకు కృతనిశ్చయంతో ఉన్నాం...

కుల సర్వేలో వివరాలు శాసనసభలో వెల్లడించాం...

ముస్లిం రిజర్వేషన్ల సాకుతో బీసీ రిజర్వేషన్లకు బీజేపీ మోకాలడ్డు

దేశానికి రోల్ మోడల్‌గా తెలంగాణ కుల గణన

ఓబీసీ రిజర్వేషన్లకు 2029 లోక్‌సభ ఎన్నికలు లిట్మస్ టెస్ట్

ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేసే విషయంపై ఆలోచిస్తున్నాం...

కుల గణనపై కాంగ్రెస్ ఎంపీలకు నేడు ఢిల్లీలో పవర్ పాయింట్ ప్రజంటేషన్

ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి



ఢిల్లీ: బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతో తెలంగాణలో స్థానిక ఎన్నికలు నిర్వహించేందుకు కృతనిశ్చయంతో ఉన్నామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైకోర్టు సైతం 90 రోజుల్లో (సెప్టెంబరు నెలాఖరులోగా) స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించాలని, 30 రోజుల్లో (జులై నెలాఖరులోగా) రిజర్వేషన్లు ఖరారు చేయాలని ఆదేశించిందన్నారు. ఢిల్లీలోని తన అధికారిక నివాసంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి బుధవారం విలేకరులతో మాట్లాడారు. బీసీలకు విద్యా, ఉపాధి రంగాల్లో రిజర్వేషన్లు, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లకు సంబంధించి తెలంగాణ శాసనసభ పూర్తిస్థాయిలో చర్చించి ఆమోదించిన రెండు బిల్లులను ఆమోదించడంలో కేంద్ర ప్రభుత్వం తాత్సారం చేస్తోందని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ రెండు బిల్లుల ఆమోదానికి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ, రాజ్యసభలో విపక్ష నేత మల్లికార్జున్ ఖర్గేలను గురువారం ఉదయం కలిసి తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ మరియు కుల సర్వే (SEEEPC) జరిపిన తీరు, రాష్ట్ర ప్రభుత్వం అనుసరించిన విధానాలను వివరిస్తామని తెలిపారు. సాయంత్రం కాంగ్రెస్ లోక్‌సభ, రాజ్యసభ సభ్యులకు ఈ అంశాన్ని వివరిస్తామని సీఎం వెల్లడించారు. ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే తెలంగాణ ప్రభుత్వం చేసిన రెండు బిల్లుల ఆమోదానికి పట్టుపడతామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు సంబంధించి తెలంగాణ శాసనసభలో బీజేపీ, బీఆర్ఎస్, సీపీఐ, ఎంఐఎం మద్దతు పలికాయని సీఎం గుర్తుచేశారు. బీసీలకు రిజర్వేషన్లను అడ్డుకునేందుకు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, సంజయ్ ముస్లింలను సాకుగా చూపుతున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండిపడ్డారు.

మిగతా 2లో

## జీహెచ్ఎంసీ కార్మికులు, సిబ్బంది ఆరోగ్యం కోసమే వైద్య శిబిరం

వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

హైదరాబాద్‌లో జీహెచ్ఎంసీ కార్మికులకు ప్రత్యేక వైద్య శిబిరం

ప్రారంభోత్సవంలో జిల్లా ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్

మీ ఆరోగ్యమే మా బాధ్యతగా భావించి ప్రత్యేక వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నాం:జీహెచ్ఎంసీ కార్మికులు,ఉద్యోగులను ఉద్దేశించి మేయర్ గద్వాల విజయలక్ష్మి

పారిశుద్ధ్య కార్మికులు ఆరోగ్యంగా ఉంటేనే సిటీ బాగుంటుంది: కమిషనర్ ఆర్ వి కర్ణన్

వార్తా 2 లో











ప్రజాబలం

24 జూలై 2025 గురువారం

# ప్రపంచ శాంతికి అమెరికా ముప్పు

అమెరికా, కొన్ని నాటో దేశాల అండదండలతో పాలస్తీనాలోని గాజాతో సహా అన్ని ముఖ్య ప్రాంతాలపైన గత ఇరవై నెలలుగా ఇజ్రాయిల్ అత్యంత ఘోరమైన మారణకాండను సాగిస్తోంది. హమాస్ తమ దేశంపై చేసిన దాడిని సాకుగా ఇజ్రాయిల్ చూపుతోంది. హమాస్ జరిపిన అమానుష దాడిని ఆనాడు ప్రపంచం మొత్తం ఖండించింది. ఇజ్రాయిల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు యుద్ధోన్మాదానికి ప్రతీకగా మారిపోయాడు. ఆయన అనుసరిస్తున్న దుర్మార్గమైన వైఖరి పట్ల స్వంత దేశంలోనే తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది.ఇప్పటికే సుమారు 59వేల మందికి పైగా పాలస్తీనా పౌరులు మరణిం చారు. వీరిలో వేలాదిమంది చిన్నారులు, మహిళలు ఉన్నారు. ఐక్యరాజ్యసమితి చేసిన పలు తీర్మా నాలను ఇజ్రాయిల్ ఏ మాత్రం లెక్క చేయకుండా పాలస్తీనాలోని నివాసిత ప్రాంతాలపైన బాంబులు కుమ్మరిస్తోంది. కానీ, ప్రపంచ ప్రజానీకం పాలస్తీనాకు పెద్దఎత్తున తమ సంఘీభావం తెలిపింది. ఎన్నో ప్రాంతాల్లో యూనివర్సిటీ విద్యార్థులు రోడ్ల మీదకు వచ్చి ఇజ్రాయిల్ సాగిస్తున్న దారుణ అణచివేతను గట్టిగా నిరసించారు. పశ్చిమాసియాలోని ఇటీవలి పరిణామాలు ప్రపంచ దేశాలకు ఆందోళన కలిగిస్తున్నాయి. వీటి వెనుక అమెరికా పాత్ర స్పష్టంగా కనిపిస్తోంది. లెబనాన్, సిరియా దేశాలపై విమాన దాడులతో ఇజ్రాయిల్ విరుచుకుపడింది. యెమెన్ దేశంలోని ఓడ రేవులు, విద్యుత్ ప్లాంట్ల పైన దాడులు చేసింది. అమెరికాతో అంటకాగుతూ ఇజ్రాయిల్ పేట్రేగిపోతోంది. ప్రపంచ దేశాలకు ప్రజాస్వామ్యం గురించి, మానవ హక్కుల గురించి నీతిసూత్రాలు వల్లించే అమెరికా, ఇజ్రాయిల్ సాగిస్తున్న ఘోరమైన ఊచకోతను ఏ విధంగానూ కట్టడిచేయకపోగా, పాలస్తీనా అమాన వీయ దాడులకు అన్ని విధాలా సహాయపడుతోంది. ఇజ్రాయిల్ కు ఆర్థిక వనరులను సమకూరుస్తూ, యుద్ధ సామగ్రిని అమ్ము తోంది. ఇరాన్, ఇజ్రాయిల్ దేశాల మధ్య జరిగిన యుద్ధ ప్రభావం అనేక దేశాలపై పడింది. ఒకపక్క అణుశక్తిని కలిగి ఉన్న అమెరికా, ఇజ్రాయిల్ వంటి దేశాలు మరో ప్రక్క ఇరాన్ మాత్రం అణు బాంబులను తయారు చేయ డానికి వీల్లేదని నీతులు వల్లించడం పెద్ద విచిత్రంగా ఉంది. ఐక్యరాజ్య సమితిలో తనకున్న వీటో అధికారాన్ని సైతం అమెరికా ఇప్పటికే పలు దఫాలు దుర్వినియోగం చేసింది.ప్రపంచంలో జరుగుతున్న యుద్ధాలకు అమెరికా అనుసరిస్తున్న దుందుడుకు వైఖరే ముఖ్య కారణం. ప్రపంచ శాంతికి ప్రథమ శత్రువు, పెద్ద అవరోధం అమెరికానే. తమ దేశ రక్షణ రంగ వ్యాపారం కోసం, లాభాపేక్షతో వివిధ దేశాల మధ్య ఉద్రిక్తతలు సఅష్టించి అమెరికా ఆయుధాలు అమ్ముకుంటోంది. రష్యా నుండి ఉత్పత్తులు కొనుగోలు చేస్తే 500 శాతం సుంకాలు విధిస్తామని, బ్రిక్స్ దేశాలపై పది శాతం అదనపు టారిఫ్ విధిస్తామని ట్రంప్ బెదిరింపులకు పాల్పడుతున్నాడు. జి7, షాంఘై, బ్రిక్స్, నాటో వం టివి ఎన్ని కూటములున్నా, అంతర్జాతీయ సదస్సులు అనేకం జరుగుతున్నా ఇజ్రాయిల్‌ను ఒంటరిపాలు చేయడంలో విఫలమ య్యాయి. ప్రపం చానికి ఎటువంటి చక్రవర్తి అవసరం లేదని బ్రెజిల్ అధ్యక్షుడు లూలా ద సిల్వా నిర్మొహమా టంగా ప్రకటించడంఒక పెద్ద ఉపశమనంగా భావించాలి. అమెరికా ఆధిపత్యానికి ధీటుగా ప్రపంచం ప్రత్యామ్నాయాన్ని కోరుకుంటున్నదని ఆయన విస్పష్టంగా ప్రకటించాడు. గత దశాబ్ద కాలంగా మన దేశ ప్రభుత్వం అనుసరి స్తున్న విదేశాంగ విధానం అస్తవ్యస్తంగా మారింది. పాలస్తీనా విషయంలో ఈ వాస్తవం చాలా స్పష్టంగా బహిర్గతమైంది. భారత్ ఎల్లప్పుడూ శాంతి, సామరస్యం వైపు గట్టిగా నిలబడిన చరిత్రను కలిగి ఉంది. అమెరికా, ఇజ్రాయిల్ జోడీ అవలంబిస్తున్న ఆధిపత్య, అరాచక ధోరణులను ఎప్పటికప్పుడు అడ్డుకోవ డంలో మన దేశం వెనుకబడింది. ఇది ఉద్దేశ పూర్వకంగా తీసుకున్న వైఖరి గానే భావించాలి. ఐక్యరాజ్యసమితి చేసిన పలు తీర్మానాల సందర్భాల్లో మన దేశం పాలస్తీనాకు అండగా నిలబడ లేదు. ఎన్నో దశాబ్దాలుగా మనం అనుసరించిన సాంప్రదా యక విదేశీ విధానాన్ని బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం పక్కన పడేసి, అమెరికా కనుసన్నల్లో నడవడం వల్ల మన దేశ గౌరవ, ప్రతిష్టకు భంగం వాటిల్లింది. ఇరాన్ పై ఇజ్రాయిల్, అమెరికా చేసిన సైనిక దాడిని కూడ మన ప్రభుత్వం ఖండించలేదు. గతంలో ప్రధానమంత్రిగా వాజ పేయి నేతృత్వంలోనున్న ప్రభుత్వం కూడా పాలస్తీనా విష యంలో ఈ విధమైన దుస్సాహస వైఖరిని తీసుకోలేదు. ఐక్యరాజ్యసమితి తీర్మానాల ప్రకారం పాలస్తీనాను స్వతంత్ర దేశంగా గుర్తించి, ఆ దేశం ఏర్పాటుకు తగిన చర్యలు వెంటనే తీసుకోవాలి. అందుకు భారత్ తగిన ప్రయత్నం చేయాలి. పాలస్తీనాను అన్నివిధాలా ఆదుకో వాలి. మానవతా సహాయం అందించాలి. వీటితో పాటు పశ్చి మాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలను తగ్గించేందుకు అవసరమైన అన్ని ప్రయత్నాలు చేయాలి. అమెరికాకు వంత పాడే పద్ధతులను భారత్ ఇప్పటికైనా విడనాడాలి.

# జీహెచ్ఎంసీ కార్మికులు, సిబ్బంది ఆరోగ్యం కోసమే వైద్య శిబిరం

హైదరాబాద్ 23, జులై,2025:జీహెచ్ఎంసీ కార్మికులు, సిబ్బంది ఆరోగ్యం పెంపొందించేందుకే ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి సూచనల మేరకు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

జూబ్లిహిల్స్ నియోజకవర్గంలోని కృష్ణకాంత్ పార్క్‌లో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) కార్మికులు, ఉద్యోగులు, పొదుపు సంఘాల సభ్యుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని జిల్లా ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ బుధవారం ప్రారంభించారు.

అనంతరం మంత్రి ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం కార్మికులకు హెల్త్ కిట్‌లను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ...

హైదరాబాద్‌లోని అన్ని ప్రాంతాల్లో జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఆసుపత్రులకు వెళ్లకుండానే అవసరమైన పరీక్షలు, మందులు అందించేలా ఈ శిబిరాలు నిర్వహిస్తున్నామని మంత్రి తెలిపారు. రాష్ట్ర రాజధానిలో ప్రజలు ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో జిల్లా రెవెన్యూ, మున్సిపల్, వైద్య సిబ్బంది కలిసి ఈ ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

హైదరాబాద్‌లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేదుకు 169 బస్తీ దవాఖానలు, 91 ప్రైమరీ హెల్త్ సెంటర్లు, 11 స్పెషాలిటీ ఆసుపత్రులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

30 ప్రాంతాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని, %న్రష్ట్రఎ%% కార్మికులు, ఉద్యోగులు, సిబ్బంది, పొదుపు సంఘాల సభ్యులు ఉచిత పరీక్షలు తప్పనిసరిగా చేసుకుని అవసరమైన మందులు పొందాలని చెప్పారు. సీజనల్ వ్యాధుల నుంచి రక్షణ పొందేందుకు ఈ శిబిరాలు ఉపయోగపడతాయనీ మంత్రి పేర్కొన్నారు.

పేదల సంక్షేమం కు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు.

200 యూనిట్ల ఉచిత గృహ విద్యుత్, సన్నబియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల పంపిణీ వంటి కార్యక్రమాలు చేపడుతుందని చెప్పారు. గ్రేటర్ పరిధిలో 53 వేల రేషన్ కార్డులు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని అన్నారు. వీటి వల్ల 2 లక్షల 31 వేల మందికి ప్రయోజనం కలుగుతుందనీ అన్నారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం విజయవంతంగా అమలు అవుతుందన్నారు. ఇప్పటి వరకూ 200 కోట్ల జీరో టికెట్ ల మైలు రాయిని దాటిందని అన్నారు. తద్వారా 6,700 కోట్ల విలువైన ప్రయాణాన్ని మహిళలు ఉచితంగా చేశారని అన్నారు.

గురుకులాల్లో నాణ్యమైన ఆహారం కోసం మెస్ చార్జీలు పెంచామని తెలిపారు. యువతకు 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని చెప్పారు. రానున్న రోజుల్లోనూ ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుంది" అని అన్నారు.

మేయర్ గద్వాల విజయలక్ష్మి మాట్లాడుతూ...

జీహెచ్ఎంసీ కార్మికులు, ఉద్యోగులు, పొదుపు సంఘాల సభ్యుల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని, గ్రేటర్ హైదరాబాద్‌లోని 30 సర్కిల్‌లలో ఈ శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని మేయర్ తెలిపారు. కార్పొరేటర్లు కోరితే డివిజన్ స్థాయిలో కూడా శిబిరాలు నిర్వహిస్తామన్నారు. "కొందరు మహిళా కార్మికులు ప్రత్యేక వైద్య శిబిరాలను నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. ప్రతి మహిళా ఉద్యోగి తప్పనిసరిగా గైనకాలజీ, సీజనల్ వ్యాధులకు సంబంధించిన పరీక్షలు చేయించుకోవాలన్నారు. వ్యాధులను ప్రారంభంలోనే గుర్తించి తగిన చికిత్స తీసుకోవాలి" అని ఆమె సూచించారు.

కమిషనర్ ఆర్ వి కర్ణన్ మాట్లాడుతూ..

క్షేత్ర స్థాయిలో ఫ్రంట్ లైన్ లో ఉంటూ పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టేది కార్మికులేనని అన్నారు. అనారోగ్యం బారిన పడే అవకాశాలు ఎక్కువ ఉంటాయన్నారు. పారిశుద్ధ్య కార్మికులు బాగుంటేనే సిటీ బాగుంటుందని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్య పరీక్షలు చేసుకునేందుకు ముందుకు రావాలన్నారు. ఈ వైద్య శిబిరాల ద్వారా బేసిక్ నుంచి సూపర్ స్పెషాలిటీ వైద్యం అందుతుందన్నారు.

ఈ శిబిరాల్లో కార్మికుల ఆరోగ్యాన్ని కాంక్షించి అందిస్తున్న కిట్స్ ను కార్మికులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఈ ప్రత్యేక వైద్య శిబిరాలకు మంచి స్పందన లభించింది. జీహెచ్ఎంసీ కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, కార్పొరేటర్లు, అజారుద్దీన్, నవీన్ యాదవ్ , అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను కోటేశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

## -ఘనంగా ఇందిరా మహిళా శక్తి సంబరాలు

## -కార్మిక, ఉపాధి పరిశ్రమల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ జూలై 23:**కోటి మంది మహిళలను కోటేశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. మందమర్రి మండలంలోని అందుగులపేటలో గల సాయి మిత్ర గార్డెన్స్‌లో ఇందిరా మహిళా శక్తి సంబరాలు నిర్వహించారు. బుధవారం జరిగిన ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి హాజరైనారు. ఈసందర్భంగా మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి కీ మహిళలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి సీఎంఆర్ఎఫ్ నిధుల చెక్కులు బాధితులకు, అర్హులైన పేదలకి కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేశారు. మహిళల సాధికారత మరియు కుటుంబ ఆర్థిక స్థితిని మెరుగుపర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న సంక్షేమ చర్యలపై మంత్రి వివరణ ఇచ్చారు. మహిళల జీవితాలలో పాజిటివ్ మార్పు తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి సంబరాలు మహిళల ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు, వారి సామాజిక పాత్రను గుర్తించేందుకు ముఖ్య వేదికగా నిలిచిందని మంత్రి పేర్కొన్నారు. పేద ప్రజల అభివృద్దే ధ్యేయంగా తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. రాష్ట్రంలో గిగ్ వర్కర్స్ కు సమాన పనికి సమాన వేతనం,ఉద్యోగ భద్రత కల్పించే విధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తుందన్నారు.సింగరేణి సంస్థలో పని చేసే ఔట్ సోర్సింగ్ వర్కర్స్ ఉద్యోగులకు మినిమం వేజెస్ పెంచేలా సింగరేణి సిఎండి తో చర్చిస్తానన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తుందన్నారు.వడ్డీ లేని రుణాల ద్వారా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇందిరమ్మ ఇళ్లు,200 యూనిట్ల ఉచిత విద్యుత్,రైతు భరోసా,మహిళలకు ఫ్రీ బస్,గ్యాస్ సబ్సిడీ,కొత్త రేషన్ కార్డులు,రాజీవ్ ఆరోగ్య శ్రీ ద్వారా 10 లక్షల ఉచిత వైద్యం అందిస్తుందన్నారు.చెన్నూరు నియోజకవర్గం లో 3882 కొత్త రేషన్ కార్డులను మంజూరు చేశామన్నారు. 3880 మంది పేర్లను రేషన్ కార్డుల్లో కొత్తగా పేర్లు నమోదు చేయడం జరిగిందన్నారు. తెలంగాణలో రైతులకు భరోసా కల్పిస్తూ సన్న రకం వడ్లకు 500 రూపాయల బోనస్ కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందన్నారు. దేశంలో ఏ రాష్ట్రం కూడా అమలు చేయలేని సన్న బియ్యం పథకాన్ని తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. 9 వేల కోట్లతో సన్న బియ్యం పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందన్నారు. చెన్నూరు నియోజక వర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామన్నారు. ఇల్లు వచ్చిన లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలు తొందరగా చేపట్టాలన్నారు. మహిళ సమైక్య సంఘాల తోడ్పాటు అందించేందుకే మహిళా శక్తి పథకం కింద మందమర్రి లో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానన్నారు. మహిళ శక్తి పథకం కింద స్వయం సహాయక మహిళ సంఘాలకు క్యాంటీన్లు,ఎలక్ట్రిక్ బస్సులు,పెట్రోల్ బంక్ లు మంజూరు చేస్తున్నామన్నారు. 2000కోట్ల రూపాయల ఖర్చుతో మహిళకు ఫ్రీ బస్ సౌకర్యం కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించిందన్నారు. 24 వేల కోట్ల రూపాయలను ఏక కాలంలో రుణ మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అడిషనల్ కలెక్టర్ చంద్రయ్య, డిఆర్డిఓ కిషన్, ఆర్. డి .ఓ శ్రీనివాస్ రావు, తహసిల్దార్ పి. సతీష్ కుమార్ మండల స్థాయి అధికారులు ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# 42 శాతం బీసీ రిజర్వేషన్లతో ఎన్నికలకు కృతనిశ్చయంతో ఉన్నాం...

మొదటి పేజీ తరువాయి

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సొంత రాష్ట్రం గుజరాత్, ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న ఉత్తరప్రదేశ్, ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయం ఉన్న మహారాష్ట్రలోనూ ముస్లింలకు రిజర్వేషన్లు అమలవుతున్నాయని... బీజేపీ నేతలకు దమ్ముంటే ఆ రాష్ట్రాల్లో ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తామని ప్రకటించాలని సీఎం సవాల్ విసిరారు. గుజరాత్‌లో ముస్లింలకు రిజర్వేషన్లు అమలవుతున్నాయని... ఇక ముందు అమలు చేస్తామని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఒక ఇంటర్వ్యూలో చెప్పిన విషయాన్ని ప్రస్తావిస్తూ, బీజేపీ నేతలు అందుకు ఆయనను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తారా అని సీఎం ప్రశ్నించారు.

తెలంగాణలో సామాజిక, ఆర్థిక, ఉపాధి, విద్యా, రాజకీయ మరియు కుల సర్వే ప్రక్రియను 2024, ఫిబ్రవరి 4న మొదలు పెట్టి 2025, ఫిబ్రవరి 4వ తేదీ నాటికి పూర్తి చేసి శాసనసభలోనూ ఆమోదించామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అందుకే తెలంగాణలో ఫిబ్రవరి 4ను సామాజిక న్యాయ దినోత్సవంగా (సోషల్ జస్టిస్ డే) జరుపుతున్నామని తెలిపారు. ఈ సర్వేలో తెలంగాణలో 3.55 కోట్ల మంది వివరాలు సేకరించామని సీఎం పేర్కొన్నారు. సర్వే వివరాలను శాసనసభ ముందుంచామని... దాని ప్రకారం 56.4 శాతం బీసీలు, 17.45 శాతం ఎస్సీలు, 10.08 శాతం ఎస్టీలు, 10.09 శాతం ఉన్నత వర్గాల వారు ఉన్నారని సీఎం చెప్పారు. తెలంగాణలో 3.09 శాతం మంది తాము ఏ కులానికి చెందమని ప్రకటించారని.. తెలంగాణలో ఇదో కొత్త పరిణామమని అన్నారు. సర్వే వివరాలను స్వతంత్ర నిపుణుల సలహా కమిటీకి ఇచ్చామని, వారు దానిపై చర్చించి నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించారని ముఖ్యమంత్రి తెలిపారు. ఆ నివేదికను మంత్రివర్గంలో చర్చించి శాసనసభలో ప్రవేశపెడతామని వెల్లడించారు. సర్వే చేసినప్పటికీ వ్యక్తిగత వివరాలు వెల్లడించకూదని... అది వ్యక్తిగత డేటా ప్రైవసీ యాక్ట్‌కు విరుద్ధమని సీఎం ఓ ప్రశ్నకు సమాధానమిచ్చారు. కుల గణన విషయంలో తెలంగాణ ప్రభుత్వం దేశానికి రోల్‌మోడల్‌గా నిలిచిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కుల గణన చేపట్టమని సుప్రీంకోర్టుకు అఫిడవిట్ సమర్పించిన బీజేపీ ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం కుల గణన చేపట్టాక తమను అనుసరిస్తూ కుల గణనకు గెజిట్ విడుదల చేసిందన్నారు.. తెలంగాణ వేసిన రోడ్ మ్యాప్‌ను దేశవ్యాప్తంగా కుల గణన సేకరణకు కేంద్ర ప్రభుత్వం వినియోగించుకోవాలని సీఎం సూచించారు. కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు భారత్ జోడో యాత్ర చేపట్టిన రాహుల్ గాంధీ తాము అధికారంలోకి వస్తే కుల గణన చేపడతామని తెలంగాణలో ప్రకటించారని, ఆయన ప్రకటించినట్లుగానే తెలంగాణలో అధికారంలోకి రాగానే కుల గణన చేపట్టామని తెలిపారు.


రాబోయే 2029 లోక్‌సభ ఎన్నికలు ఓబీసీ రిజర్వేషన్లకు లిట్మస్ టెస్ట్‌గా నిలుస్తాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. రైతు బిల్లుల రద్దు విషయంలోనూ తొలుత మొండికేసిన బీజేపీ ప్రభుత్వాన్ని మెడలు వంచి రద్దు చేయించామని... కుల గణన విషయంలో తమ మార్గంలో నడిచేలా చేశామని సీఎం తెలిపారు. ఈడబ్ల్యూఎస్ కు 10 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం తోనే 50 శాతం రిజర్వేషన్ల పరిమితి అంశం పక్కకు పోయిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

ఉప రాష్ట్రపతి పదవి తెలంగాణకు ఇవ్వాలి

ఉప రాష్ట్రపతి జగ్ దీప్ ధన్‌ఖడ్ రాజీనామాకు కారణాలేమిటో తనకు తెలియదని, కానీ ఆ రాజీనామా దురదృష్టకరమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఉప రాష్ట్రపతి పదవిని ఈదఫా తెలంగాణకు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ఉప రాష్ట్రపతిగా ఉన్న తెలుగు వ్యక్తి వెంకయ్య నాయుడును రాష్ట్రపతి కాకుండా ఇంటికి పంపించారని, సికింద్రాబాద్ నుంచి గెలిచి కేంద్ర మంత్రిగా ఉన్న బీసీ నేత దత్తాత్రేయను గవర్నర్‌గా పంపి ఆ పదవిని కిషన్ రెడ్డికి ఇచ్చారని సీఎం అన్నారు. బీసీ నేతగా ఉన్న సంజయ్‌ను బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి తొలగించి కిషన్ రెడ్డికి, ఆయన తర్వాత రాంచందర్‌రావుకు ఇచ్చారని, బీజేపీ బీసీలకు అన్యాయం చేసిందని సీఎం విమర్శించారు.

దత్తాత్రేయ గవర్నర్ పదవీ కాలం కూడా ముగిసిపోయిందన్నారు. బీసీలకు చేసిన ఈ అన్యాయాన్ని సరిచేసుకునేందుకు దత్తాత్రేయకు ఉప రాష్ట్రపతి పదవి ఇస్తే బాగుంటుందని సీఎం అభిప్రాయపడ్డారు. అయితే ఉప రాష్ట్రపతి ఎన్నికలో అంతిమ నిర్ణయం కాంగ్రెస్ అధిష్టానానిదేనని, తనను అవకాశం ఉంటే దత్తాత్రేయకు మద్దతు ఇచ్చే విషయంలో ప్రయత్నం చేస్తానని సీఎం ఓ ప్రశ్నకు సమాధానం చెప్పారు. స్థానిక సంస్థల్లో ఇద్దరు పిల్లల నిబంధనను ఎత్తివేసే విషయాన్ని తీవ్రంగానే పరిశీలిస్తున్నామని మరో ప్రశ్నకు సీఎం రేవంత్ రెడ్డి బదులిచ్చారు. సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు (బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ శాఖలు) షబ్బీర్ అలీ, హర్కార వేణుగోపాల రావు (ప్రోటోకాల్, ప్రజా సంబంధాలు), ఎంపీలు డాక్టర్ మల్లు రవి, చామల కిరణ్ కుమార్‌రెడ్డి, రామసహాయం రఘురామిరెడ్డి, పోరిక బలరాం నాయక్, కుందూరు రఘువీర్ రెడ్డి, గడ్డం వంశీ కృష్ణ, డాక్టర్ కడియం కావ్య, సురేశ్ షెట్కార్, అనిల్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# అపర భగీరథుడు ఆర్థర్ కాటన్



"నిత్య గోదావరీ స్నాన పుణ్యదోయోమహామతిః, స్మరామ్యాంగ్లేయ దేశీయం కాటనుం తం భగీరథం" ఆంధ్ర ప్రదేశ్ లోని ఉభయ గోదావరి నదీ తీర వాసులు గోదావరీ స్నానాల సమయంలో సంకల్పం చేసేప్పుడు పఠించే సాంప్రదాయం ఆచరిస్తారు. అపర భగీరథుడైన ఆంగ్లేయ ఇంజినీర్ సర్ ఆర్థర్ కాటన్ కారణంగా తాము నిత్యం ఉదయాన్నే గోదావరి స్నానమా చరించే భాగ్యం కలిగిందన్నది దాని సారాంశం. కేవలం గోదావరి స్నానమాచరించే అవకాశమే కాదు, తమ జీవితాల్లో సమూల మార్పులకు మూలం ఆర్థర్ కాటన్ ఆలోచనే అని గోదావరి తీర వాసులు నేటికీ విశ్వసిస్తారు. అందుకు అనుగుణంగా ఆయనను నిత్యం తమ పూజా మందిరంలో కొలిచేవాళ్లు, తమ ఇంటి వద్ద, సమీపాలలో కాటన్ మహాశయుని విగ్రహాలు ఏర్పాటు చేసుకుని ఆరాధించేవాళ్లు చాలామంది కనిపిస్తారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రగతిలో అనేక అంశాలలో గోదావరి, కృష్ణా తీరం ముందు ఉండడంలో కాటన్ శ్రమ ఉందని భావించక తప్పదు. కాటన్ దొర అని గోదావరి ప్రజలు అభిమానంగా పిలుచుకొనే జనరల్ సర్ ఆర్థర్ కాటన్ (మే 15, 1803 – జూలై 24, 1899) బ్రిటిషు సైనికాధికారి, నీటిపారుదల ఇంజనీరు. కాటన్ తన జీవితాన్ని బ్రిటిషు భారత సామ్రాజ్యములో నీటిపారుదల, నావికాయోగ్యమైన కాలువలు కట్టించడానికి జీవితాన్ని ఫణంగా పెట్టిన మేధావి, కార్యశీలి. కాటన్ 15 ఏళ్ల వయసులో ఈస్ట్ ఇండియా కంపెనీ ఇంజనీరింగు సర్వీసుల్లో చేరి శిక్షణ పొందారు. 1819లో రాయల్ ఇంజనీర్స్ దళంలో సెకండ్ లెఫ్టినెంట్‌గా నియమితుడైన ఆయన విధి నిర్వహణలో భాగంగా 18 ఏళ్ల వయసులో భారత దేశానికి వచ్చి మొదటిసారిగా మద్రాస్‌లో ఉద్యోగిగా పనిచేశారు. అక్కడి నుంచి ఈస్ట్ ఇండియా కంపెనీ తరుపున దక్షిణ భారత చెరువుల శాఖకు ఇంజనీర్‌గా నియమితులయ్యారు. ఆ సమయంలో 1828–29 మధ్య కాలంలో కావేరీ నది వరద సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం కృషి చేశారు. కరువు పీడిత ప్రాంతం గోదావరి డెల్టాగా రూపాంతరం చెందడంలో ధవళేశ్వరం వద్ద నిర్మించిన ఆనకట్ట ప్రధాన పాత్ర పోషించింది. అప్పటి జిల్లా అధికారిగా ఉన్న సర్ హెన్రి మౌంట్ పంపించిన నివేదిక ఆధారంగా ఆనకట్ట నిర్మాణం ఆలోచన తెరమీదకు వచ్చింది. ఆర్థర్ కాటన్ అనే ఇంజనీరుకు సదరు ప్రతిపాదన అప్పగించి, సాధ్యాసాధ్యాలు పరిశీలించాలని బ్రిటీష్ ప్రభుత్వం అప్పగించడంతో ఆయన అందుకు అనువైన ప్రాంతం కోసం సుదీర్ఘ అన్వేషణ చేశారు. అలా 1840లోనే కృష్ణా నదిపై ఆనకట్ట నిర్మాణ సాధ్యాసాధ్యాలపై ఆయన రూపొందించి, ప్రభుత్వానికి సమర్పించిన నివేదికను అప్పటి మద్రాసు గవర్నరు మార్కస్ ట్వేల్ డేల్ ఆమోదించారు. లండన్‌లోని బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ఆమోదానికి పంపించారు. ప్రాజెక్టు రిపోర్టును పరిశీలించిన తర్వాత, 1846 ధవళేశ్వరం వద్ద గోదావరిపై ఆనకట్టను కాటన్ ఆధ్వర్యంలో నిర్మించేందుకు లండన్ నుంచి అనుమతి లభించింది. 1847 ఏప్రిల్ నెలలో ఆనకట్ట నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఆనకట్ట నిర్మాణంలో పది వేలమంది కూలీలతో పాటుగా ఐదు వందల మంది వడ్రంగులు, ఐదు వందల మంది కమ్మరులను వినియో గించారు. ధవళేశ్వరం వద్ద గోదావరి సుమారుగా 6 కి.మీ. వెడల్పు ఉంటుంది. 1847 అగస్టు మూడో వారంలో రైల్వే వ్యాగన్ల ద్వారా ఉక్కు, రాయిని ధవళేశ్వరానికి తరలించారు. దాంతో యంత్ర సామాగ్రితో నిర్మాణపు పనులు ముమ్మర మయ్యాయి. నది ఒడ్డుకు చేర్చిన రాళ్లు, ఇతర సామగ్రిని పడవల ద్వారా నదిలోని నిర్మాణ ప్రాంతానికి రవాణా చేసేవారు. ఇందుకు 25 టన్నుల భారం మోయగల 18 నావలను వినియోగించారు. కాటన్ కు కూలీలతో పాటుగా ఇంజనీర్లయిన భారతీయులు కూడా కొందరు తోడుగా ఉన్నారు. వారిలో తొలి నాటి ఇంజనీర్లలో ఒకరైన రాజ్ బహుదూర్ వీణం వీరన్న కూడా ఉన్నారు. కాటన్ పర్యవేక్షణలో ఈ ఆనకట్టను వేగంగా పూర్తి చేశారు. తర్వాత 1852 గన్నవరం అక్విడక్టు పనులు కూడా కాటన్ ప్రారంభించారు. ఐదేళ్ల లోనే నిర్మాణం జరగడంతో 1852 నాటికి అందుబాటు లోకి వచ్చింది. ధవళేశ్వరం వద్ద ప్రస్తుతమున్న సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజ్‌కి పూర్వ రూపంగా ఆనకట్ట ఉండేది. అనేక వరదల తాకిడికి ఆనకట్ట దెబ్బ తినడంతో చివరకు 1970వ దశకంలో కొత్తగా బ్యారేజ్ నిర్మాణం చేశారు. 20వ శతాబ్దం తొలినాళ్లలోనే ఆయా ప్రాంతాల్లో వెనువెంటనే ఆరు లక్షల ఎకరాల భూమి సాగు కిందికి రావడం తో పాటు, పారిశ్రామి కాభివృద్ధి, విస్తారంగా పంటలు, రవాణా సదుపాయాలు ధవళేశ్వరం ఆనకట్ట ద్వారా గోదావరి జల ప్రవాహం ద్వారా లభించాయి. కృష్ణానదిపై విజయవాడ వద్ద ఆనకట్టకు ప్రోద్బలం కూడా కాటన్ దే. ఆయన బెంగాల్, ఒడిసా, బీహారు, మొదలైన ప్రాంతాల నదులను మానవ ఉపయోగం చేయడానికి ఎన్నో పరిశోధనలు, పరిశీలనలు చేశాడు. తెలుగు వారే కాదు తమిళులు, ఒరియాలు, బెంగాలీలు, ఒరియాలు, బీహారీలు మొత్తం భారతీయులే ఆయనకు ఎంతో రుణ పడి ఉంటారు. తమపాలిట దుఃఖదాయినిగా ఉన్న గోదావరిని, ప్రాణదాతగా మార్చిన ఆర్థర్ కాటన్... అపర భగీరథునికి, ప్రాతః స్మర స్మరణ చేయడం తప్ప ఏమిచ్చుకో గలరు.

# నవయుగ కవి చక్రవర్తి పద్మభూషణ్ గుఱ్ఱం జాషువా



## –నేడు ఆయన వర్ధంతి

ఒక అంటరాని వాడు,పవిత్రమైన హిందూ గ్రంథాలు ,కావ్యాలు చదువుతున్నాడని ఇటు హిందూ ఛాందసులు కన్నెర్రజేస్తే,క్రైస్తవుడైవుండి హిందూ నాటకాలు రాసి హిందూమతప్రచారానికి తోడ్పడుతున్నాడని క్రైస్తవ మతాధిపతుల ఆగ్రహానికి గురైన జాషువా 1895 సెప్టెంబరు 28 న, గుంటూరు జిల్లా వినుకొండలో జన్మించారు.తండ్రి వీరయ్యది యాదవ కులం,తల్లి లింగమ్మ క్రైస్తవ మతస్థురాలు.ఒక వంక దారిద్ర్యం, మరోవంక కుల మత పోటు. బాల్యంనుంచే జాషువా ఎన్నో అవమానాల్ని,అవహేళనల్ని,ఛీత్కారాలను ఎదుర్కొన్నారు. చిన్నతనం నుంచేతిరగబడే తత్వంతో వీటన్నింటినీ అధిగమించిన జాషువా, విద్యార్థి దశనుంచే వ్యంగచిత్రాలు గీయడం, గొల్లసుద్దులు పాడుకోవడం,ఇలా లలిత కళల పట్ల ఆసక్తి పెంచుకోవడం ప్రారంభించారు. దీపాల పిచ్చయ్యశాస్త్రి, జూపూడి హనుమచ్ఛాస్త్రి వంటి కొందరు జాషువా ఉన్నతికి తోడ్పడితే,మరికొందరు జాషువాను కులంపేరుతో తీవ్రంగా అవమానించారు.జీవితంలో ఎన్నోసార్లు, ఎన్నోచోట్ల జాషువా కవిత్వం విని ఆనందించిన వారు, కరతాళ ధ్వనులతో తమ హర్షాన్నిప్రకటించిన వారు, అతని కులం తెలుసుకొని అవమానించారని, జాషువా ఆవేదన పడినా,నిరుత్సాహంతో క్రుంగిపోక "కళకు కులమతాలున్నాయా?" అని ప్రశ్నిస్తూ, వాటిని ఆత్మస్థైర్యంతో ఎదుర్కొని గొప్పకవిగా ఖ్యాతిని పొందారు."విశ్వనరుడ నేను" అని సామాజిక వాస్తవికతను నిర్భయంగా చాటారు.'భారతవీరుడు'అనేపద్యకావ్యాన్ని,'రుక్మిణీకళ్యాణం'అనేనాటకాన్ని,ఇక...ఫిరదౌసి,గబ్బిలం, నేతాజీ, బాపూజీ,,క్రీస్తు చరిత్ర,ముంతాజ్ మహల్(ఈ కావ్యాన్ని తాను అమితంగా ప్రేమించిన తన తల్లికి అంకితం ఇచ్చారు),శ్మశానవాటిక వంటి ఖండకావ్యాలు ఎన్నో రాసారు. మరెన్నో కవితా ఖండికలు అలనాటి ప్రముఖ సాహిత్య మాసపత్రిక 'భారతి 'లో వెలువరించారు.కవితావిశారద,కవికోకిల,కవిదిగ్గజ,నవయుగ కవిచక్రవర్తి,మధుర శ్రీనాథ లాంటి బిరుదులను సాహితీ ప్రియులు ప్రదానం చేస్తే,ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ, కేంద్ర సాహిత్య అకాడమీ, అవార్డులతో సత్కరించాయి.వీటన్నిటికీ మకుటాయమానంగా భారత ప్రభుత్వం 'పద్మభూషణ్ 'అవార్డుతో విశిష్ట పురస్కారాన్ని అందజేసింది."రాజు మరణించె, నొక తార రాలిపోయెకవియు మరణించె ,నొక తార గగనమెక్కెరాజు జీవించె ఱాతి విగ్రహములందుసుకవి జీవించె ప్రజల నాలుకల యందు"అన్న జాషువా, ఆణిముత్యాల్లాంటి రచనలను తెలుగుజాతికి అందించిన జాషువా , 1971 జులై 24 న గుంటూరులో కీర్తిశేషులయ్యారు.

# లిక్కర్ కథ చాలా ఉంది...

విజయవాడ, జూలై 23, ఏపీలో మద్యం కుంభకోణం ప్రకంపనలు సృష్టిస్తోంది. దేశంలోనే అతిపెద్ద కుంభకోణం అని కూటమి ప్రభుత్వం చెబుతోంది. కానీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాత్రం కొట్టి పారేస్తోంది. ఇది రాజకీయ ప్రేరేపిత కుట్ర కేసుగా అభివర్ణిస్తోంది. అయితే క్షేత్రస్థాయిలో పరిస్థితులు చూస్తే మాత్రం తప్పనిసరిగా మద్యం కుంభకోణం జరిగి ఉంటుందని ఎక్కువమంది అభిప్రాయపడుతున్నారు. ఒకప్పటి వైసిపి కీలక నేత విజయసాయిరెడ్డి సైతం మద్యం కుంభకోణం జరిగిందని ఆరోపించారు. హైదరాబాద్ కేంద్రంగా సిట్టింగులు కూడా జరిగాయని.. అందులో తాను సైతం పాల్గొన్నానని.. తనకు మాత్రం సంబంధం లేదని ఆయన చెప్పుకొచ్చిన సంగతి తెలిసిందే. అయితే తాజాగా ఎంపీ మిధున్ రెడ్డి అరెస్ట్ అయ్యారు. అదే సమయంలో ఈ కేసుకు సంబంధించి తొలి చార్జ్ షీట్ ను కోర్టుకు సమర్పించింది ప్రత్యేక దర్యాప్తు బృందం. ఒకటి కాదు రెండు కాదు మూడు 3,500 కోట్ల రూపాయల కుంభకోణం ఇది అని తేల్చేసింది. త్వరలో అంతిమ లబ్ధిదారుడు ఎవరు అనేది తెలుస్తామని కూడా స్పష్టం చేసింది. 20 రోజుల్లో మరో చార్జిషీట్ దాఖలు చేస్తామని చెప్పింది.వాస్తవానికి 2019 ఎన్నికల్లో మద్య నిషేధం హామీ ఇచ్చారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి. నవరత్నాల్లో భాగంగా సంపూర్ణ మద్యపాన నిషేధానికి హామీ ఇచ్చారు. అయితే అధికారంలోకి వచ్చాక మాట మార్చారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా దశలవారీగా దుకాణాలను మూసివేస్తామని చెప్పి.. స్వయంగా ప్రభుత్వమే నడిపే విధంగా మద్యం పాలసీని అమాంతం మార్చారు. అక్కడే మద్యం కుంభకోణానికి బీజం పడింది. ఎక్కడో కేంద్రం సర్వీసులో ఉన్న అధికారిని తెచ్చి మద్యం పాలసీని తయారు చేసే బాధ్యతలు అప్పగించారు. 2019 ఎన్నికల్లో జనసేన అభ్యర్థిగా పోటీ చేసిన రాజ్ కసిరెడ్డిని తెచ్చి సూత్రధారిగా మార్చారు. ఎంపీ మిధున్ రెడ్డి తెర వెనుక ఉండి నడిపించారు. మద్యం తయారీదారులతో పాటు డిస్టలరీలను తమ అదుపులోకి తెచ్చుకున్నారు. నాసిరకం మద్యం తయారీని ప్రోత్సహించారు. తద్వారా ప్రతీ సీసాకు కమిషన్ ఇంతా అని నిర్దేశించారు. అప్పటివరకు ఉన్న ప్రీమియం మద్యం బ్రాండ్లు కనిపించకుండా పోయాయి. చాలా రకాల కొత్త బ్రాండ్లు కనిపించాయి. దేశవ్యాప్తంగా వినిపించని బ్రాండ్లు సైతం ఏపీలో దర్శనం ఇవ్వడం విశేషం. షాపులు నడిపేది ప్రభుత్వం.. మద్యం కంపెనీలు వైసీపీ నేతలువి.. డిస్టలరీలు వారి కంట్రోల్ లోనే ఉండేవి.. కేవలం మద్యం పాలసీ మారింది. కానీ నడిపేది వైసిపి నేతలు. లబ్ధి పొందింది వారే. కానీ నాసిరకం మద్యంతో ప్రజారోగ్యానికి తీరని భంగం వాటిల్లింది. దాదాపు 30 వేల మందికి పైగా నాసిరకం మద్యానికి బలయ్యారని ఆరోపణలు కూడా బలంగా వినిపించాయి.అయితే మద్యం కుంభకోణంలో ప్రధాన సూత్రధారి రాజ్ కసిరెడ్డి కానీ ఆయన వెనుక ఉండి నడిపించింది అంతా పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి అని ప్రత్యేక దర్యాప్తు బృందం గుర్తించింది. కల్తీ మద్యం ద్వారా సంపాదించిన సొమ్ముతో బంగారం వ్యాపారం, రియల్ ఎస్టేట్ లావాదేవీలు జరపడం, విదేశాల్లో మైనింగ్ వంటివి చేశారని గుర్తించింది సిట్. మద్యం పాలసీలో కీలక పాత్ర పోషించారు అప్పటి బేవరేజస్ చైర్మన్ వాసుదేవ రెడ్డి. వాస్తవానికి ఆయన ఈ రాష్ట్రానికి చెందిన అధికారి కాదు. ఐఆర్ఎస్ అధికారిగా ఉండేవారు. ఆయనను డిప్యూటేషన్ పై తీసుకొచ్చి అస్మదీయ అధికారిగా మార్చేశారు. ఎక్సైజ్ శాఖ అధికారిగా ఉన్న సత్య ప్రసాద్ ని కన్వర్టెడ్ ఐఏఎస్ గా పదోన్నతి కల్పిస్తామని ప్రలోభ పెట్టారు. వారిద్దరిని పావుగా మార్చుకొని దోపిడీకి పాల్పడింది మాత్రం మిధున్ రెడ్డి అని ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణలో తేలినట్లు తెలుస్తోంది. మద్యం కుంభకోణంలో అంతిమ లబ్ధిదారు ఎవరు అన్నది బహిరంగ రహస్యమే. కానీ ఈ బృందంలో ఎక్కువ లాభ పడింది మాత్రం పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి ప్రతి నెలా 5 కోట్ల రూపాయల వరకు మిధున్ రెడ్డికి వాటాల రూపంలో వెళ్లేవని తెలుస్తోంది. ఆయన కుటుంబీకులు డైరెక్టర్లు గా ఉన్న పి ఎల్ ఆర్ ప్రాజెక్టు ప్రైవేట్ లిమిటెడ్ ఖాతాల్లో ఆ నగదును జమ చేసుకున్నట్లు తేలింది. అయితే ఒక పద్ధతి ప్రకారం మద్యం కుంభకోణానికి పాల్పడినట్లు తెలుస్తోంది. కేవలం నగదు అమ్మకాలకు మాత్రమే ప్రోత్సహించారు. గూగుల్ పే, ఫోన్ పే వంటి డిజిటల్ లావాదేవీలు పైకి చూపి.. నగదు అమ్మకాల ద్వారా కుంభకోణానికి తెరలేపినట్లు సిట్ విచారణలో స్పష్టమైంది.మరోవైపు మద్యం కుంభకోణంలో అంతిమ లబ్ధిదారుడు కీలక నేత అయితే.. అంతిమంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకిలబ్ధి చేకూర్చాలని భావించినట్లు సీట్ చెబుతోంది. మద్యం కుంభకోణం ద్వారా సంపాదించిన సొమ్మును 2024 ఎన్నికల్లో వైసిపి అభ్యర్థులకు పంచాలని ప్రయత్నించినట్లు విచారణలో తేలింది. ఈ కేసులో 40 మంది నిందితులు ఉండగా.. ఇప్పటివరకు అరెస్టయిన 12 మంది మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డికి అత్యంత సన్నిహితులు. వీరే ఈ మద్యం కుంభకోణంలో కీలక పాత్ర పోషించారు. మద్యం ద్వారా వచ్చిన ఆదాయంతో ఇతర వ్యాపారాలు చేశారు. అదే సొమ్మును హవాలా రూపంలో విదేశాలకు తరలించి మైనింగ్ వ్యాపారాన్ని చేపట్టారు. ఇలా దోచేసిన సొమ్మును 175 నియోజకవర్గాలకు పంపించి మరోసారి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలిచేందుకు వ్యూహరచన చేశారు. అయితే వీరు ఒకటి తలిస్తే దైవము ఒకటి తలచినట్టు.. ప్రజా తీర్పు తారుమారు కావడంతో.. ఏపీలో అధికారం మార్పిడి కావడంతో అడ్డంగా బుక్ అయినట్లు తెలుస్తోంది. మొత్తానికి అయితే అంతిమ లబ్ధిదారుడు ఎవరు? ఆ సొమ్ముతో ఏం చేయదలుచుకున్నారో ఏపీ ప్రజలకు స్పష్టంగా తెలిసింది. ఈ విషయంలో మాత్రం ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణకు హాట్సాఫ్ చెప్పాల్సిందే.

# రాంకీ కంపెనీలో అగ్ని ప్రమాదం

మేడ్చల్ దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధి,తండా 2 లో ఉన్న రాంకీ కంపెనీలో బుధవారం ఉదయం అగ్నిప్రమాదం సంభవించింది. చెత్త ను డంప్ చేస్తున్న సమయంలో కంపెనీలోని కెమికల్ వేస్టేజ్ రియాక్ట్ అవ్వడం తో మంటలు చెలరేగాయి. దీంతో కంపెనీ సిబ్బంది పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను అదుపుచేశారు. చెత్తకు నిప్పు అంటుకోవడంతో దట్టమైన పొగలు వ్యాపించాయి. ఈ ఘటన లో ఎవరికీ ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు .

# ఫ్రీ బస్సులకు చకచకా ఏర్పాట్లు

అమరావతి, జూలై 23, ఎన్నికల హామీలపై దృష్టి పెట్టింది కూటమి ప్రభుత్వ. అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తవుతున్న క్రమంలో సంక్షేమ పథకాలపై ఫుల్ ఫోకస్ చేసింది. ఇప్పటికే తల్లికి వందనం పథకం అమలు చేసింది. విద్యా సంవత్సరం ప్రారంభం రోజున ఈ పథకానికి శ్రీకారం చుట్టింది. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి ఈ పథకం వర్తింపజేసింది. మరోవైపు తల్లికి వందనం రెండో విడత నిధులు కూడా జమ చేసింది. ఒకటో తరగతి ప్రవేశాలు పొందిన విద్యార్థులతో పాటు ఇంటర్లో చేరిన వారికి సైతం నిధులు జమ చేసింది. అంతటితో ఆగకుండా వివిధ సాంకేతిక కారణాలతో ఈ పథకం నిలిచిపోయిన వారికి సైతం తప్పులు సరిచేసి అందించింది కూటమి ప్రభుత్వం. ఇదే స్ఫూర్తితో అన్నదాత సుఖీభవ పథకానికి సైతం అన్ని ఏర్పాట్లు చేసింది. మరోవైపు ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణానికి సంబంధించి పథకానికి కూడా కసరత్తు ప్రారంభించింది. దీనికి సంబంధించి మరిన్ని వివరాలు తాజాగా ప్రకటించింది. ఈరోజు ఈ పథకానికి సంబంధించి సీఎం చంద్రబాబు అధికారులతో సమీక్ష జరిపారు. ఈ పథకానికి సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్నారు.ఏపీలో ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీలోఉచిత ప్రయాణ పథకం ప్రారంభం కానుంది. అయితే ఈ పథకానికి సంబంధించి మహిళలకు జీరో పేరో టికెట్ ఇవ్వాలని సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు. ఎక్కడ నుంచి ఎక్కడకు ప్రయాణం చేస్తున్నారు? ఉచిత ప్రయాణంతో వారికి డబ్బులు ఎంత ఆదా అయ్యాయి? 100% ప్రభుత్వం ఇస్తున్న రాయితీ వంటి వివరాలు ఆ టిక్కెట్లు ఉండాలని స్పష్టంగా చెప్పుకొచ్చారు సీఎం చంద్రబాబు. అంటే ఆర్టీసీలోప్రయాణించే ప్రతి మహిళకు జీరో ఫెయిర్ టికెట్ ఇవ్వడం ద్వారా ప్రభుత్వం కల్పిస్తున్న లబ్ధి, దాని ద్వారా ఎలా ప్రయోజనం చేకూరుతుంది అనేది వారికి స్పష్టమయ్యే అవకాశం ఉంది.కేవలం ఆధార్ కార్డుచూపిస్తే ఉచిత ప్రయాణం కల్పిస్తే మహిళలకు ప్రభుత్వం ఉదారత అర్థమయ్యే అవకాశం లేదు. అందుకే వారికి ఇచ్చే జీరో ఫేర్ టిక్కెట్ పై అన్ని వివరాలు పొందుపరచాలని నిర్ణయించారు. ఎందుకు సంబంధించి ప్రత్యేక సాఫ్ట్వేర్ రూపొందించాలని ఆదేశించారు సీఎం చంద్రబాబు. ఈరోజు సచివాలయంలో మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణ పథకం పై అధికారులతో సీఎం సమీక్షించారు. ఈ పథకంతో రాష్ట్ర ప్రభుత్వం పై ఎంత భారం పడనుంది? ఎంతమంది మహిళలు ప్రయాణించే అవకాశం ఉంది? అదనంగా ఎన్ని బస్సులు అవసరం అవుతాయి? అన్న విషయాలపై అధికారులతో చర్చించారు. హామీఇచ్చిన మాదిరిగానే ఆగస్టు 15 నుంచి సమర్థవంతంగా ఈ పథకాన్ని అమలు చేస్తామని సీఎం చంద్రబాబు.అయితే మహిళలకు ఉచిత ప్రయాణ పథకంతో ఆర్టీసీ పై పెను ప్రభావం చూపే అవకాశం ఉంది. ఇప్పటికే ఆర్థిక ఇబ్బందుల్లో ఉంది ఏపీఎస్ఆర్టీసీ. అందుకే ఇతర ఆదాయ మార్గాలు పెంపొందించుకోవడం, నిర్వహణ వ్యయం తగ్గించుకోవడం వంటి వాటిపై దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు ఏపీ సీఎం చంద్రబాబు. ఎందుకుగాను ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సూచించారు. మరోవైపు రాష్ట్ర వ్యాప్తంగా ఎలక్ట్రానిక్ బస్సులు అందుబాటులోకి వస్తాయని ప్రస్తావించారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా ఉన్నందున. ఆ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. మొత్తానికైతే ఆగస్టు 15 నుంచి ఏపీలో మహిళలకు ఉచిత ప్రయాణానికి సంబంధించి అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయన్నమాట

# ఇక ఫుల్ టైమ్ పాలిటిక్స్...



విజయవాడ, జూలై 23,జనసేన అధినేత పవన్ కల్యాణ్ సినిమాలకు గుడ్ బై చెప్పే ఆలోచనలో ఉన్నారు. ఆయన ఇక రాజకీయాల్లో పూర్తి కాలం కొనసాగేందుకే నిర్ణయించుకున్నట్లు తెలిసింది. అందుకే నిన్న హరిహరవీరమల్లు ప్రీ రిలీజ్ ఫంక్షన్ లో గాని, మీడియా సమావేశంలో కాని ఇకపై తాను సినిమాలు చేయకపోవచ్చని చెప్పారు. పవన్ ఫ్యాన్స్ కు నిజంగా నిరాశ పర్చే వార్తే. ఎందుకంటే అతి తక్కువ సినిమాలు చేసి ఎక్కువ అభిమానులను సంపాదించుకున్న పవన్ కల్యాణ్ కు నిజజీవితంలో సినిమాలపై ఆసక్తి లేదు. ఆయన ఎక్కువ కాలం ప్రజాసేవ చేయాలని నిర్ణయించుకుని జనసేన పార్టీ 2014లో ఏర్పాటు చేశారు. 2019 ఎన్నికల్లో దారుణ ఓటమికి గురి కావడంతో ఆయన మనసును మళ్లించుకోవడానికి కొంత కాలం సినిమాల వైపు మళ్లించారు. 2019 ఎన్నికల ఫలితాల వెంటనే... 2019 ఎన్నికలు జరిగిన తర్వాత వెనువెంటనే రాజకీయాల్లో తన పరిస్థితి ఏంటో పవన్ కల్యాణ్ తాను తెలుసుకున్నారు. పొరుగు రాష్ట్రమైన తమిళనాడులోనూ కమల్ హాసన్ వంటి స్టార్లు రాజకీయాల్లో రాణించలేకపోవడం, రాజకీయాల్లోకి వచ్చేందుకు అన్నీ సిద్ధం చేసుకుని వెనక్కు తగ్గిన రజనీకాంత్ ను చూసిన తర్వాత పవన్ కల్యాణ్ ఆలోచనల్లో మార్పు వచ్చిందని చెబుతున్నారు. తాను కీలక పదవిలో లేకపోయినా ఏపీ రాజకీయాల్లో ముఖ్య భూమిక పోషించాలన్న భావనతో ఆయన 2019 ఎన్నికల తర్వాత ఏమాత్రం ఆలోచించకుండా వెంటనే కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీతో జత కట్టారు. అయితే ఏపీలో బీజేపీకి పెద్దగా ఓటు బ్యాంకు లేకపోవడంతో ఆయన టీడీపీతో సన్నిహితంగా మెలగాలని కోరుకున్నారు. జగన్ ను ఓడించాలంటే కేంద్రంలో అధికారంలో ఉన్నా పార్టీ మద్దతు అవసరం. ఓటు బ్యాంకు లేకపోయినా ఎలక్షనీరింగ్ చేయాలంటే బీజేపీ సహకారం అవసరమవుతుందని గ్రహించారు. ఇక టీడీపీ విషయానికి వస్తే క్షేత్రస్థాయిలో బలంగా ఉన్న పార్టీ, ఓటు బ్యాంకు భారీగా కలిగిన పార్టీగా, యాభై వసంతాల చరిత్ర కలిగిన పార్టీగా దానిని కూడా కూటమిలో కలుపుకుంటే జగన్ ను కొట్టేయవచ్చన్న నమ్మకంతోనే కూటమిని ఏర్పాటు చేసి సక్సెస్ అయ్యారు. ఇక రానున్న కాలంలోనూ కూటమికి తిరుగులేదని పవన్ కల్యాణ్ భావిస్తున్నారు. తాను ముఖ్యమంత్రిగా కాకపోయినా సరే.. చంద్రబాబు నేతృత్వంలో ఏర్పాటయ్యే ప్రభుత్వంలో కీలకంగా మారాలన్నది మాత్రం పవన్ ఆలోచనగా ఉంది. అందుకే పవన్ కల్యాణ్ కూటమిని సజావుగా వచ్చే ఎన్నికల వరకూ మనస్పర్థలు తలెత్తకుండా ఉండేలా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇక సినిమాలకు స్వస్తి చెప్పి ఫుల్ టైం రాజకీయాల్లోనే ఉంటారట.

మళ్లీ చేయాలంటున్న ఫ్యాన్స్

వర్ స్టార్ పవన్ కల్యాణ్ నటించిన లేటెస్ట్ చిత్రం 'హరి హర వీరమల్లు' ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సినిమాకు సంబంధించిన అడ్వాన్స్ బుకింగ్స్ దాదాపుగా అన్ని ప్రాంతాల్లో మొదలయ్యాయి. ప్రీమియర్ షోస్ బుకింగ్స్ కూడా ఒక్క నైజాం ప్రాంతం లో తప్ప అన్ని ప్రాంతాల్లో బుకింగ్స్ ని మొదలు పెడుతున్నారు. మూడేళ్ళ తర్వాత పవన్ కళ్యాణ్ నుండి వస్తున్న చిత్రం, అది కూడా డైరెక్ట్ సినిమా, అభిమానులతో పాటు ప్రేక్షకులు కూడా ఆయన్ని వెండితెర పై చూడాలని ఆతృతగా ఎదురు చూస్తున్నారు. అయితే ఎన్నడూ లేని విధంగా పవన్ కళ్యాణ్ ఈ సినిమా ప్రొమోషన్స్ లో చాలా చురుగ్గా పాల్గొంటున్నాడు. ఈరోజు మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకు నాన్ స్టాప్ గా అన్ని నేషనల్ మీడియా చానెల్స్ కి ఆయన ఇంటర్వ్యూస్ ఇచ్చాడు.లోకల్ గా ఉండే ఒక పాపులర్ న్యూస్ ఛానల్ కి ఆయన ఇచ్చిన ఇంటర్వ్యూ లో అభిమానులకు నచ్చని కొన్ని కామెంట్స్ చేశాడు. అదేంటో ఒకసారి చూద్దాం. ఆయన మాట్లాడుతూ 'ప్రస్తుతానికి అయితే చేతిలో ఉన్న ఈ మూడు సినిమాలను పూర్తి చేసేసాను. ఉస్తాద్ భగత్ సింగ్ మరో ఆరు రోజులు షూటింగ్ చేస్తే అయిపోతుంది. ఓజీ చిత్రం ఇప్పటికే పూర్తి అయ్యింది. ఆ తర్వాత పూర్తిగా రాజకీయాలను నా సమయం కేటాయించాలని అనుకుంటున్నాను. పార్టీ ని క్షేత్ర స్థాయి నుండి బలోపేతం చెయ్యాలి. అదే నా ప్రధాన లక్ష్యం. అయితే సినిమా నా జీవనాధారం. ప్రస్తుతానికి నా వద్ద కథలు ఏమి లేవు. భవిష్యత్తులో నా రాజకీయ కార్యక్రమాలకు క్లాష్ రాకుండా ఉండే పని అయితే సినిమాల్లో నటిస్తాను. లేదంటే నా పవన్ కళ్యాణ్ క్రియేటివ్ వర్క్స్ ని రీ యాక్టీవ్ చేసి సినిమాలను నిర్మిస్తాను' అంటూ చెప్పుకొచ్చాడు పవన్ కళ్యాణ్.

ఆయన మాట్లాడిన ఈ మాటలు అభిమానులను తీవ్రంగా నిరాశకు గురి చేస్తున్నాయి. సమయం తీసుకొని అయినా సినిమా చెయ్యండి అన్నా అంటూ అభిమానులు బ్రతిమిలాడుతున్నారు. కానీ అభిమానులు అర్థం చేసుకోవాల్సినది ఒకటి ఉంది. ఆయన సినిమాలకు దూరం అవుతానని చెప్తాడు కానీ, డబ్బు అవసరం ఆయన్ని సినిమాలు కచ్చితంగా చేయిస్తుంది. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో వెంటనే ఆయన సినిమాలు చెయ్యకపోవచ్చు గాక, కానీ 2027 లేదా 2028 లో ఆయన కచ్చితంగా సినిమా చేయొచ్చు. అభిమానులు అధైర్యపడొద్దు అంటూ సోషల్ మీడియా లో పలువురు విశ్లేషకులు కామెంట్స్ చేస్తున్నారు. పవన్ కళ్యాణ్ రెడీ అంటే సురేందర్ రెడ్డి ప్రాజెక్ట్ సిద్ధంగా ఉంది. మరి దీన్ని ఆయన ఎప్పుడు సెట్స్ మీదకు తీసుకెళ్తాడో చూడాలి.

# బీజేపీకి జగన్ జై కొడతారా...

విజయవాడ, జూలై 23, వైసీపీ అధినేత జగన్ విషయంలో కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ కొంత సానుకూలతతోనే ఉన్నట్లు తెలుగుదేశం పార్టీ నేతలు అనుమానిస్తున్నారు. వైఎస్ గన్ ఢిల్లీకి వెళ్లకపోయినా ఆయన ఇక్కడి నుంచి పార్టీ అగ్రనేతలతో టచ్ లో ఉన్నారన్న అనుమానాన్ని వ్యక్తం చేస్తున్నారు. బీజేపీ కూడా సాఫ్ట్ కార్నర్ గానే వ్యవహరిస్తున్నారని, అదే సమయంలో బీజేపీ పై జగన్ పార్టీ పెద్దగా విమర్శలు చేయకపోవడాన్ని కూడా గుర్తు చేస్తున్నారు. గతంలో తాము వ్యతిరేకించినప్పుడు ఏపీలో పర్యటించినప్పుడల్లా చంద్రబాబుపైనా, తెలుగుదేశం పాలనపైన విమర్శలు చేసే ప్రధాని నరేంద్ర మోదీ సయితం ఈసారి జగన్ విషయాన్ని ప్రస్తావించకపోవడాన్ని కొందరు గుర్తు చేస్తున్నారు. రాష్ట్రంలో, కేంద్రంలో మిత్రపక్షంగా ఉన్న తమను కాదని, జగన్ ను కూడా చంకన పెట్టే ప్రయత్నం చేస్తున్నారన్న అనుమానం వారిలో బలపడుతుంది.... ఇటీవల వరసగా రెండు సార్లు ప్రధాని నరేంద్ర మోదీ ఏపీ పర్యటనకు వచ్చారు. అమరావతి రాజధాని రీలాంచింగ్ పనులకు శంకుస్థాపన చేయడానికి వచ్చినప్పుడు జగన్ ప్రస్తావన లేకుండా తన ప్రసంగంలో జాగ్రత్త పడ్డారనిపిస్తుంది. అదే సమయంలో చంద్రబాబు నాయుడును, పవన్ కల్యాణ్, లోకేశ్ లను పొడిగినప్పటికీ జగన్ ను విమర్శించకపోవడాన్ని వారు ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నారు. అలాగే విశాఖకు కూడా కూటమి ప్రభుత్వం ఏర్పాటయిన తర్వాత రెండుసార్లు ప్రధాని మోదీ వచ్చినప్పటికీ బహిరంగ సభలో జగన్ ప్రస్తావన తేవకపోవడాన్ని తప్పుపడుతున్నారు. గత ప్రభుత్వం వైఫల్యం కారణంగానే అని పాసింగ్ రిమార్క్ చేశారు తప్పించి జగన్ అవినీతిపై పెద్దగా మాట్లాడలేదని తెలుగుతమ్ముళ్లు కొంత అసంతృప్తిగా ఉన్నారని తెలిసింది. కేటాయించనున్నారా? ఏదో జరుగుతుందని... ఇక జగన్ కేసుల్లో కూడా ఎలాంటి పురోగతి లేకపోవడాన్ని కూడా వారు ఏదో జరుగుతుందన్న అనుమానాన్ని వ్యక్తం చేస్తున్నారు. జగన్ పై 2014లో నమోదయిన అనేక కేసుల్లో దర్యాప్తు వేగవంతంగా జరగడం లేదు. న్యాయస్థానాల్లో అనేక కేసులు ఇంకా పెండింగ్ లోనే ఉన్నాయి. వాటిపై అతీ గతీ లేదని అంటున్నారు. ఇక వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులోనూ ఎలాంటి పురోగతి లేదు. వైఎస్ వివేకానందరెడ్డి హత్య జరిగి దాదాపు ఆరేళ్లు గడుస్తున్నా సీబీఐ కేసును సరిగా దర్యాప్తు చేయకపోయినా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్న అసంతృప్తి తెలుగుదేశం పార్టీ నేతల్లో ఉంది. ఈ కేసుల్లో అనుమానితులైన వారు బెయిల్ పై ఉండటాన్ని కూడా ప్రస్తావిస్తున్నారు. . ఇక చిన్న విషయమూ బయటకు వచ్చినా వెంటనే స్పందించే ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ అధికారులు మద్యం కుంభకోణం కేసులో ముందడుగు వేయడం లేదన్న ఉక్రోశాన్ని వెళ్లగక్కుతున్నారు. తాజాగా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కూడా మద్యం కుంభకోణం కేసును ఈడీ సీరియస్ గా తీసుకోకపోవడాన్ని తప్పుపట్టారు. చిన్నా చితకా కేసుల్లో హడావిడి చేసే ఈడీ అధికారులు దాదాపు 3,200 కోట్ల రూపాయల కుంభకోణంపై ఎందుకు స్పందిచండం లేదని ప్రశ్నించారు. కేవలం నిందితులను విచారించి వదిలేశారన్న విమర్శలు టీడీపీ నుంచి బహిరంగంగా వినిపిస్తున్నాయి. దీంతో ఢిల్లీ స్థాయి కమలం నేతలపై అనుమాన బీజం సైకిల్ పార్టీ నేతల్లో బయలుదేరిందనుకోవాలి. ఆ అనుమానం పెరిగి పెద్దది కాకముందే బీజేపీ తగిన చర్యలకు ఉపక్రమించాలని నేతలు కోరుతున్నారు.

# చంద్రబాబు అలా మారిపోయారే...

తిరుపతి, జూలై 23, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిజంగా గతం కంటే భిన్నంగా వ్యవహరిస్తున్నారు. గతంలోమూడు సార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన సమయంలో అంతా తానే అయి వ్యవహరించేవారు. ఆయన కూడా ఇతర రాజకీయ నేతల మాదిరిగానే వ్యవహరించేవారు. చంద్రబాబు పై ఒక అపవాదు కూడా ఉండేది. ఎక్కువగా అధికారులపైనే ఆధారపడి పాలన చేస్తారని. అధికారుల ఫీడ్ బ్యాక్ ప్రకారమే నడచుకుంటారనే వారు. నిజానికి అందులో నిజం లేకపోలేదు. 1995 లో ముఖ్యమంత్రిగా చంద్రబాబు అయిన నాటి నుంచి 1999లో, 2014లో గాని అధికారులే చంద్రబాబు పాలనలో ఎక్కువగా పెత్తనం చెలాయించేవారు. ఎన్నికయిన ప్రజాప్రతినిధులు నామమాత్రంగా ఉండేవారు. ప్రజలు ఏమనుకుంటున్నారన్న ఫీడ్ బ్యాక్ ను కూడా అధికారుల నుంచి తీసుకునే వారు. అందుకే తరచూ ఆయన గతంలో కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించేవారు. వారంలో ఒకరోజు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తూ రాష్ట్రంలో ప్రజల అభిప్రాయాలను తెలుసుకునే వారు. ఇటు జిల్లా కలెక్టర్లు, అటు ముఖ్యమంత్రి కార్యాలయం అధికారులు చెప్పిన మాటలనే చెవికి ఎక్కించుకునే వారు. క్షేత్రస్థాయిలో తిరిగే నేతలను పెద్దగా పట్టించుకునే వారు కారు. వారితో సమావేశమయ్యేందుకు కూడా ఇష్టపడే వారు. వారికి సమయం కూడా కేటాయించే వారు కాదు. దీంతో తమకు కావాల్సిన పనులు చేయించుకోవడానికి ముఖ్యమంత్రి కార్యాలయం పైనే ఎమ్మెల్యేలు, ఎంపీలు ఆధారపడే వారు. 2014లో రాష్ట్ర విభజన జరిగిన తర్వాత కూడా అదే పరిస్థితి తలెత్తింది. అనేక మంది పార్టీ నుంచి వెళ్లిపోయిన ఎమ్మెల్యేలు తమను కలిసేందుకు కూడా చంద్రబాబు సమయం ఇచ్చేవారు కాదంటూ విమర్శలు చేశారు. కానీ 2024 ఎన్నికల తర్వాత చంద్రబాబు లో పెను మార్పు కనిపిస్తుంది. తరచూ ఎమ్మెల్యేలతో సమావేశమవుతున్నారు. పార్టీ ఎమ్మెల్యేలతో ముఖ్యమంత్రి చంద్రబాబు వరస భేటీలు జరుపుతున్నారు. ఈరోజు నరసరావుపేట, పాతపట్నం ఎమ్మెల్యేలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమావేశం కానున్నారు. రోజువారీ షెడ్యూల్లో ఎంత బిజీగా ఉన్నప్పటికీ రోజుకు ఇద్దరు ముగ్గురు ఎమ్మెల్యేలతో ముఖ్యమంత్రి సమావేశమవుతున్నారు. వారి సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారు. .. ఇప్పటివరకు పద్దెనిమిది మంది ఎమ్మెల్యేలతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. పార్టీ బలోపేతం, నియోజకవర్గంలో సమస్యలు-పరిష్కారాలు, పార్టీ పదవులపై వంటి ప్రధాన అంశాలు అజెండాగా భేటీ జరగనుంది. నియోజకవర్గాల్లో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం జరుగుతున్న తీరు, ప్రజల నుంచి అందుతున్న ఫిర్యాదులను కూడా అడిగి తెలుసుకుంటున్నారు. అదే సమయంలో జిల్లాల పర్యటనకు వెళ్లినప్పుడు ఖచ్చితంగా కార్యకర్తలతో సమావేశం అవుతున్నారు. కార్యకర్తలతో ముఖాముఖి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. వారికి అండగా నిలబడతానని భరోసా ఇస్తున్నారు. మరొకవైపు లోకేశ్ కూడా కార్యకర్తలకు ప్రాధాన్యం ఇస్తుండంతో 2024 తర్వాత చంద్రబాబు పాలనలో పెనుమార్పులు జరిగినట్లు కనపడుతుంది.

# నాగబాబు మంత్రిపదవి ఇంకా టైముంది....



విజయవాడ, జూలై 23 జనసేన ప్రధాన కార్యదర్శి నాగబాబుకు మంత్రి పదవిపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ ఛానెల్ ఇంటర్వ్యూలో మాట్లాడిన పవన్ కళ్యాణ్.. నాగబాబు మంత్రి పదవిపై క్లారిటీ ఇచ్చారు. నాగబాబుకు మంత్రి పదవి ఇస్తారంటూ గత కొంతకాలంగా ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలోనే ఆయనకు ఎమ్మెల్సీ పదవి కూడా ఇచ్చిన సంగతి తెలిసిందేజనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సోదరుడు నాగబాబుకు మంత్రి పదవి అంటూ గత కొంతకాలంగా సోషల్ మీడియాలో, మెయిన్ స్ట్రీమ్ మీడియాలో వార్తలు వస్తున్న సంగతి తెలిసిందే. దీనిపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ క్లారిటీ ఇచ్చారు. ఏపీలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నాగబాబుకు మంత్రి పదవి వార్తలు వస్తూనే ఉన్నాయి. ఎన్నికల సమయంలో అనకాపల్లి ఎంపీ స్థానం నుంచి పోటీ చేయాలని నాగబాబు భావించారు. అయితే కూటమి పొత్తుల లెక్కల్లో ఆ స్థానం బీజేపీకి వెళ్లగా.. సీఎం రమేష్ అనకాపల్లి ఎంపీగా గెలుపొందారు. అయితే పోటీ చేసే అవకాశం దక్కకపోయినప్పటికీ.. జనసేన అభ్యర్థుల తరుపున, పిఠాపురంలో పవన్ కళ్యాణ్ విజయానికి నాగబాబు కృషి చేశారు.ఇక ఎన్నికల్లో టీడీపీ కూటమి గెలుపొంది అధికారంలోకి రావటంతో నాగబాబుకు నామినేటెడ్ పోస్టులు ఇస్తారంటూ వార్తలు వచ్చాయి. టీటీడీ ఛైర్మన్ చేస్తారని ఒకసారి.. మంత్రి పదవి ఇస్తారని మరోసారి ఇలా రకరకాల కథనాలు వచ్చాయి. చివరకు ఈ కథనాలకు చెక్ పెడుతూ సీఎం నారా చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయం తీసుకున్నారు. నాగబాబును మంత్రివర్గంలోకి తీసుకుంటామంటూ టీడీపీ ప్రకటన కూడా ఇచ్చింది. 2024 డిసెంబర్ నెలలో ఏపీ నుంచి ఖాళీ అయిన మూడు రాజ్యసభ స్థానాలకు ఎన్డీఏ కూటమి అభ్యర్థులను ప్రకటించిన సందర్భంలో.. నాగబాబును మంత్రివర్గంలోకి తీసుకోవాలని నిర్ణయించినట్లు టీడీపీ ప్రకటన విడుదల చేసింది. వాస్తవానికి నాగబాబును రాజ్యసభకు పంపుతారని వార్తలు రాగా.. బీజేపీ నుంచి ఆర్. క్రిష్ణయ్య, టీడీపీ నుంచి బీద మస్తాన్‌రావు, సానా సతీష్‌లను రాజ్యసభకు పంపారు. దీంతో నాగబాబును మంత్రివర్గంలోకి తీసుకుంటామని టీడీపీ ప్రకటించింది.అయితే ఈ ప్రకటన వచ్చి సుమారు ఏడు నెలలు గడుస్తున్నా నాగబాబుకు మంత్రి పదవి మాత్రం దక్కలేదు. అయితే ఈలోపే నాగబాబును ఎమ్మెల్సీని చేశారు. దీంతో మంత్రివర్గంలోకి మార్గాన్ని సుగమం చేసింది కూటమి. అయితే ఎప్పుడు నాగబాబును మంత్రివర్గంలోకి తీసుకుంటారనే దానిపై తాజాగా పవన్ కళ్యాణ్ క్లారిటీ ఇచ్చారు.ఓ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో నాగబాబుకు మంత్రి పదవిపై పవన్ కళ్యాణ్ పెదవి విప్పారు. నాగబాబుకు మంత్రి పదవిపై ఇప్పటిదాకా చర్చ జరగలేదన్న పవన్ కళ్యాణ్.. ఈ అంశం గురించి సీఎం చంద్రబాబు ఇప్పటికే తన నిర్ణయం వెల్లడించారని అన్నారు. అయితే ఈ విషయంలో నిర్ణయం తీసుకోవాల్సింది తానేనని పవన్ కళ్యాణ్ చెప్పుకొచ్చారు. రాజకీయాల్లో కొన్నిసార్లు ఇబ్బందులు తప్పవన్న జనసేనాని.. పార్టీ నిర్మాణంపై దృష్టి పెట్టినట్లు చెప్పుకొచ్చారు.

## తోతాపురి మామిడి రైతులకు బిగ్ రిలీఫ్

తిరుపతి, జూలై 22, ఆంధ్రప్రదేశ్‌లోని మామిడి రైతులకు కేంద్ర ప్రభుత్వం ఊరటనిచ్చింది. తోతాపురి మామిడికి క్వింటాకు రూ.1,490 మార్కెట్ ధరను నిర్ణయించింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 50:50 నిష్పత్తిలో ఈ ధరను చెల్లిస్తాయి. ఈ డబ్బు నేరుగా రైతుల ఖాతాల్లో జమ అవుతుంది. కేంద్రం నిర్ణయం పట్ల రైతులు, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవతో వ్యాపారులు, ప్రాసెసింగ్ యూనిట్లు కూడా రైతులకు అండగా నిలిచాయి.ఆంధ్రప్రదేశ్‌లో మామిడి రైతులకు ఊరట దక్కింది. తోతాపురి మామిడికి క్వింటాకు మార్కెట్ ఇంటర్వెన్షన్ ధరను రూ.1,490గా నిర్ణయించారు. ఈ మేరకు కేంద్రం నుంచి ప్రకటన విడుదల చేశారు. కేంద్రం, ఏపీ ప్రభుత్వం 50:50 నిష్పత్తిలో మార్కెట్ ఇంటర్వెన్షన్ ధరను చెల్లిస్తాయి. ఈ డబ్బుల్ని నేరుగా రైతుల బ్యాంకు అకౌంట్‌లలో జమ చేస్తారు. ఇంటర్వెన్షన్ ధర విషయంపై స్పందించి.. ఆ సమస్యను పరిష్కరించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతోపాటుగా ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు రైతులు ధన్యవాదాలు తెలిపారు. కేంద్రం 2025-26 సంవత్సరానికి ఓమా కింద 1.62 లక్షల మెట్రిక్ టన్నుల మామిడిని కొనుగోలు చేయడానికి అవకాశం కలుగుతుంది.కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయానికి కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ నిర్ణయంతో మామిడి ధరల పడిపోకుండా.. రైతులకు మేలు కలిగింది అంటున్నారు. అంతేకాకుండా గ్రామీణ ప్రాంతాల ప్రజల జీవనోపాధిని మెరుగుపరుస్తుంది అన్నారు. రైతుల జీవితాల్లో ఇది వెలుగులు నింపుతుందన్నారు. రైతుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లు చేస్తున్న కృషిని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అభినందించారు.మరోవైపు మామిడి రైతులను ఆదుకోవడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకున్నారు.

## గోదావరి పుష్కరాల పనుల్లో అధికారులు

రాజమండ్రి, జూలై 23, గోదావరి పుష్కరాలకు ఇప్పటి నుంచే రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. ఘాట్‌లను సుందరీకరిస్తున్నారు. ప్రజలు వచ్చి పుణ్య స్నానాలు చేసి సురక్షితంగా తిరిగి వెళ్లేందుకు రహదారులను కూడా విస్తరిస్తున్నారు. అయితే అన్నింటి కంటే ముఖ్యమైన రైల్వే స్టేషన్ పునఃనిర్మాణ పనులు మాత్రం ముందుకు సాగడం లేదు. అధునాత సౌకర్యాలు కల్పించేందుకు కేంద్రం నుంచి నిధులు మంజూరు అయినప్పటికీ వర్క్ మాత్రం టెండర్ దశ దాటి వెళ్లడం లేదు. రాజమండ్రి రైల్వే స్టేషన్‌ను భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దాలని కేంద్రం భావించింది. అందుకే అమృత్ భారత్‌స్టేషన్ పథకంలో చేర్చారు. గతంలో ప్రధానమంత్రి మోదీ వర్చువల్‌గా పనులకు శంకుస్థాపన చేశారు. అయితే భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని మరికొన్ని విస్తరణ పనులు చేస్తే ప్రయోజనం ఉంటుందని స్థానిక నాయకులు చెప్పడంతో పనులను రీడిజైన్ చేశారు. దీంతో మొత్తానికి పనులు ఆగిపోయాయి. స్టేషన్ సమగ్ర అభివృద్ధికి ఇప్పటికే రైల్వే మంత్రిత్వ శాఖ 271.43 కోట్లు కేటాయించింది. ప్రధానమంత్రి శంకుస్థాపన చేయడంతో పనులు ఊపందుకుంటాయని అంతా అనుకున్నారు కానీ టెండర్లు దశ దాటి వెళ్లడం లేదు. పుష్కరాల నాటికి పనులు పూర్తి చేయాలని ఈ మధ్య రైల్వే అధికారులను రాజమండ్రి ఎంపీ పురందేశ్వరి కలిసి రిక్వస్ట్ చేశారు. టెండర్లు ఖరారు చేసి వీలైనంత త్వరగా పనులు ప్రారంభించాలని సూచించారు. ప్రస్తుతం రోజుకు 35 వేల మంది ఈ స్టేషన్ నుంచి రాకపోకలు సాగిస్తున్నారు. అయితే గంటలకు దాదాపు పది వేల మంది ప్రయాణికులు రాకపోకలు సాగించేలా సౌకర్యాలు కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. పశ్చిమ భాగంలో కొత్తగా జీ +3 బిల్డింగ్ నిర్మించాలి. తూర్పు వైపు కూడా జీ+5 భవన నిర్మించారు. ఇక్కడ ప్రజలు ఇబ్బంది పడకుండా ఉండేలా ప్లాట్‌ఫామ్‌లు నిర్మించాల్సి ఉంది. 17 ఎస్కలేటర్లు, ఏడు లిఫ్టుల నిర్మాణం జరగాల్సి ఉంది. ఫుడ్ ప్లాజాలు, ఇతర దుకాణాలకు నిర్మాణాలు చేపట్టాలి. రెండు ఫుట్ ఓవర్ బ్రిడ్జి కట్టాలి. పార్కింగ్ సౌకర్యాలు అభివృద్ధి చేయాలి. ఇలా చాలా పనులు చేపట్టాల్సి ఉంది. ఇప్పటి నుంచి వీటిని ప్రారంభించకుంటే పుష్కరాల కాలం నాటికి పూర్తి కావని స్థానిక ప్రజానీకం అభిప్రాయపడుతున్నారు. అందుకే కచ్చితంగా ప్రారంభించేలా అధికారులపై ఒత్తిడి తీసుకురావాలని కోరుతున్నారు

## అరెస్ట్ సెంటిమెంట్....

నెల్లూరు, జూలై 23, ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు కక్ష సాధింపులకు కేరాఫ్ అడ్రస్ లుగా మారాయి. గతంలో ఎన్నడూ లేని పరిస్థితులు ఇప్పుడు నెలకొన్నాయి. వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉండగా టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడును యాభై రెండు రోజుల పాటు జైలులో ఉంచారు. స్కిల్ డెవలప్ మెంట్ స్కామ్ కేసులో చంద్రబాబును నంద్యాల పర్యటనలో ఉండగా అరెస్ట్ చేసి రాజమండ్రి జైలులో ఉంచారు. నాడు చంద్రబాబు అరెస్ట్ తోనే సానుభూతి పెల్లుబుకింది. ఏడు పదులు దాటిన వయసులో చంద్రబాబును అరెస్ట్ చేయడాన్ని అన్ని వర్గాల ప్రజలు నాడు వ్యతిరేకించారు. దాని పర్యవసానమే గత ఎన్నికల్లో వైసీపీ కేవలం పదకొండు సీట్లకే పరిమితమయింది. అమలు చేసిన సంక్షేమ పథకాలు కూడా అక్కరకు రాకుండా పోయాయి. ఇప్పుడు రాజకీయాల్లో అవినీతి కామన్ అయిపోయింది. అదే సమయంలో సానుభూతి మాత్రం పుష్కలంగా ఉంది. గత ప్రభుత్వంలో అనేక కేసులతో జైలుకు వెళ్లిన అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, ధూళిపాళ్ల నరేంద్రతో పాటు అందరూ మొన్నటి ఎన్నికల్లో గెలుపొందడాన్ని ఎవరూ మరిచిపోలేరు. అవినీతి చేస్తే జైలుకు వెళ్లడం అన్నది ఒకరకంగా కామన్ అయిపోయింది. జైలుకు వెళ్లి వస్తే మాత్రం అవినీతిని పక్కన పెట్టి ప్రజలు సానుభూతితో ఓట్ల వర్షం కురిపించడం మామూలుగా మారిపోయింది. గతంలో ఇలాంటి పరిస్థితులు ఉండేవి కావు. 2019 ఎన్నికల్లోనూ జగన్ లక్ష కోట్ల అవినీతి చేశారంటూ చంద్రబాబు, టీడీపీ పదే పదే ప్రచారం చేసినా గెలుపును ఆపలేకపోయారు.... ఇప్పుడు టీడీపీ వంతు వచ్చేసింది. వరసబెట్టి వైసీపీ నేతలు అరెస్టవుతున్నారు. నందిగం సురేష్, పోసాని కృష్ణమురళి, వల్లభనేని వంశీ, కాకాణి గోవర్థన్ రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, మిధున్ రెడ్డి ఇలా అందరూ వివిధ కేసుల్లో జైలుకు వెళ్లి వచ్చారు. వీరిపైన కూడా సానుభూతి పొంగిపొరలుతుందని గ్యారంటీగా చెప్పొచ్చు. ఇప్పటికే కక్ష సాధింపు చర్యలతో రాజకీయ కక్షలతో అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపుతున్నారన్న ప్రచారాన్ని వైసీపీ జోరుగా చేస్తుంది. ప్రజలు కూడా ఆ ప్రచారానికి కనెక్ట్ అవుతున్నారు. అంటే జైలుకు వెళ్లిన నేతలపై క్రమంగా జనంలో సానుభూతి పెరుగుతుందని ఖచ్చితంగా అంచనా వేయవచ్చు. అధికారంలో ఉన్న ఏ పార్టీ అయినా చట్ట తన పని తాను చేసుకుపోతుందన్న కామన్ డైలాగులు ఎన్నికల సమయంలో పనిచేసే అవకాశలుండవన్న విశ్లేషణలు వస్తున్నాయి. జగన్ అరెస్ట్ కావాలంటూ... ఇక మద్యం కుంభకోణం కేసులో వైసీపీ అధినేత వైఎస్ జగన్ కూడా జైలుకు వెళ్లే సూచనలు కనిపిస్తున్నాయి. వైసీపీ నేతలు కూడా కోరుకుంటున్నదదే. మహా అయితే జైలుకు వెళితే రెండు నుంచి మూడు నెలలకు మించి లోపల ఉండమని, బయటకు వచ్చిన తర్వాత ఖచ్చితంగా జనంలోకి వెళ్లడానికి ఒక దారి దొరుకుతుందన్న భావన వైసీపీ నేతల్లో వ్యక్తమవుతుంది. నాడు టీడీపీ నేతలు కానీ, నేడు వైసీపీ నేతలు కాని ఎన్ని కేసులుంటే అంత రాజకీయంగా మంచిదన్న వాతావరణం ఏర్పడింది. అధికారంలో ఉన్న ప్రతి పార్టీ కూడా జైలుకు వెళ్లివచ్చినంత మాత్రాన గెలిచే అవకాశం ఉండదన్న అతి విశ్వాసాన్ని నాడు వైసీపీ, నేడు టీడీపీ ప్రదర్శిస్తున్నాయి. మరి వచ్చే ఎన్నికల నాటికి ఏం జరుగుతుందో చూడాలి

# అటకెక్కిన వివేకా కేసు

కడప, జూలై 23, వివేకానంద రెడ్డి హత్య కేసులో ఏం జరుగుతోంది? ఎటువంటి పురోగతి లేదు ఎందుకు? ఇంకా ఈ కేసు కొలిక్కి తేవాలంటే సిబిఐ కి ఎన్ని రోజులు పడుతుంది? తెర వెనుక ఏం జరుగుతోంది? రాజకీయ కోణంలోనే జాప్యం జరుగుతోందా? లేకుంటే పరోక్ష శక్తులు ఆటంకాలు చేస్తున్నాయా? ఇప్పుడు అన్ని వర్గాల్లో ఇదే చర్చ నడుస్తోంది. నిన్ననే సుప్రీంకోర్టులో అవినాష్ రెడ్డి బెయిల్ రద్దు పై విచారణ జరిగింది. ఆ సమయంలో సుప్రీంకోర్టు మూడు అంశాలను తెరపైకి తెచ్చింది. అసలు సిబిఐ ఇంకా విచారణ చేపట్టాల్సి ఉందా? అనే ప్రశ్న వేసింది. ఈ కేసు విచారణకు సంబంధించి సుప్రీంకోర్టు విధించిన గడువు ముగియడంతో ఈ ప్రశ్న వేసింది. అయితే వైసిపి ప్రభుత్వ హయాంలో సిబిఐ విచారణకు రాష్ట్ర ప్రభుత్వ పోలీస్ యంత్రాంగం సహకరించలేదన్నది అప్పట్లో వచ్చిన ఆరోపణ. తిరిగి దర్యాప్తు చేస్తున్న సిబిఐ అధికారులను భయపెట్టే పరిస్థితులు ఉండేవని అప్పట్లో టిడిపి అనుకూల మీడియా వార్తలు ప్రచురించింది. అయితే ఇప్పుడు కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది అవుతోంది. కానీ కనీస స్థాయిలో వివేకానంద రెడ్డి హత్య కేసు ముందుకు సాగడం లేదు. దీనిని ఉద్దేశపూర్వకంగా జాప్యం చేస్తున్నారా? లేకుంటే 2029 ఎన్నికల సమయానికి మరింత బిగుసుకునేలా కేసు తెరపైకి తేనున్నారా అన్న అనుమానాలు అయితే కలుగుతున్నాయి. తెర వెనుక ఏదో జరుగుతోందన్న అనుమానాలు బలపడుతున్నాయి.2019 మార్చి 15న దారుణ హత్యకు గురయ్యారు వివేకానంద రెడ్డి. అయితే అప్పుడు టిడిపి అధికారంలో ఉంది. సిఐడి విచారణకు ఆదేశించింది చంద్రబాబు సర్కార్. అయితే సిఐడి కాదని.. సిబిఐతో విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు జగన్మోహన్ రెడ్డి. దీంతో సిబిఐ విచారణ ప్రారంభించింది. ఆ ఎన్నికల్లో వివేకానంద రెడ్డి హత్య అంశం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఎంతో ప్రయోజనం చేకూర్చింది. సానుభూతి వర్కౌట్ అయింది. జగన్ అధికారంలోకి వచ్చారు. వివేకానంద రెడ్డి హత్య కేసులో సిబిఐ దర్యాప్తు అవసరం లేదని తేల్చి చెప్పారు. దీంతో వివేక కుమార్తె సునీత రంగంలోకి దిగారు. న్యాయ పోరాటం చేయడంతో సిబిఐ విచారణ కొనసాగింది. అయితే ఏపీ ప్రభుత్వం నుంచి సహాయ నిరాకరణ, నిందితుల నుంచి దర్యాప్తు అధికారులకు బెదిరింపులు వంటివి చోటు చేసుకున్నాయి. దీంతో తాము అధికారంలోకి వచ్చిన తర్వాత పారదర్శకంగా వివేకానంద రెడ్డి హత్య కేసును దర్యాప్తు చేయిస్తామని.. నిందితులకు శిక్ష పడేలా చేస్తామని చంద్రబాబు చెప్పుకొచ్చారు. అయితే అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్న ఈ కేసు విచారణలో ఎటువంటి పురోగతి కనిపించడం లేదు.ప్రస్తుతం వివేకానంద రెడ్డి కుమార్తె సునీత గట్టిగానే పోరాటం చేస్తున్నారు. తన తండ్రిని చంపిన నిందితులకు తప్పనిసరిగా శిక్ష పడాలని కోరుతున్నారు. ఈ నేపథ్యంలో పలుమార్లు హోంమంత్రి అనిత తో పాటు బిజెపిని కూడా కలిశారు. కానీ ఆ స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం నుంచి చర్యలు ప్రారంభం కాలేదు. దీంతో వివేకానంద రెడ్డి హత్య కేసు వెనుక ఏం జరుగుతుందో అర్థం కావడం లేదు. అయితే తప్పకుండా దీనిపై చర్యలు ఉంటాయని.. అదును చూసి కూటమి ప్రభుత్వం దెబ్బ కొడుతుందన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ఆ పని ఎప్పుడు జరుగుతుందో చూడాలి.

# అదుపు తప్పిన కారు..ప్రయాణికులు సురక్షితం



హైదరాబాద్ సెక్రటేరియట్ నుండి ఖైరతాబాద్ వెళు న్న కారు ఎన్టీఆర్ మర్గ్ వద్ద అదుపుతప్పి డివైడర్ ను ఢీకొంది. కారు వెనుక టైర్ లో గాలి తక్కువ ఉండటంతో ప్రమాదం జరిగింది. డివైడర్ పైకెక్కి , పక్కనే ఉన్న ఓ పోల్ ను ఢీకొట్టడంతో పోల్ విరిగిపడింది. పక్కనే ఉన్న భారీ వృక్షాన్ని ఢీకొని కారు నిలిచిపోయింది. ప్రమాదంలో ఎయిర్ బెలూన్స్ ఓపెన్ కావడంతో , కారులో ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. సైఫాబాద్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకున్నారు.

## గంజాయి బ్యాచ్ ఆరాచకాలు

హైదరాబాద్, జూలై 23 గంజాయి మత్తులో వ్యక్తి హల్ చల్? కారును ఆపి..బానెట్‌పైకి ఎక్కి? మేడ్చల్ జిల్లా కూకట్‌పల్లిలో ఓ వ్యక్తి హల్‌చల్ చేశాడు. మూసాపేటలో నడిరోడ్డుపై హంగామా సృష్టించాడు. ఓ ఫ్యామిలీ ప్రయాణించే కారును ఆపి దాదాగిరికి దిగాడు. కారు బానెట్‌పైకి ఎక్కి ఫ్యామిలీపై దాడి చేయబోయాడు. ఆ వ్యక్తి గంజాయి మత్తులు ఉన్నట్లు స్థానికులు చెప్పారు. మేడ్చల్ జిల్లా కూకట్‌పల్లిలో ఓ వ్యక్తి హల్‌చల్ చేశాడు. మూసాపేటలో నడిరోడ్డుపై హంగామా సృష్టించాడు. ఓ ఫ్యామిలీ ప్రయాణించే కారును ఆపి దాదాగిరికి దిగాడు. కారు బానెట్‌పైకి ఎక్కి ఫ్యామిలీపై దాడి చేయబోయాడు. ఆ వ్యక్తి గంజాయి మత్తులు ఉన్నట్లు స్థానికులు చెప్పారు. కారుపైకి ఎక్కి ముందుభాగంలోని అద్దం మీద నుంచి పలుమార్లు కొట్టడానికి ప్రయత్నించాడు. ఆ వ్యక్తిని చూసి కారులోని ఫ్యామిలీ భయపడిపోయింది.స్థానికులు కల్పించుకుని ఆ వ్యక్తిని కారు మీద నుంచి కిందకు దించారు. దీంతో కారులోని ఫ్యామిలీ ఊపిరి పీల్చుకుని అక్కడి నుంచి వెళ్లిపోయింది. అయితే గంజాయి మత్తులో ఉన్న వ్యక్తి చర్యలను ఫోన్‌లో రికార్డ్ చేయడంతో ఆ దృశ్యాలు ఇప్పుడు వైరల్‌గా మారాయి. ఈ ఘటన మంగళవారం రాత్రి జరిగినట్లు తెలుస్తోంది. అలాంటి వ్యక్తులపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని నగర వాసులు డిమాండ్ చేస్తున్నారు.
మిర్యాలగూడ లోనల్గొండ జిల్లాలో ఆర్టీసీ బస్సు దగ్ధమైన ఘటన కలకలం రేపింది. మిర్యాలగూడ మండలం తడకమళ్ల గ్రామంలో ఆర్టీసీ బస్సుకు నిప్పుపెట్టారు గుర్తు తెలియని దుండగులు. జులై 22 అర్ధరాత్రి దాటిన తరువాత ఆర్టీసీ బస్సుకు గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. కాలిపోయిన బస్సు మిర్యాలగూడ డిపోకు చెందిన టూ05జీ0047 నంబర్‌గా గుర్తించారు. రోజువారీగా తడకమళ్ల గ్రామంలోని ప్రధాన బస్‌స్టాప్ కూడలిలో నైట్‌హాల్ట్ కోసం పార్క్ చేసి ఉంచారు.

# ఇక డాలర్ టైమ్ అయిపోయిందా

బ్రిక్స్ దేశాలపై సుంకాలు విధిస్తామని అమెరికా అధ్యక్షుడు డోనల్డ్ ట్రంప్ మరోసారి హెచ్చరించారు. ఈ కూటమి కూడా తొందర్లోనే అంతమవుతుందని ట్రంప్ అన్నారు.బ్రిక్స్ దేశాలు అమెరికా డాలర్ ఆధిపత్యాన్ని తగ్గించేందుకు ప్రయత్నించాయని, అందుకే తాను ఈ చర్యలు తీసుకుంటున్నట్లు ట్రంప్ శుక్రవారం వైట్‌హౌస్‌లో తెలిపారు.
అయితే, ఈ సందర్భంగా ట్రంప్ ఏ దేశం పేరును ప్రత్యేకంగా ప్రస్తావించలేదుబ్రిక్స్ కూటమిలో కీలక దేశాలైన భారత్, రష్యా, చైనా తమ మధ్య త్రైపాక్షిక సంబంధాలను మెరుగుపరుచుకునేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో ట్రంప్ ఈ హెచ్చరికలు జారీ చేశారు.అంతకుముందు కూడా బ్రిక్స్ దేశాలపై సుంకాలు విధిస్తామంటూ ట్రంప్ హెచ్చరికలు చేశారు.భారత్, చైనా మధ్య సంబంధాలను తిరిగి గాడిలో పెట్టేందుకు రష్యా ప్రయత్నాలు చేస్తోంది.
ప్రస్తుతం చైనా దీనికి సానుకూలంగా స్పందిస్తోంది.చైనా, రష్యా, భారత్ మధ్య త్రైపాక్షిక సంబంధాలు కేవలం మూడు దేశాలకు ప్రయోజనం చేకూర్చడమే కాకుండా.. ఈ ప్రాంతంలో, ప్రపంచంలో శాంతిని, భద్రతను, స్థిరత్వాన్ని, అభివృద్ధిని అందించేందుకు సాయం చేస్తుందని చైనా విదేశీ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి లిన్ జియాన్ చెప్పారు.త్రైపాక్షిక సహకారాన్ని పెంపొందించుకోవడానికి రష్యా, భారత్‌లతో చర్చలు జరిపేందుకు చైనా సిద్ధంగా ఉందని లిన్ అన్నారు.రష్యా-భారత్-చైనా (ఆర్ఐసీ) ఫార్మాట్‌ను తిరిగి ప్రారంభించేందుకు భారత్, చైనాతో రష్యా చర్చలు జరుపుతోందని అంతకుముందు ఆ దేశ డిప్యూటీ ఫారిన్ మినిస్టర్ ఆంద్రీ రుడెంకో చెప్పారు.బ్రిక్స్ విషయం ప్రస్తావించిన ట్రంప్.. " బ్రిక్స్ అని పిలిచే ఒక చిన్న గ్రూప్ త్వరలోనే అంతం కాబోతుంది. డాలర్‌ను, డాలర్ ఆధిపత్యాన్ని, ప్రమాణాలను ఇది చేజిక్కించుకునేందుకు చూసింది" అన్నారు.
"బ్రిక్స్ గ్రూప్‌లోని అన్ని దేశాలపై మేం 10 శాతం సుంకాలను విధించనున్నామని చెప్పాను. ఆ తర్వాత రోజే వారు సమావేశం నిర్వహించారు. కానీ, ఎవరూ హాజరుకాలేదు" అని ట్రంప్ వెటకారంగా అన్నారు.ఆ తర్వాత ట్రంప్ మరోసారి డాలర్‌ను బలోపేతం చేయాలని, ప్రపంచ కరెన్సీగా దాన్ని ఉంచాలని నొక్కి చెప్పారు."మేం డాలర్‌ను పడిపోనీయం. ప్రపంచ కరెన్సీగా డాలర్ తన హోదాను కోల్పోతే, అది ప్రపంచ యుద్ధంలో ఓడిపోయిన మాదిరే అవుతుంది" అని తెలిపారు.
'బ్రిక్స్ దేశాల కూటమి గురించి విన్నప్పుడు, నేను వారిపై కఠిన వైఖరిని అనుసరించాను. ఒకవేళ ఈ దేశాలు ఏకమైతే, త్వరలోనే ఈ గ్రూప్ అంతమవుతుంది" అని అన్నారు.ఈ ఏడాది జులై 6, 7 తేదీల్లో బ్రెజిల్‌లోని రియో డి జనీరోలో బ్రిక్స్ 17వ సదస్సు జరిగింది. ఈ సదస్సు తర్వాత కూడా అదనంగా 10 శాతం సుంకాలను విధిస్తానని ట్రంప్ హెచ్చరించారు.'బ్రిక్స్‌కు చెందిన ఏ దేశమైనా అమెరికా వ్యతిరేక విధానాలతో ఉంటే అదనంగా 10 శాతం సుంకాలను ఎదుర్కోవాలి. ఈ సుంకాల విధింపులో ఎలాంటి మినహాయింపు ఇవ్వం" అని జులై 7న ఒక సోషల్ మీడియా పోస్టులో ట్రంప్ రాశారు.ప్రపంచ పాలనను మెరుగుపర్చడం', 'అంతర్జాతీయ సుస్థిరత'పై బ్రిక్స్ రియో డిక్లరేషన్‌లో చర్చించారు. దీంతో పాటు ఏకపక్ష సుంకాలు, సుంకాలు లేకపోవడంపైనా చర్చ జరిగింది.ఈ డిక్లరేషన్ మేనిఫెస్టోలో అమెరికా పేరును ప్రస్తావించలేదు.వాణిజ్య విధానాలను వక్రీకరించి, ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీఓ) నిబంధనలను ఉల్లంఘించే ఏకపక్ష సుంకాలు, నాన్-టారిఫ్ చర్యల వినియోగంపై బ్రిక్స్ దేశాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశాయని రియో డిక్లరేషన్ పేర్కొంది.ఏకపక్ష బలవంతపు చర్యలు విధించడం అంతర్జాతీయ చట్టాన్ని ఉల్లంఘించడం కిందకే వస్తుందని ఈ డిక్లరేషన్‌లో బ్రిక్స్ దేశాలు పేర్కొన్నాయి.ఏకపక్ష ఆర్థిక ఆంక్షలు వంటివి ప్రపంచంపై ప్రతికూల ప్రభావాలను చూపిస్తాయని తెలిపాయి.ఈ బ్రిక్స్ సదస్సులో డబ్ల్యూటీఓ నిబంధనలకు అనుగుణంగా వాణిజ్యాన్ని సమర్థిస్తూ, బహుళ పక్ష వాణిజ్య విధానం గురించి చర్చించినట్లు తెలిపింది.
2020లో భారత్, చైనా దేశాలకు చెందిన సైనికుల మధ్య ఘర్షణ నెలకొనడంతో, ఈ రెండు దేశాల మధ్య సంబంధాలు క్షీణించాయి. ఆ తర్వాత ఆర్ఐసీ కోసం ఎలాంటి ప్రయత్నాలు జరగలేదు.ఆర్ఐసీ ఫార్మాట్‌ను తిరిగి ప్రారంభించడాన్ని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ పరిశీలిస్తోందని జులై 17న భారత మీడియాలో కథనాలు వచ్చాయి. మూడు దేశాలకు అనువైన విధానంలోనే ఏదైనా నిర్ణయం తీసుకుంటారని ఆ కథనాలు పేర్కొన్నాయి.షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ (ఎస్‌సీఓ)లో పాల్గొనేందుకు ఐదేళ్లలో తొలిసారి భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ చైనాకు వెళ్లిన సందర్భంగా.. ఆర్ఐసీ ఫార్మాట్‌పై చర్చలు జరిగాయి.ఏకపక్షం, రక్షణవాదం, అధికార రాజకీయం, బెదిరింపులు ప్రపంచానికి తీవ్ర సవాళ్లను విసురుతున్నాయి" అని జులై 14న జైశంకర్‌తో భేటీ అయిన చైనా విదేశాంగ మంత్రి వాంగ్ లీ చెప్పారు.అందుకే, రెండు దేశాలు సామరస్యంగా జీవించేందుకు, ఒకదానికొకటి సాయపడుతూ విజయం సాధించే మార్గాలను అన్వేషించాలని అన్నారు.రష్యా నుంచి చమురు కొనుగోలు చేసే అతిపెద్ద దేశాలు భారత్, చైనాలు. ఈ రెండు దేశాలు అమెరికా అధ్యక్షుడు డోనల్డ్ ట్రంప్ విధించే అదనపు సుంకాల ముప్పు ముంగిట ఉన్నాయి. సుంకాలు విధిస్తామని 50 రోజుల్లో యుక్రెయిన్‌తో యుద్ధం ముగించేలా ఒప్పందానికి రావడానికి రష్యాపై ఒత్తిడి తీసుకు రానుంది అమెరికా.ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత భారత్-అమెరికా మధ్య సంబంధాలు క్షీణించాయని చైనా నిపుణులు అంటున్నారు.చైనీస్ న్యూస్ అవుట్‌లెట్ గ్వాంచాలో జులై 13న రాసిన కథనంలో.. అమెరికా, భారత్ మధ్య కొనసాగుతోన్న వాణిజ్య సంక్షోభాన్ని ఫుడాన్ యూనివర్సిటీకి చెందిన ఝ చావో ప్రస్తావించారు.భారత్‌ను కట్టడి చేసేందుకు పాకిస్తాన్‌ను వాడుకోవడం, రెండు దేశాల మధ్య బలవంతంగా సయోధ్యను కుదర్చడం వంటి వ్యూహాన్ని అమెరికా అవలంభించిందని ఆయన అన్నారు.చైనాకు చెందిన ఇంటర్నేషనల్ స్కాలర్ ప్రొఫెసర్ జిన్ కాన్‌రాంగ్ కూడా ఇదే రకమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.భారత్-అమెరికా మధ్య సంబంధాలు క్షీణిస్తుండటంతో.. అమెరికా, పాకిస్తాన్ మధ్య సంబంధాలు ఇటీవల మరింత మెరుగుపడ్డాయని తెలిపారు.
జూన్‌లో కెనడాలో జరిగిన జీ-7 సదస్సుకు హాజరయ్యేందుకు వెళ్లిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌ను కలవలేకపోయారని ప్రొఫెసర్ జిన్ అన్నారు.ఆ తర్వాత పాకిస్తానీ ఆర్మీ చీఫ్ ఫీల్డ్ మార్షల్ జనరల్ ఆసిమ్ మునీర్‌కు ట్రంప్ వైట్‌హౌస్‌లో ఆతిథ్యం ఇచ్చిన తర్వాత భారత్ మరింత అసంతృప్తి వ్యక్తం చేసింది.చైనా, రష్యాతో అమెరికా సంబంధాలు ఉద్రిక్తతంగా మారాయి. యుక్రెయిన్‌పై రష్యా దాడి చేసిన తర్వాత చైనా, రష్యాలు మరింత దగ్గరయ్యాయి.అమెరికా ఆధిపత్యంలోని ప్రపంచాన్ని తిరస్కరించి, బహుళ ధ్రువ ప్రపంచాన్ని అంటే పలు దేశాల మధ్య అధికారాన్ని పంపిణీ చేసే వ్యవస్థను సృష్టించాలని ఈ రెండు దేశాలు చర్చిస్తున్నాయి.అందుకే ప్రపంచంలో అమెరికా కరెన్సీ డాలర్ ఆధిపత్యాన్ని సవాలు చేసేందుకు రెండు దేశాలు చాలా కాలంగా ప్రయత్నిస్తున్నాయి.అమెరికా డాలర్‌తో కాకుండా చైనా కరెన్సీ యువాన్‌తో ఆసియా, ఆఫ్రికా, దక్షిణా అమెరికా దేశాలతో వాణిజ్యం చేయాలనుకుంటున్నట్లు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ 2023లో చెప్పారు.చైనా ఇప్పటికే రష్యాతో తన కరెన్సీ యువాన్‌తో ట్రేడ్ చేస్తోంది. రష్యా కూడా అదే చేస్తోంది. ఎందుకంటే, అమెరికా, పశ్చిమ దేశాలు రష్యాపై తీవ్ర ఆర్థిక ఆంక్షలు విధించాయి.అమెరికా, యూరోపియన్ యూనియన్, బ్రిటన్, వీటి మిత్ర దేశాలు చాలా అత్యంత ముఖ్యమైన అంతర్జాతీయ చెల్లింపు వ్యవస్థ స్విఫ్ట్ నుంచి రష్యన్ బ్యాంకులను నిషేధించాయి.
"బ్రిక్స్ దేశాలు ప్రత్యామ్నాయ కరెన్సీ కోసం ప్రయత్నిస్తున్నాయి. ఒకవేళ ప్రత్యామ్నాయ కరెన్సీని సృష్టించలేకపోతే, కనీసం ఫైనాన్సియల్ నెట్‌వర్క్‌నైనా సృష్టించాలని అనుకుంటున్నాయి" అని విదేశీ వ్యవహారాల నిపుణులు, 'ది ఇమేజ్ ఇండియా ఇనిస్టిట్యూట్' అధ్యక్షుడు రబీంద్ర సచ్‌దేవ్ చెప్పారు."స్విఫ్ట్ బ్యాంకింగ్ ఇంటర్నేషనల్ అమెరికా, యూరప్, పశ్చిమ దేశాల ఆధిపత్యంలో ఉంది. ఏదైనా దేశంపై ఆంక్షలు విధిస్తే, ఈ వ్యవస్థ నుంచి అది వైదొలుగుతుంది" అని రబీంద్ర చెప్పారు.' రష్యాపై విధించిన ఆంక్షలను చూస్తే, భవిష్యత్‌లో తమ బ్యాంకింగ్‌ను కూడా బ్లాక్ చేస్తాయేమోనని బ్రిక్స్ దేశాలు భయపడుతున్నాయి.
అందుకే, ఫైనాన్సియల్ నెట్‌వర్క్‌ను సృష్టించేందుకు ఈ దేశాలు ప్రయత్నిస్తున్నాయి" అని సచ్‌దేవ్ తెలిపారు."బ్రిక్స్ దేశాలు అలాంటి దానికోసం చూస్తే, అది అంత త్వరగా జరగదు. అయితే, కొన్ని ప్రయత్నాలు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. బ్రెజిల్‌తో చైనా యువాన్‌లో ట్రేడ్ చేస్తోంది. కరెన్సీ విషయంలో సౌదీ అరేబియాతో చైనా ఒప్పందం కుదుర్చుకుంది. అలాగే, రష్యాతో కూడా అదే రకమైన ఒప్పందం చేసుకుంది" అని తెలిపారు.

# కమలంలో కల్లోలమేనా...

హైదరాబాద్, జూలై 23, దాపరికమేమీ లేదు. దాచినంత మాత్రాన దాగదు. భారతీయ జనతా పార్టీలో వర్గాలు ఏర్పడ్డాయి అనేది నిజం. అందులో కిషన్ రెడ్డి, బండి సంజయ్ మినహా మిగతా వారంతా ఇతర పార్టీల నుంచి వచ్చినవారే.. ఇప్పుడు ఎంపీలుగా ఉన్న కొండ విశ్వేశ్వర్ రెడ్డి, డీకే అరుణ, గోడం నగేష్, రఘునందన్ రావు, ఈటెల రాజేందర్ వంటి వారంతా ఇతర పార్టీల లో గతంలో పనిచేసినవారే. రాజకీయ కార్యశాల కోసం వారు తప్పనిసరి పరిస్థితుల్లో భారతీయ జనతా పార్టీని ఎంచుకున్నారుఈటెల రాజేందర్, బండి సంజయ్ మధ్య ఇటీవల మాటల తూటాలు బయటికి వచ్చాయి. కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు ఏమన్నారో తెలియదు గాని.. ఈటల రాజేందర్ అన్న మాటలు మాత్రం మీడియాలో సంచలనంగా మారాయి. కొన్ని మీడియా సంస్థలు ఈటెల రాజేందర్ వ్యాఖ్యల పట్ల సమయమనం పాటించగా.. ముఖ్యంగా గులాబీ అనుకూల మీడియా సంస్థలు మాత్రం మొహమాటం లేకుండా ఆ మాటలు అన్నది బండి సంజయ్ ని ఉద్దేశించే అని చెప్పేశాయి. ఇద్దరి మధ్య ఏకంగా వార్ నడుస్తోందని.. 8 మంది పార్లమెంటు సభ్యులను తెలంగాణ నుంచి గెలిపించి పంపిస్తే.. చివరికి వారు చేస్తోంది ఇది అని రాసింది. ఇంత జరిగిన తర్వాత తెలంగాణ పార్టీ అధ్యక్షుడు ఒక సర్కులర్ జారీ చేశారు. పార్టీలో జరుగుతున్న పరిణామాలపై ఎవరూ మాట్లాడవద్దని.. అధిష్టానం చూసుకుంటుందని స్పష్టం చేశారు. దీంతో ఆ యుద్ధానికి తాత్కాలిక ముగింపు మాత్రమే ఆయన ఇచ్చారు..ఈటల రాజేందర్ వ్యాఖ్యలు చేసిన తర్వాత కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు ఒక్క మాట కూడా మాట్లాడలేదు. అతని అనుచరులు కూడా సైలెంట్ అయిపోయారు.. ఆ తర్వాత బోనాల వేడుకలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి పాల్గొన్నారు. ఆయన వెంట ఎమ్మెల్యే మల్లారెడ్డి కోడలు ప్రీతి రెడ్డి కూడా ఉన్నారు. ఇద్దరు కలిసి భోజనం కూడా చేశారు. ఒకానొక దశలో ప్రీతి రెడ్డి బిజెపిలో చేరుతున్నారని వార్తలు కూడా వచ్చాయి. దానిపై అధికారికంగా క్లారిటీ రావాల్సి ఉంది. ఈ నేపథ్యంలోనే మంగళవారం ఢిల్లీలో తెలంగాణ ప్రాంతానికి చెందిన పార్లమెంట్ సభ్యులు భేటీ అయ్యారు. వీరిలో డీకే అరుణ, రఘునందన్ రావు, ఈటెల రాజేందర్, గోడం నగేష్, ధర్మపురి అరవింద్, విశ్వేశ్వర్ రెడ్డి ఉన్నారు. కేంద్ర మంత్రులుగా ఉన్న సికింద్రాబాద్ ఎంపీ, కరీంనగర్ ఎంపీ ఇందులో కనిపించలేదు.. ప్రస్తుతం పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్నాయి కాబట్టి వీరంతా కూడా ఢిల్లీలో ఉన్నారు.విశ్వేశ్వర్ రెడ్డి పార్లమెంట్ విప్ గా కొనసాగుతున్నారు. తెలంగాణ ప్రాంత పార్లమెంట్ సభ్యులకు ఢిల్లీలోని ఆయన తన అధికారిక గృహంలో విందు కూడా ఇచ్చారు. ఈ ఫోటోలు సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తున్నాయి. కిషన్ రెడ్డి సౌమ్యుడు కాబట్టి.. ఆయన గురించి పెద్దగా ప్రస్తావన ఉండడం లేదు.. కానీ ఎటొచ్చీ బండి సంజయ్ గురించే చర్చ నడుస్తోంది. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి కి మిగతా ఎంపీలకు మధ్య గ్యాప్ ఉందని.. అందువల్లే ఆయనను విశ్వేశ్వర్ రెడ్డి పిలవలేదని కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి సోషల్ మీడియా హ్యాండిల్స్ ప్రచారం చేస్తున్నాయి. అంతేకాదు పార్టీలో ఎంపీలకు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి కి అంతరం పెరిగిపోయిందని.. ఈటెల రాజేందర్ కు మిగతా ఎంపీల సపోర్టు ఉందని.. అందువల్లే ఈ ఫోటోలు బయటికి వచ్చాయని ప్రచారం నడుస్తోంది. అయితే దీనిపై భారతీయ జనతా పార్టీ సోషల్ మీడియా విభాగం స్పందించే లోగానే జరగాల్సిన ప్రచారం జరిగిపోయింది.. వివరణ ఇచ్చే లోగానే వ్యతిరేక ప్రచారం జోరందుకుంది.8 మంది పార్లమెంట్ సభ్యులను గెలుచుకొని.. అసెంబ్లీ ఎన్నికల్లో పర్వాలేదు అనుకునే స్థాయిలో సీట్లు సాధించుకొని.. కొన్ని జిల్లాలలో పట్టు సాధిస్తున్న నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ ఇలా అంతర్గత లుకలుకలతో ఇబ్బంది పడడం.. సోషల్ మీడియాలో చర్చనీయాంశం కావడం పార్టీ కార్యకర్తలను ఇబ్బంది పెడుతోంది. మరి ఈ పరిణామాలకు రామచంద్రరావు ఎలా చెక్ పెడతారో చూడాల్సి ఉంది.

## ఇంటినెంబర్లతో రిజిస్ట్రేషన్స్..

కరీంనగర్, జూలై 23, కరీంనగర్ జిల్లాలో గ్రామ పంచాయతీల పరిధిలో ఇంటి నంబరుతో ఆస్తుల రిజిస్ట్రేషన్లకు అనుమతి లభించింది. అక్రమ రిజిస్ట్రేషన్లను నిరోధించడానికి, పారదర్శకతను పెంచడానికి ఇంటి కొలతలు, విస్తీర్ణం, ఎన్వోసీ వంటి నిబంధనలు తప్పనిసరి చేశారు. ఈ నిర్ణయంతో గ్రామాల్లో క్రయవిక్రయదారులకు ఊరట లభించింది. అయితే, పురపాలికలు, నగరపాలికల్లో, ముఖ్యంగా కరీంనగర్, హుజూరాబాద్, జమ్మికుంట, చొప్పదండితో పాటు కొత్తపల్లి, రేకుర్తిలోని 200 సర్వే నంబర్లలో ఇంకా రిజిస్ట్రేషన్లపై స్పష్టత లేకపోవడంతో అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.గ్రామాల్లోని ఇళ్ల క్రయవిక్రయాలకు ఇంటి నంబరుతో రిజిస్ట్రేషన్ చేసుకునే వెసులుబాటును అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ మేరకు కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆయా ఉత్తర్వులు ఎంపీడీవోలు, గ్రామ పంచాయతీల ప్రత్యేకాధికారులు, కార్యదర్శులతోపాటు తహసీల్దార్లు, సబ్‌రిజిస్ట్రార్లకు చేరాయి. ఇళ్ల క్రయవిక్రయాలు జరిపే క్రమంలో రిజిస్ట్రేషన్ల సమయంలో విధిగా నిబంధనలు పాటించాలని కలెక్టర్ సూచించారు. విక్రయించే ఇంటిని పరిశీలించి, ఇంటి విస్తీర్ణం కొలతలు, నాలుగు వైపులా ఉన్న వారి వివరాలు, స్లాబ్ ఏరియాతోపాటు సంబంధిత డాక్యుమెంట్లతో కూడిన ఎన్వోసీ ఇవ్వాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.
ఈ చర్యలు అక్రమ రిజిస్ట్రేషన్లకు అడ్డుకట్ట వేసి, పారదర్శకతను పెంచేందుకు ఉద్దేశించినవి అన్నారు.కాగా, గ్రామ పంచాయతీల పరిధిలో ఇంటి నంబరుతో రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం కల్పించిన అధికారులు, పురపాలికలు, నగరపాలికల్లో మాత్రం ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. కరీంనగర్ నగరపాలిక, హుజూరాబాద్, జమ్మికుంట, చొప్పదండి పురపాలికల్లోని ఇళ్ల క్రయవిక్రయాలకు సంబంధించి ఎలాంటి స్పష్టత లేకపోవడంతో అక్కడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా కొత్తపల్లి, రేకుర్తిలోని దాదాపు 200 సర్వే నంబర్లలో భూముల క్రయవిక్రయాల రిజిస్ట్రేషన్లు ఇప్పటికీ నిషేధంలో ఉన్నాయి. ఈ ప్రాంతాల్లోని ప్రజలు తమ ఆస్తులను క్రయవిక్రయాలు చేసుకోలేక తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారు. గ్రామాల్లో తీసుకున్న సానుకూల నిర్ణయం పురపాలికలు, నగరపాలికలకు కూడా వర్తింపజేయాలని అక్కడి ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.ఇక గ్రామాలను అనుసంధానించే రహదారుల నిర్మాణ పనులు అటవీ శాఖ అనుమతులు లభించకపోవడంతో ఏళ్ల తరబడి అసంపూర్తిగా నిలిచిపోయాయి. దీంతో కరీంనగర్ జిల్లాలోని పలు గ్రామాల ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా సారంగాపూర్, రాయికల్ మండలాల్లో అత్యధిక అటవీ ప్రాంతం విస్తరించి ఉంది. ఈ అడవుల మధ్య నుంచే పలు రహదారులు వెళ్తాయి. గతంలో ప్రభుత్వం ఈ గ్రామాలను కలుపుతూ రహదారుల నిర్మాణం చేపట్టినా, అటవీ ప్రాంతంలో అనుమతులు లేకపోవడంతో పనులు నిలిపివేశారు.

# మల్లారెడ్డి అదిరిపోయే స్కెచ్



హైదరాబాద్, జూలై 23, తెలంగాణ పాలిటిక్స్ లో మల్లారెడ్డి ప్రత్యేక స్టయిల్. విద్యాసంస్థల అధిపతిగా ఆయన కోట్లు సంపాదించినా లభించని తృప్తి రాజకీయాల్లో కేవలం పదేళ్లలోనే రుచి చూశారు. పాల వ్యాపారం నుంచి ప్రారంభమైన మల్లారెడ్డి జీవితం కోటీశ్వరుడిగా మారడానికి విద్యాసంస్థలే కారణం. ఒక్కొక్క మెట్టు పేర్చుకుంటూ మల్లారెడ్డి రాజకీయాల్లోనూ అడుగులు వేస్తున్నారు. 2014 ఎన్నికల్లో రాజకీయాల్లోకి వచ్చి తెలుగుదేశం పార్టీ పార్లమెంటు సభ్యుడిగా మల్కాజ్ గిరి నుంచి పోటీ చేసి విజయం సాధించిన మల్లారెడ్డి తర్వాత రూటు మార్చి బీఆర్ఎస్ లో చేరారు. తర్వాత 2018 ఎన్నికల్లో శాసనసభ్యుడిగా గెలిచిన కేసీఆర్ మంత్రివర్గంలో మంత్రి కూడా అయి ఆయన కలను నెరవేర్చుకున్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నుంచి ఆయనకు కష్టాలు మొదలయ్యాయి. విద్యాసంస్థలు ఆక్రమిత స్థలంలో నిర్మించారని కొన్ని కూల్చివేతలు జరిగాయి. దీంతో బీఆర్ఎస్ లో రెండోసారి ఎమ్మెల్యేగా గెలవడంతో ఆదాయపు పన్ను శాఖ దాడులు కూడా జరిగాయి. దీంతో మల్లారెడ్డి తొలినాళ్లలో మాస్ మల్లన్నగా ఉన్నా.. తర్వాత కొంత నెమ్మదించారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలతో మంచిగా ఉంటూ తన వ్యాపారాలను, విద్యాసంస్థలకు ఇబ్బంది కలగకుండా చూసుకుంటున్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు సవాళ్లు చేసిన మల్లన్న తర్వాత చల్లబడి ఇప్పుడు తన నియోజకవర్గానికే పరిమితమయ్యారు. అసలు రాజకీయాల్లోకి ఎందుకు వచ్చానంటూ మదనపడిన సందర్భాలు కూడా ఉన్నాయి. అలాంటి మల్లన్న రాజకీయాల్లో ఎదురవుతున్న ఇబ్బందులను ఎదుర్కొనడానికి పెద్ద స్కెచ్ వేసినట్లు తెలిసింది. తాను బీఆర్ఎస్ లో ఎమ్మెల్యేగా ఉన్నాడు. తన అల్లుడు మర్రి రాజశేఖర్ కూడా ఎమ్మెల్యేగా ఉన్నాడు. ఒకే కుటుంబం నుంచి ఇద్దరు ఎమ్మెల్యేలుగా ఉన్నారు. అయితే తన కోడలిని బీజేపీలోకి పంపేందుకు సిద్ధమయినట్లు కనపడుతుంది. మల్లారెడ్డి కోడలు ప్రీతిరెడ్డి ఇటీవల కేంద్ర మంత్రి బండి సంజయ్ తో కనిపించడం రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది.కేంద్ర మంత్రి బండి సంజయ్ తో భేటీ వెనక మతలబు ఏంటన్న చర్చ జరుగుతుంది. బీజేపీలో ఉంటే కొంత సేఫ్ అని భావించి ప్రీతిరెడ్డిని బీజేపీలో చేర్పించే ప్రయత్నించేందుకు ప్రయత్నిస్తున్నారన్న టాక్ వినపడుతుంది. ఆదాయపు పన్ను దాడుల నుంచి కాకుండా తన విద్యా సంస్థలను కాపాడుకోవడానికే కోడలిని బీజేపీలోకి పంపే ప్రయత్నాన్ని మల్లన్న చేస్తున్నారన్న టాక్ వినపడుతుంది. కొన్ని ఫ్లెక్సీలు కూడా ఇందుకు కారణమవుతున్నాయి. మరొక వాదన కూడా వినపడుతుంది. బండి సంజయ్ కు, ఈటల రాజేందర్ కు పొసగకపోతుండటంతో మల్కాజ్ గిరి పార్లమెంటు నుంచి వచ్చే ఎన్నికల్లో బీజేపీ నుంచి పోటీ చేయడానికి మల్లారెడ్డి ఇలా ప్లాన్ చేశారా? అన్న చర్చ కూడా జరుగుతుంది. రాజకీయాల్లో ఏదైనా జరగొచ్చు. సొంత పార్టీలో ఉన్న తమ ప్రత్యర్థికి చెక్ పెట్టడానికి అన్ని రకాల వ్యూహాలు పన్నుతారు. బండి సంజయ్ కూడా అదే దారిలో స్నేహారెడ్డితో భేటీ అయ్యారని కూడా అంటున్నారు. అయితే బండి సంజయ్ తో భేటీ మార్యాదపూర్వకమేనని చెబుతున్నారు. మరి ఏం జరుగుతుందన్నది చూడాలి.

# తెలంగాణకు భారీగా రైల్వే ప్రాజెక్టులు

వరంగల్, జూలై 23,ఒక దేశ ఆర్థిక వ్యవస్థకు రవాణా రంగం కీలకం. అందులో రైల్వే కనెక్టివిటీ ఎంతో ప్రాముఖ్యమైన రవాణా సౌకర్యం. ఇటీవల కాలంలో తెలంగాణ రాష్ట్రం ఈ దిశగా ముందుగు సాగుతోందనే చెప్పాలి. కేంద్ర – రాష్ట్ర ప్రభుత్వాలు ఈ దిశగా ప్రణాళికతో ముందుకు సాగుతున్నాయి. అయితే, నిధుల కేటాయింపు సరిగా జరగడం లేదని, నిర్మాణ పనులు నత్తనడక సాగుతున్నాయన్న విమర్శలు ఉన్నాయి. ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్న రైల్వే లైన్లు, త్వరలో పూర్తి కానున్నవి, ప్రతిపాదన దశలో ఉన్నవి, సామర్థ్యం పెంచుతూ తీసుకున్న నిర్ణయాల వల్ల తెలంగాణ రవాణా రంగ చిత్రపటాన్ని మార్చే అవకాశం ఉంది. వరంగల్ జిల్లాలో రూ. 500 కోట్లతో నిర్మిస్తున్న అత్యాధునిక రైల్వే కోచ్‌ల తయారీ కర్మాగారం తెలంగాణలోని యువతకు ఉపాధి కల్పించే దిశగా ఉపయోగపడుతుందని నిపుణులు చెబుతున్నారు. ఈ కర్మాగారాన్ని ఇటీవల సందర్శించిన రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ మెగా అత్యాధునిక కర్మాగారంగా అభివర్ణించారు. దీనికి సంబంధించిన సివిల్ నిర్మాణ పనులు ఈ ఏడాది డిసెంబర్ 25 నాటికి పూర్తవుతాయని, ఉత్పత్తి 2026లో ప్రారంభమవుతుందని చెప్పారు. ఇందులో వందే భారత్ రైలు కోచ్‌లు, రైలు ఇంజన్లు, సరకు రవాణా వ్యాగన్లు ఉత్పత్తి చేస్తారు. భవిష్యత్తులో మెట్రో రైల్ కోచ్‌లు కూడా తయారు చేయవచ్చని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ చెప్పారు. రానున్న రోజుల్లో కాజీపేట రైల్వే కోచ్ కర్మాగారం స్థానిక యువతకు ఉపాధి కేంద్రంగా మారవచ్చు.భారతీయ రైల్వే వ్యవస్థలో వందే భారత్ రైళ్లను ప్రవేశపెట్టడం ఓ విప్లవాత్మక మార్పుగా అభివర్ణించవచ్చు. ప్రయాణికుల నుంచి కూడా మంచి స్పందన లభిస్తోంది. ఈ రైళ్లలో ప్రయాణించడానికి ప్యాసెంజర్స్ చాలా ఇష్టపడుతున్నారు. వారి డిమాండ్ మేరకు రైల్వే శాఖ వందే భారత్ రైళ్ల సామర్థ్యాన్ని పెంచడానికి నిర్ణయం తీసుకుంది. సికింద్రాబాద్ – విశాఖపట్నం వందే భారత్ రైలు 16 బోగీలతో నడిచేది. దీన్ని ఇప్పుడు 20 బోగీలకు పెంచారు. కాచిగూడ – యశ్వంత్ పూర్ (బెంగళూరు) వందే భారత్ రైలు 8 కోచ్‌లతో ప్రయాణించేది. దీన్ని ఇప్పుడు 16 కోచ్‌లకు పెంచారు. దీంతో పాటు, సికింద్రాబాద్ – విశాఖపట్నం మధ్య నడుస్తున్న వందే భారత్ రైలును ఏలూరు, సామర్లకోటలో స్టాపేజీలను మరో ఆరు నెలలపాటు పొడిగించే నిర్ణయం రైల్వే శాఖ తీసుకుంది. దీంతో ఈ ప్రాంత ప్రజల రాకపోకలకు ఇది ఎంతో ప్రయోజనకారి అవుతోంది. ప్రజల నుంచి వచ్చిన అనూహ్య స్పందన, స్థానిక ప్రజాప్రతినిధుల నుంచి వచ్చిన డిమాండ్లు, ఈ స్టేషన్లలో గణనీయంగా పెరిగిన టికెట్ల ఆదాయం కారణంగా రైల్వే శాఖ ఈ రెండు స్టేషన్లలో అదనపు స్టాపేజీలను ఆరు నెలలు పెంచాలని నిర్ణయం తీసుకుంది. దీని వల్ల ఏలూరు, సామర్లకోట నుంచి హైదరాబాద్ లేదా విశాఖపట్నం వెళ్లాలనుకునే ప్రయాణికులు నేరుగా వందే భారత్ రైలు ద్వారా తక్కువ సమయంలో గమ్య స్థానం చేరే అవకాశం ఉంది.తెలంగాణలో కొత్త రైల్వే సేవలను ప్రారంభించేందుకు రైల్వే శాఖ సిద్ధమవుతోంది. హైదరాబాద్ – జోధ్‌పూర్ మధ్య కొత్తగా రోజు వారీ రైలు సౌకర్యాన్ని జులై 19 వ తేదీన ప్రారంభించారు. ఈ రైలు సేవ కల్పించాలని చాలా కాలం నుంచి హైదరాబాద్‌లోని రాజస్థానీ కమ్యూనిటీ కోరుతోంది. దీంతో పాటు, ఘట్ కేసర్–యాదాద్రిగుట్ట ఎం.ఎం.టి.ఎస్. విస్తరణకు అడుగులు పడుతున్నాయి. 2016లో మంజూరయిన ఈ ప్రాజెక్టు నిర్మాణం కోసం వంద కోట్లు కేటాయించారు. ఇక కొత్త రైల్వే ప్రాజెక్టుల ప్రతిపాదనల విషయానికి వస్తే ఔటర్ రింగ్ రోడ్ రైల్ ముఖ్యమైన ప్రాజెక్టుగా చెప్పవచ్చు. తెలంగాణ రీజనల్ రింగ్ రోడ్‌కు సమాంతరంగా 392 కిలోమీటర్ల ప్రతిపాదించిన ఈ రైల్వే ప్రాజెక్టుకు రైల్వేశాఖ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీనికి సంబంధించి ఫైనల్ లొకేషన్ సర్వే కూడా మంజూరయింది. రూ. 12,408 కోట్ల వ్యయంతో నిర్మించే ఈ ప్రాజెక్టు హైదరాబాద్ నగరానికి, తెలంగాణ రాష్ట్రానికి ఓ గేమ్ ఛేంజర్ అవుతుందని సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ చెప్పడం విశేషం. ఇక హైదరాబాద్ – అమరావతి కొత్త రైలు మార్గంకు సంబంధించి భూసేకరణ పనులు జరుగుతున్నాయి. ఖమ్మం జిల్లాలోని ఎర్రుపాలెం నుంచి గుంటూరు జిల్లాలోని నంబూరు వరకు ఈ మార్గాన్ని నిర్మిస్తారు. రూ. 2245 కోట్ల అంచనా వ్యయంతో ఈ ప్రాజెక్టుకు రూపకల్పన జరిగింది. భూసేకరణ పనుల్లో కొంత జాప్యం ఉందన్న విమర్శలు ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వాలు ఈ భూమిని రైల్వే శాఖకు అప్పజెప్పగానే నిర్మాణ పనులు ప్రారంభం అవుతాయని రైల్వే శాఖ చెబుతోంది.

రైల్వే శాఖను తెలంగాణ కోరుతున్న రైల్వే ప్రాజెక్టులు ఇవే

అయితే, మరిన్ని రైల్వే ప్రాజెక్టులు కావాలని తెలంగాణ రాష్ట్రం కేంద్ర రైల్వే శాఖ ముందు కొన్ని ప్రతిపాదనలు ఉంచింది. ఇటీవలే రాష్ట్రంలో పర్యటించిన కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కలిసిన సీఎం రేవంత్ రెడ్డి ఈ కొత్త ప్రాజెక్టు ప్రతిపాదనలు ఆయనకు అందజేశారు. తెలంగాణలో వెనుకబడిన ప్రాంతాలను కలిపే రైల్వే లైన్లను ప్రాధాన్యతగా భావించి మంజూరు చేయాలని కోరారు. ఆ ప్రతిపాదనలు ఇవే:

వికారాబాద్–కృష్ణా (122 కి.మీ): అంచనా వ్యయం రూ. 2,677 కోట్లు.

కల్వకుర్తి–మాచర్ల (100 కి.మీ): అంచనా వ్యయం రూ. 2,000 కోట్లు.

డోర్నకల్–గద్వాల (296 కి.మీ): అంచనా వ్యయం రూ. 6,512 కోట్లు.

డోర్నకల్–మిర్యాలగూడ (97 కి.మీ): అంచనా వ్యయం రూ. 2,184 కోట్లు.

రైల్వే కార్యకలాపాలను మెరుగుపరచడానికి కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలని ఎన్నో ఏళ్ల నుంచి తెలంగాణ రాష్ట్రం డిమాండ్ చేస్తోంది. దీని వల్ల తెలంగాణ ఎంతో అభివృద్ధి చెందుతుందన్న అభిప్రాయాన్ని ఇటీవలే కేంద్ర రైల్వేమంత్రి అశ్విని వైష్ణవ్‌తో సీఎం రేవంత్ రెడ్డి చెప్పడం గమనార్హం. దీంతో పాటు, హైదరాబాద్ డ్రై పోర్ట్ – బందర్ పోర్ట్ రైల్ కనెక్టివిటీ ఏర్పాటు చేయాలని తెలంగాణ సర్కార్ కోరుతోంది. దీని వల్ల తెలంగాణ నుంచి ఎగుమతులు పెంచడంలో కీలకమని చెబుతోంది. ఇలా తెలంగాణలో నిర్మాణం పూర్తవనున్నవి, ప్రతిపాదన దశలో ఉన్నవి అన్నీ పూర్తయితే తెలంగాణ రైల్వే ముఖచిత్రం పూర్తిగా మారే అవకాశం ఉందని రవాణా రంగ, ఆర్థిక నిపుణుల భావన. రైల్వే కనెక్టివిటీ పెంచడం, రైల్వే కర్మాగారాల ఏర్పాటు, పోర్టు కనెక్టివిటీ, రైల్వే మౌలిక సదుపాయాల కల్పన కారణంగా తెలంగాణ రైల్వే నెట్ వర్క్ దేశంలో గుర్తించే స్థాయిలో ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# సిటీలో 190 చార్జింగ్ స్టేషన్లు

హైదరాబాద్, జూలై 23, ఎలక్ట్రిక్ వాహనాల సంఖ్య రోజు రోజుకు పెరుగుతోంది. పెరుగుతున్న పెట్రోల్ బాదుడు నుంచి ఉపశమనం పొందేందుకు నిర్వహణ ఖర్చు తగ్గించుకునేందుకు చాలా మంది ఈవీలను కొంటున్నారు. దీని వల్ల కాలుష్యం కూడా తగ్గుతోంది. వీటికి కొందరు ఇంటి వద్దే ఛార్జింగ్ పెట్టుకుంటున్నారు. మరికొందరు ఛార్జింగ్ స్టేషన్‌లను ఆశ్రయిస్తున్నారు.

అలాంటి వారి కోసం 24 గంటల పాటు తెరిచి ఉంచే ఛార్జింగ్ స్టేషన్‌ల వివరాలు ఇక్కడ చూడవచ్చు. హైదరాబాద్ వ్యాప్తంగా దాదాపు 190 వరకు ఛార్జింగ్ స్టేషన్‌లు ఉన్నాయి వాటిలో అన్నీ24 గంటలపాటు తెరిచిఉంచడం లేదు. చాలా ఛార్జింగ్ స్టేషన్‌లను రాత్రి పది గంటల తర్వాత క్లోజ్ చేస్తున్నారు. కొన్నింటిని మాత్రమే 24చీ7 ఓపెన్ చేసి ఉంచుతున్నారు. వాటి వివరాలను ఇక్కడ మీకు ఇస్తున్నాం. ఇక్కడ కేవలం ఛార్జింగ్ స్టేషన్‌ల పేర్లు మాత్రమే కాకుండా అక్కడకు చేరుకునే గూగుల్ మ్యాప్, ఫోన్ నెంబర్‌ను కూడా ఇస్తున్నాం.

ాఅఒ – సాయి లీలా యాస్, కుందన్‌పల్లి ఛార్జింగ్ స్టేషన్
ాఎ నెం. 301, కుందన్‌పల్లి, రామగుండం
9246419559

అూఅ – జోనల్ ఆఫీస్ కార్పొరేషన్ ఛార్జింగ్ స్టేషన్
జోనల్ ఆఫీస్ కార్పొరేషన్ కాలనీకి ఎదురుగా
9445477683

జూల్ పాయింట్ – హైటెక్ ఛార్జింగ్ స్టేషన్
రైల్వే స్టేషన్, ఇజ్జత్‌నగర్

లింగాల బాబయ్య ఛార్జింగ్ స్టేషన్ ప్రైవేట్ ఛార్జర్
గౌడ్ టవర్, డి.నెం. 11-8-99, నరసింహపురి కాలనీ, కొత్తపేట

ఫోర్టమ్ – హస్తినాపురం ఛార్జింగ్ స్టేషన్
8ఊఊ3+చ56, పద్మావతి నగర్, లక్ష్మీ నరసింహ పురం కాలనీ, హస్తినాపురం
9650992422

టాటా పవర్ – రంగా ఏజెన్సీస్, ఛార్జింగ్ స్టేషన్
సై నెం. 784/1ః, కావలి

ఫోర్టమ్ – కృష్ణ నగర్ ఛార్జింగ్ స్టేషన్
ం-91, కృష్ణ నగర్ మెయిన్ రోడ్, లక్ష్మీ నరసింహ నగర్, కృష్ణ నగర్, యూసుఫ్‌గూడ
9650992422

ఖీఇఎఒ – అత్తాపూర్ ఛార్జింగ్ స్టేషన్
అత్తాపూర్, అత్తాపూర్, రంగారెడ్డి

ఛార్జర్ – ఫే బైక్స్ ఊజఅ ఛార్జింగ్ స్టేషన్
జయ పూరి కాలనీ, నాగోల్, అజయ్ నగర్, నాగోల్
7829330410 16 ంఎజూ

టాటా పవర్ – మియాపూర్ కల్వరి చర్చి ఛార్జింగ్ స్టేషన్
ఎఆఖశ్రీ ఎంప్లాయీస్ కాలనీ, హఫీజ్‌పేట్

స్టాటిక్ – ఒః స్టేడియం ఇఎ ఛార్జింగ్ స్టేషన్
11-1-821, న్యూ బోయిగూడ రోడ్, సీతారాంబాగ్, షరం బాగ్, మల్లేపల్లి, తెలంగాణ అసెంబ్లీ ఎదురుగా
8070743743

భారత్ ంఅ001, భారత్ ఆఅ-001 గూగుల్ అడ్రెస్ లింక్ ఇదే

స్టాటిక్ – ఫీవర్ హాస్పిటల్ సబ్‌స్టేషన్ ఇఎ ఛార్జింగ్ స్టేషన్
ఫీవర్ హాస్పిటల్ 132 ఐల సబ్‌స్టేషన్, 3/4/597/3, నల్లకుంట మెయిన్ రోడ్, ంఖ హౌసింగ్ బోర్డు, రత్న నగర్, కాచిగూడ
8070743743

స్టాటిక్ – మదర్ థెరిసా విగ్రహం ఛార్జింగ్ స్టేషన్
సికింద్రాబాద్‌లోని కీస్ హై స్కూల్ దగ్గర, రెజిమెంటల్ బజార్, శివాజీ నగర్
8070743743

స్టాటిక్ – ఎస్మాయా బజార్ ఛార్జింగ్ స్టేషన్
చాదర్‌ఘాట్ వంతెన దగ్గర, ఎసామియా బజార్
8070743743

స్టాటిక్ – అంబర్‌పేట్ పోలీస్ లైన్ ఛార్జింగ్ స్టేషన్
మూసారంబాగ్ రోడ్, పోలీస్ క్వార్టర్స్, గంగా నగర్, అంబర్‌పేట్
8070743743

# నాలుగు నెలలుగా జీతాల్లేని టీచర్స్

నల్గొండ, జూలై 23, వారంతా చిరుద్యోగులే. నెలంతా పనిచేస్తే వారికొచ్చే జీతం రూ.15 వేల నుంచి రూ.19,500 వరకే. ఈ కాస్తంతా జీతం కూ డా అందక ఔట్ సోర్సింగ్ సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. ఈ పరిస్థితి రాష్ట్రం లోని మోడల్ స్కూళ్లలో నెలకొంది. గత నాలుగు నెలలుగా వారికి జీతాలు అందడంలేదు. మరో పది రోజులు గడిస్తే జూలై నెల కూడా పూర్తవుంతోంది.కానీ ఇంతవరకు వారికి జీతాలు అందని పరిస్థితి. నెలంతా ప నిచేస్తే ఇవ్వాల్సిన వేతనాలను సమయానికి అందించకపోవడంతో మోడల్ స్కూళ్లలో పనిచేసే ఔట్ సోర్సింగ్ సిబ్బంది తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ప్రతి నెలా జీతాలు ఆలస్యమవుతుండటం తో కుటుంబాలు గడవలేని పరిస్థితి అని ఉ ద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వం ఈవిధంగా నెలల తరబడిగా వేతనా లు విడుదల చేయకపోవడం సరైంది కాదని నిలదీస్తున్నారు. ఒకవైపు చాలీచాలని వేతనాలు, దీనికితోడూ ఆలస్యంగా ఇస్తే ఎలా అని ప్రశ్నిస్తున్నారు. అసలే నూతన విద్యాసంవత్సరం ప్రారంభమైంది. పిల్లలకు పుస్త కాలు, యూనిఫామ్ కొనాలన్న తమ వద్ద డబ్బులు ఉండడంలేదని పలువురు ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రాష్ట్రంలో 194 మోడల్ స్కూళ్లు ఉన్నా యి. ఒక్కో స్కూల్లో కంప్యూటర్ ఆపరేటర్, ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్, అటెండర్, నైట్ వాచ్‌మెన్ పనిచేస్తున్నారు. వీరందరికీ గత మార్చి, ఏప్రిల్, మే, జూన్ నెల వేతనాలు అందాల్సి ఉంది. ఇవి ఇంతవరకు పెండింగ్‌లోనే ఉన్నాయి. జూలై నెల గడుస్తోంది. ఇం కో వారం, పది రోజులైతే ఐదు నెలల వేతనాలు ఉద్యోగులకు చెల్లించాల్సి ఉంటుంది.ఒకట్రెండు నెలలు వేతనాలు ఆలస్యమైతే సర్దుకోవచ్చు కానీ నాలుగు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడంతో ఉద్యోగులు తీవ్రమైన మనోవేదనకు గురవుతున్నారు. జీతాలు ఎప్పుడొస్తాయో తెలియకపోవడం తో ఉద్యోగులు ఇంటి అద్దె, నెలవారి ఖర్చు లు, ఈఎంఐలు, ఇతర చెల్లింపుల విషయం లో ఇబ్బందులు పడుతున్నారు. పెనాల్టీలతో చెల్లింపులు చేస్తున్నట్లు వాపోతున్నారు.కుటుంబాలు కూడా గడచే పరిస్థితిలేదని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్నేహి తులు, తెలిసిన వాళ్ల దగ్గర అప్పు చేసి కు టుంబాలను పోషించుకుంటున్నారు. ఇదేదో ఒక నెల, రెండు నెలలు కాదు. ప్రతిసారి ఆలస్యంగానే అందుతున్నాయని ఉద్యోగులు చెబుతున్నారు. నేడు, రేపు అంటూ ఎప్పుడు వేతనాలు వస్తాయోనని ఎదురుచూడాల్సిన పరిస్థి నెలకొందంటున్నారు. ఇంటి నుంచి స్కూళ్లకు వెళ్లేందుకు కనీసం బైక్ పెట్రోల్‌కు డబ్బులు కూడా ఉండడం లేదని ఓ ఉద్యోగి వాపోయాడు.జీతాలు అందక చిరుద్యోగులు విలవిల్లాడుతున్నారు. వచ్చేదే అరకొర జీతం. దీనికి నెలల తరబడి ఎదురుచూడాల్సి వస్తోంది. జీతాల కోసం అధికారుల చుట్టూ తిరిగినా ఫలితం ఉండడంలేదని మోడల్ స్కూల్ ఔట్‌సోర్సింగ్ సిబ్బంది వాపోతున్నారు. వీరి వేతనాలకు సంబంధించిన బిల్లులు ఇప్పటికే స్టేట్ ఆఫీస్‌కు చేరాయి.ఇక్కడి నుంచి అధికారులు సైతం ఆర్థికశాఖకు పంపించారు. పంపించి రోజులు గడుస్తున్నా బిల్లుల విడుదలకు ఇంకా క్లియరెన్స్ రావడంలేదు. బడ్జె ట్ లేదని అధికారులు సమాధానం చెబుతున్నట్లు ఉద్యోగులు వాపోతున్నారు. అప్రూ వల్ కాగానే జమ చేస్తామని అంటున్నారు. పైగా వచ్చినప్పుడే తీసుకోవాలని అధికారులు బదులిస్తున్నారు. తక్షణమే నాలుగు నెలల జీతాలు విడుదల చేయాలి. మా కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నాయి. నిత్యావసర సరుకులు, రోజూవారి ప్రయాణ ఖర్చులకు డబ్బులు ఉండడంలేదు. గత ఆరు నెలలుగా ఇదేతంతు. సకాలంలో జీతాలు వేయడంలేదు. మొక్కుబడిగా జీతాలు చెల్లిస్తున్నారు. ప్రతినెలా ఒకటో తారీఖున మాకు జీతాలు వేయాలి. జీతాలు ఆలస్యం కావడంతో ఈఎస్ఐ, పీఎఫ్ సకాలంలో చెల్లించడంలేదు.

# దోచేస్తున్న ప్రైవేట్ ఫైనాన్స్ లు

నిజామాబాద్, జూలై 23,మాన్యులనే అస్త్రంగా చేసుకొని కొందరు, కొన్ని ప్రైవేటు ఫైనాన్సు సంస్థలు రెచ్చిపోతున్నారు. గ్రామాల్లోకి వచ్చి రుణా లు ఇస్తామంటూ తిరుగుతున్నారు. పెంకు టిల్లు, రేకుల షెడ్డు ఉన్నా రుణాలు ఇస్తామం టూ నమ్మ బలుకుతున్నారు. రుణాలు తీసుకున్న తర్వాత పిడిస్తున్నారు. సక్రమంగా నెలసరి కిస్తీలు చెల్లించని వారి పై బెదిరింపు లకు పాల్పడుతున్నారు.పెంకుటిల్లు మీద సుమారు 3 నుంచి 4 లక్షల వరకు, రేకుల ఇంటికి 3 లక్షలు, స్లాబ్ ఉన్న ఇంటికి 8 లక్షల వరకు రుణాలు ఇస్తామంటూ గృహా లపై రుణాలు ఇచ్చే వారు తిరుగుతున్నారు. రుణాలు తీసుకునేంత వరకూ సులభమైన పద్ధతి అంటూ అక్కడే లాగిన్ పూర్తి చేసి ఖాతాలో డబ్బులు జమ చేస్తున్నారు. అయితే నెలనెలా తిరిగి చెల్లించే కిస్తీ డబ్బుల సమయంలో చెల్లించాల్సిన దాని కంటే అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారు.రుణం పొందే వరకు మాయ మాటలతో మభ్యపెడుతున్నారు. ఒకసారి రుణం మంజూరు అయిందంటే తిరిగి నెల నెలా చెల్లించాల్సిన డబ్బులకు రెండింతలు వసూలు చేస్తున్నారు. అయితే ఒక నెల కిస్తీ చెల్లించకపోయినా ససేమిరా అంటూ మొండిగా ఇళ్లలోకి చొరబడినంత పని చేస్తున్నారు. రుణం ఇచ్చే సమయంలో తక్కువ వడ్డీనే అంటూ చెప్పి రుణం పొందిన తరువాత ఎక్కువ మొత్తంలో వడ్డీ వసూలు చేస్తూ సామాన్య, మధ్యతరగతి వారి రక్తాన్ని పిండేసిన విధంగా వ్యవహరి స్తున్నారు. దీంతో సామాన్యులు మధ్య తరగతి ప్రజలు ప్రాణాలు కోల్పోతు న్నారు.పరువు పోతుందని ఫైనాన్స్ వేధింపుల వల్ల ప్రాణా లు కోల్పోతున్న సంఘటనలు కామారెడ్డి జిల్లాలో ఇప్పటివరకు నలుగురు ఆత్మహత్య చేసుకున్నారు. అయినా ఫైనాన్స్ వల్ల ఆగడాలు ఆగలేకపోతున్నాయి. అరికట్టాల్సిన పోలీసులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారు. దీంతో ఫైనాన్షా వారు రెచ్చిపోతున్నారు. నెల నెల మామూలు ఇచ్చి ఆగడాలు సాగిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి.కామారెడ్డి జిల్లా కేంద్రం లో అనేకమైన ప్రైవేటు ఫైనాన్స్ సంస్థలు నెలకొల్పారు. పేదొళ్ల డబ్బుల అవసరాన్ని ఆసరగా చేసుకొని వారి జీవితాలతో చలగాటం ఆడుతున్నారని పలువురు బాధితులు పేర్కొంటున్నారు. కామారెడ్డి చుట్టు పక్కల గ్రామీణ ప్రాంతాలను లక్ష్యంగా చేసుకొని ఫైనాన్సు సంస్థలు రెచ్చిపోతున్నాయి. దీంతో ఎక్కడ అప్పు పుట్టే పరిస్థితి లేకపోవడంతో సామాన్య, మధ్యతరగతి కుటుంబాలు ప్రైవేటు సంస్థలను ఆశ్రయిస్తున్నారు.ఇదే అదునుగా భావించి సదరు బాధితుల నుంచి పెద్ద మొత్తంలో వడ్డీని వసూలు చేసేలా పంజా విసురుతున్నారు. ఒక్క నెల చెల్లించకపోయినా బెదిరింపులకు గురి చేస్తున్నారు. అలాగే ఇంటి తాళాలు వేసి జప్తు చేస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారు. అయితే రుణం ఇచ్చే సమయంలో ఇవేమి చెప్పకుండా సంతకాలు పెట్టించుకుంటు న్నారు.ఆ తరువాత మా వద్ద అన్నీ లీగల్ గా ఉన్నాయని మీరు ఎక్కడికి వెళ్లినా మమ్ములను ఎవరూ ఏమి చేయలేరంటూ మాట్లాడుతున్నారని వాపోతున్నారు. అలాగే కొందరి ఇంటి మీద తీసుకున్న రుణాలకు సంబందించి ఒకటి, రెండు నెలలు కిస్తీ డబ్బులు చెల్లించకపోతే ఆ ఇంటిపై రంగు పూసి తమ ఆధీనంలో ఉందని రాస్తున్నారని పేర్కొంటున్నారు. ఇదిలా ఉంటే అవసర మైతే ఇంటి నుంచి గెంటేసి ఇల్లును జప్తు చేసుకునే హక్కు మాకు ఉందంటూ బెదరిం పులకు దిగడంతో లబ్దిదారులు ఆందోళనకు గురవుతున్నారు.ఎంతో మానసిక ఆవేదనకు గురవుతున్నారు. అయితే ప్రైవేటు ఫైనాన్సు వ్యాపారులు ముక్కు పిండి మరీ వడ్డీ రూపంలో రెండింతలు వసూలు చేస్తున్నారని పలువురు బాదితులు తమ గోడును వెలిబుచ్చుతున్నారు. ఇటువంటి ప్రైవేటు ఫైనాన్సు లపై ప్రభుత్వం ప్రత్యేక నజర్ పెట్టాలని లేకుంటే పరిస్థితి ఆందోళనంగా మారే అవకాశం ఉంటుందని వాపోతున్నారు. ప్రస్తుతం వర్షాకాలం కావడం.. రైతులు పంటలు సాగు చేసే కాలం, అలాగే కూలీ నాలి చేసుకునే సమయంలోనూ ఫైనాన్స్ వారు వదలడం లేదు. పంట డబ్బులు వచ్చిన తరువాత మొత్తం చెల్లించి క్లియర్ చేస్తామని చెప్పినా వినడం లేదంటూ వాపోతున్నారు. ఇదే కాకుండా ఫోన్లు చేస్తూ బెదిరింపులకు గురి చేయడంతో రుణం పొందిన వారు ఉలికిపడాల్సిన పరిస్థితి నెలకొంది.ఇవన్నీ చెప్పకుండా సామాన్య ప్రజలతో ముందుగానేఅన్నిఒప్పందాల పత్రాలపై సంతకాలు చేయించుకొని ఇటువంటి భయాందోళనలకు పాల్పడుతు న్నారని వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఈ ప్రైవేటు ఫైనాన్సు లను కట్టడి చేయాలని లేకుంటే మధ్యతరగతి, సామాన్య ప్రజలు గోస పడక తప్పదని పేర్కొంటు న్నారు.

## మింత్రాపై ఈడీ కేసు

హైదరాబాద్, జూలై 23 ప్రస్తుతం ఏదీ కొనాలన్న ఆన్‌లైన్‌లోనే. బట్టల నుంచి ప్రతి చిన్న వస్తువు వరకు ఇంట్లోనే బుక్ చేయడం కామన్‌గా మారింది. ప్రజల అవసరాలకు తగ్గట్లుగా ఇప్పటికే ఎన్నో ఈ కామర్స్ సైట్లు పుట్టుకొచ్చాయి. అమెజాన్, ఫ్లిప్ కార్ట్, మింత్రా వంటి యాప్స్ ప్రజలకు అందుబాటులో ఉన్నాయి. గత కొంత కాలంగా బట్టలకు సంబంధించి మింత్రా దూసుకపోతుంది. బట్టలు అనగానే నెటిజన్స్ ఎక్కువగా ఈ యాప్‌నే యూజ్ చేస్తున్నారు. దీంతో ఫ్లిప్ కార్ట్, అమెజాన్ వంటి వాటికి గట్టి పోటీ ఇస్తుంది. ఈ క్రమంలో మింత్రాపై ఈడీ కేసు నమోదు చేయడం చర్చనీయాంశంగా మారింది. మింత్రా ఫెమా ఉల్లంఘనలకు పాల్పడినట్లు ఈడీ ఆరోపిస్తుంది. రూ.1,654.35 కోట్ల రూపాయల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల నిబంధనలను ఉల్లంఘించినందుకు మింత్రాతో పాటు దాని అనుబంధ కంపెనీలు, డైరెక్టర్లపై ఈడీ కేసు నమోదు చేసింది. మింత్రా డిజైన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎఫ్‌డీఐ నిబంధనలను ఉల్లంఘించి.. మల్టీ బ్రాండ్ రిటైల్ ట్రేడింగ్ నిర్వహిస్తున్నట్లు ఈడీ చెబుతోంది.

# ఈస్ట్ జోన్ ట్రాఫిక్ పోలిసు ఉన్నతాదికారులను కలిసిన శివసేన నేతలు




హైదరాబాద్ జూలై 23 ప్రజాబలం ప్రతినిధి: ఈస్ట్ జోన్ ట్రాఫిక్ డీసీపీ ,సెంట్రల్ జోన్ సంకురి శ్రీనివాస్ ,సుల్తాన్ బజార్ ట్రాఫిక్ ఏసీపీ అనుమల శ్రీనివాస్ మరియు కాచిగూడ సి ఐ శ్రీనివాస్ లను శివసేన తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ సుదర్శన్ నేతృత్వం లో ప్రతినిద్యుల బృందం బుదవారం మర్యాదపూర్వగా కలవడం జరిగింది ముఖ్యంగా డ్రంక్ అండ్ డ్రైవ్ విషయంలో కఠినంగా వ్యవహరించాలని మైనర్ పిల్లల కు తల్లిదండ్రులు వాహనాలు ఇస్తే మాత్రం వారిపై కేసులు బుక్ చేయాలని ఈ విషయంలో కఠినంగా ఉండాలని కోరారు. తద్వారా మైనర్ పిల్లలను రక్షించడం అవుతుంది మరియు కొంతమంది స్కూల్ వాహనాలు నడిపే డ్రైవర్లు ఉదయం పూటనే తాగుతున్నారు వారిపై కఠినంగా శిక్షించాలని స్కూల్ పిల్లల్ని కాపాడాల్సిన బాధ్యత ఉన్నతాధికారులపై ఉన్నదని సుదర్శన్ పేర్కొన్నారు. శ్యామ్ బోటు శ్రీనివాస్ గోపాల్ మదన్ రాజు తదితరులు పాల్గొన్నారు అధికారులకు శాలువాతో సత్కరించడం జరిగింది

# శ్రీపతి పండితారాధ్య కోటేశ్వర ప్రసాద్ రాజేశ్వరి దంపతులకు ఉత్తమ ఆధ్యాత్మిక ధార్మిక సేవా పురస్కారము



బాసర జూలై 23 (ప్రజాబలం న్యూస్ )బీ: శ్రీ వాగ్దేవి సంస్కృత భారతి ఆధ్వర్యంలో బాసర క్షేత్రంలో శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయ సమీపములో శివయోగి నిర్మల అంబయ్య సిద్ధాంతి సిద్ధాశ్రమము( కోటి పార్థివలింగ స్తూప సహిత ద్వాదశ జ్యోతిర్లింగ మందిరము ) మాసో త్సవం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమములు, అధ్యాత్మిక ధార్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు వైభవం గా జరిగినవి. ముందుగా దీపారాధన,కలశస్థాపన, పుణ్యాహవచనము ,లక్ష్మీ గణపతి, వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య, కోటి పార్థివ లింగ సహిత ద్వాదశ జ్యోతిర్లింగములకు మహా రుద్రాభిషేకము , కుంకుమార్చన ,గణపతి, నవగ్రహ ,రుద్ర ,సరస్వతి హెూమములు, భూదాన సంకల్ప పూజ, మరియు అన్నదానము ఘనంగా జరిగింది.సాంస్కృతిక కార్య కార్యక్రమంలో భాగంగా శివ పూజధురం ధరలు, శ్రీ శైవ మహా పీఠం జంట నగర శాఖ కార్యదర్శి శ్రీపతి పండితారాధ్య కోటేశ్వర ప్రసాద్ రాజేశ్వరి దంపతులకు ఉత్తమ ఆధ్యాత్మిక ధార్మిక సేవా పురస్కారము ఆశ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు నిర్మల సంధ్యా అంబికానాధర్మ దంపతులు అందజేశారు. నిజామాబాద్ వాస్తవ్యులు శివం డాన్స్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు నాట్యాచార్యులు శ్రీ గుజరాతి స్వాతి శిష్యులు చక్కని నృత్యాభినయంతో కళా ప్రియులను కట్టి పాడేశారు.పదాలకు అనుగుణంగా అడుగులు వేస్తూ భావాలకు అద్దం పట్టేలా అభినయిస్తూ ప్రదర్శించిన నృత్యాంశములు అందరిని ఆకట్టుకున్నాయి.. ఉత్తమ ఆధ్యాత్మిక ధార్మిక సేవ పురస్కార గ్రహీతలు శ్రీపతి పండితారాధ్యుల కోటేశ్వర ప్రసాద్ సభలో మాట్లాడుతూ బాసర సరస్వతి క్షేత్రము లో ఈ పురస్కారం అందుకోవడము ఆనందము గా మరియు గర్వము గా ఉన్నదని మరియు ద్వాదశ జ్యోతిర్లింగ మందిరము లో వ్యయ ప్రయాసలకు ఓర్చి ప్రతి నెల మాసోత్సవము సందర్భముగా ప్రత్యేక పూజ కార్యక్రమములు, సంగీత, సాహిత్య,నృత్య, ధార్మిక , ఆధ్యా త్మిక కార్యక్రమాలు నిర్వహించడం చాలా గొప్ప విషయమని మరియు ఆశ్రమ అభివృద్ధికి మేమంతా సహకరిస్తామని అన్నారు. మరియు శివయోగి నిర్మల అంబయ్య సిద్ధాంతి ని కొనియాడినారు. గంప సదానందం భూలక్ష్మి, కొల్లూరి శ్రీనివాస్ మమత,డా, సాయిరాం డా ,అమూల్య దంపతులు, మంచిర్యాల శ్రీ విశ్వనాథ దేవాలయ అభ్యర్థి కమిటీ సభ్యులు శ్రీపురం శ్రీనివాస్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# 24 న శ్రీ మాందేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపన



యాదగిరిగుట్ట జూలై 23 (ప్రజాబలం న్యూ స్)బీ: జీవుడు ముఖ్యంగా మానవుడు తన దైనందిన జీవితంలో చేసే కర్మ ఫలాలను బట్టి శ్రీ శనీశ్వరుడు అనుగ్రహిస్తాడు...పుణ్యాలు చేస్తూ.. సేవమార్గంలో పయనిస్తూ ..దానాలు చేస్తూ.. సత్యమార్గంలో అహింసాయుతంగా ముందుకు సాగిపోయే వారికి ఆ శనీశ్వరుడు అనుగ్రహిస్తాడని ...సకల శుభాలు కలిగిస్తాడని అంటారు. అందుకే శనీశ్వరుని పూజలు చేయడం చూస్తున్నాము. ఆ శని దేవుని కుమారుడైన శ్రీ మాందేశ్వర స్వామి ని పూజిస్తే సకల దోషాలు పోతాయని, కోరిన కోర్కెలు నెరవేరుతాయని, జీవితం సకల సౌభాగ్యాలతో తులతూగుతుందని పెద్దలు చెబుతున్నారు. పుణ్యక్షేత్ర పట్టణమైన యాదగిరిగుట్టకు అతి సమీపంలో, మల్లాపురం మార్గంలో, సైదాపురం గ్రామ పరిధిలోని శ్రీ బోదా నందగిరి స్వామి ఆశ్రమం ఒక గొప్ప ఆధ్యాత్మిక సేవా కేంద్రంగా రూపు దాల్చింది. ఒకవైపు గో సేవ.. మరోవైపు వృద్ధాశ్రమం.. అలాగే శ్రీశ్రీ శ్రీ కాలభైరవ శక్తి పీఠం ఆలయం ఇందులోనే ఉన్నాయి. తాజాగా శనీశ్వరుని కుమారుడైన శ్రీ మాందేశ్వర స్వామి విగ్రహ స్థాపనకు ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ బోధానందగిరి స్వామి ఈ బృహత్తర కార్యక్రమానికి ఉపక్రమించారు. గత శుక్రవారం శ్రీ మందేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపనకు భూమి పూజ నిర్వహించారు . ఈనెల 24వ తేదీ గురువారం అమావాస్య రోజున ఉదయం 9 గంటలనుంచి 9.40 గంటల మధ్య శ్రీ మాందేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపన గులిక కాలంలో జరుపుతున్నారు. సాంప్రదాయబద్ధంగా.. శాస్త్రోక్తంగా ...మంగళ వాయిద్యాలు మ్రోగుతుండగా...సంబంధిత మంత్రాలాపన మధ్య జరిగే అత్యంత శుభదాయకమైన ఈ లింగరూప విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ఆశ్రమ అభిమానులు ,భక్తులు హాజరుకావాలని ఆశ్రమ నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

# ఐదు గ్రామాలకు త్వరలో నక్షా మ్యాప్‌లు ఖరారు

## ఆ గ్రామాల్లో సర్వేమ్యాప్, భూధార్ అమలుకు యోచన

## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్ :- దశాబ్దాలుగా రాష్ట్రంలో నక్షా లేని 413 గ్రామాలకు గాను ఐదు గ్రామాలలో ప్రయోగాత్మకంగా చేపట్టిన రీసర్వేను విజయవంతంగా పూర్తిచేశామని వీలైనంత త్వరితగతిన ఆ ఐదు గ్రామాల్లో సర్వే బౌండరీస్ యాక్ట్ ప్రకారం నక్షా మ్యాప్ నకు తుదిరూపునిస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు.

బుధవారం నాడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయంలోని తన కార్యాలయంలో రీసర్వేపై ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి శేషాద్రి, రెవెన్యూ శాఖ కార్యదర్శి వి. లోకేష్ కుమార్, సర్వే ల్యాండ్‌సెటిల్ మెంట్ కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి సమీక్షించారు.

ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ నిజాం కాలం నుంచి 413 గ్రామాలకు నక్షాలు లేవని గత ప్రభుత్వం పది సంవత్సరాలలో ఈ గ్రామాలను గాలికి వదిలేసిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం దీనికి పరిష్కారం చూపాలన్న లక్ష్యంతో ప్రయోగాత్మకంగా మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండలం సలార్ నగర్, జగిత్యాల్ జిల్లా భీర్పూర్ మండలం కొమ్మనాపల్లి ( కొత్తది) , ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం ములుగుమడ, ములుగు జిల్లా వెంకటాపురం మండలం నూగురు, సంగారెడ్డి జిల్లా వట్ పల్లి మండలం షాహిద్ నగర్ గ్రామాల్లో డ్రోన్ / ఏరియల్ మరియు ప్యూర్ గ్రౌండ్ ట్రూతింగ్ రోవర్ పద్దతుల్లో సర్వే నిర్వహించామని తెలిపారు.

నిబంధనల ప్రకారం భూ యజమానులకు నోటీసుల జారీ చేయడం, గ్రామ సభలు నిర్వహించి యజమానుల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకొని ప్రతి ఒక్కరి భూములకు సర్వే హద్దులను ఖరారు చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు.

ఈ ఐదు గ్రామాల్లో ఎదురైన అనుభవాలను దృష్టిలోపెట్టుకొని మిగిలిన గ్రామాల్లో కూడా రీసర్వే నిర్వహించడానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజల మనోభావాలు, ఆలోచనలకు అనుగుణంగా వారు సంతృప్తి చెందేవిధంగా నక్షా మ్యాప్ ఉండాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం ఏం చేసినా అంతిమంగా సామాన్య ప్రజలు, రైతుల సంతోషమే ప్రధానమన్నారు.

భూములు అమ్మకం, కొనుగోలు సందర్భంలో హద్దులతో కూడిన సర్వే మ్యాప్ ను ఖచ్చితంగా జత పరచాలని అలాగే దేశంలో ప్రతి పౌరుడికి ఆధార్ నెంబర్ ఎలా ఉంటుందో భూములకు కూడా భూదార్ నెంబర్ కేటాయించాలని భూభారతి చట్టంలో స్పష్టం చేయడం జరిగిందని ఈ ఐదు గ్రామాలలో ఈ రెండు అంశాలను అమలు చేయాలన్న ఆలోచన చేస్తున్నామన్నారు

. ఈ ఐదు గ్రామాలలో ఐదు గుంటలకు పైగా ఉన్నభూములకు కొత్తగా సర్వేనెంబర్లు ఇవ్వాలని, అలాగే రెవెన్యూ, ఫారెస్ట్, దేవాదాయ, వక్ఫ్ భూములు ఉంటే వాటి వివరాలను కూడా రికార్డులలో నమోదు చేయాలని అధికారులకు సూచించారు.

ఈ సమావేశంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, సర్వే ల్యాండ్ సెటిల్‌మెంట్ జాయింట్ డైరెక్టర్ ప్రసన్న లక్ష్మి, ఐదు గ్రామాలకు చెందిన ఆర్డీవోలు, తహశీల్దార్లు, సర్వే ల్యాండ్ సెటిల్‌మెంట్ అసిస్టెంట్ డైరెక్టర్లు, సర్వే నిర్వహించిన ఏజన్సీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్,బిజెపి పార్టీలకు బిసి వ్యతిరేక డిఎన్ఏ ఉంది

## ఫిషర్మెన్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్...



నాంపల్లి ప్రజాబలం ప్రతినిధి: జూలై 23 (ప్రజాబలం న్యూస్ )బీబిఆర్ఎస్,బిజెపి పార్టీలకు బిసి వ్యతిరేక డిఎన్ఏ ఉందని,బిఆర్ఎస్,బీజేపీ పార్టీని తెలంగాణ సమాజం 100 అడుగుల లోతు గోతిలో పూడ్చిపెట్టబోతుందని ఫిషర్మెన్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ అన్నారు.బుదవారం గాంధీ భవన్ లో మీడియా సమావేశం లకో మాట్లాడుతూ రామచందర్ రావు ఈవిధంగా రాష్ట్ర అధ్యక్షుడు అయిండో అర్థం కావట్లేదు దొడ్డి దారిలో అధ్యక్షుడు అయిన రామచందర్ రావు బిసిల ను కించపరిచే విధంగా అడ్డ దిడ్డంగా మాట్లాడుతుండుతుంటే బిసి నాయకులు బండి సంజయ్, పాయల శంకర్ ,నిజామాబాద్, ఎంపీ అరవింద్,లక్ష్మణ్ ,ఈటెల రాజేందర్ ఎందుకు కామ్ గా ఉన్నారని ప్రశ్నించారు.బీసీలను కించపరిచిన రామచందర్ రావును బీజేపీ లోని బిసి నాయకులు గల్లా పట్టుకొని నిలదీయాలన్నారు. బీజేపీ బిసిల వ్యతిరేక పార్టీ అని అర్థం అయిపోయింది లోకల్ బాడీ ఎన్నికల్లో బీజేపీ పార్టీని బీసీలు బాయ్ కాట్ చేయబోతున్నారుబిసిల రిజర్వేషన్ల పై బిఆర్ఎస్,బీజేపీ నాయకులు వంకర టింకర గా మాట్లాడితే మిమ్ముల్ని బీసీలు తెలంగాణ లో తిరగనియ్యమని మెట్టు సాయికుమార్ హెచ్చరించారు.

# హైదరాబాద్ లో భారీ వర్షం...

హైదరాబాద్, జూలై 27 బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ప్రభావంతో హైదరాబాద్ తో పాటు తెలంగాణలోని పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయి. ఉపరితల ఆవర్తనం గురువారం నాటికి అల్పపీడనంగా మారే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఉపరితల ఆవర్తనం ప్రభావంతో నిన్న రాత్రి నుంచి తెలంగాణలోని పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షం కురుస్తోంది. హైదరాబాద్‌లో బుధవారం తెల్లవారుజాము నుంచి నగరంలోని పలు ప్రాంతాల్లో వర్షం కురుస్తోంది. పంజాగుట్ట, ఖైరతాబాద్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, లక్డీకపూల్, సికింద్రాబాద్, మదాపూర్, కొండాపూర్, మెహిదీపట్నం సహా పలు ప్రాంతాల్లో ఎడలెరిపి లేని మోస్తరు వర్షం కురుస్తోంది. వర్షపు నీరు నిలిచిపోవడంతో పలు ఏరియాలలో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. హైదరాబాద్‌లో మరో మూడు గంటలపాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలంగాణ వెదర్ మ్యాన్ తెలిపారు. ఇంటి నుంచి బయటకు వెళ్లేవారు వెంట గొడుగు తీసుకెళ్లాలని, లేకపోతే రెయిన్ కోట్ ధరించాలని సూచించారు. అతి భారీ వర్షాలు లేకున్నా ఎడతెరిపి లేకుండా వర్షం పడుతుందని అంచనా వేశారు. లోతట్టు ప్రాంతాల నుండి తక్షణమే ఖాళీ చేయాలని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

తెలంగాణలో ఆ జిల్లాల్లో వర్షాలు

బుధవారం ఉదయం రెండు గంటలపాటు కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, జగిత్యాల, ములుగు, హన్మకొండ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేశారు. కామారెడ్డి, సిరిసిల్ల, సిద్దిపేట, మెదక్, జనగాం జిల్లా?ల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురవనున్నాయి. ఆదిలాబాద్, మంచిర్యాల, ఆసిఫాబాద్, భూపాలపల్లి, కొత్తగూడెం, ములుగు జిల్లాలకు వాతావరణ కేంద్రం ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.హైదరాబాద్, జనగాం, భద్రాద్రి కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి, కామారెడ్డి, కరీంనగర్, ఖమ్మం, వరంగల్, మహబూబాబాద్, మంచిర్యాలు, మేడ్చల్ మల్కాజిగిరి, ములుగు, నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి, నిజామాబాద్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాలలో తదుపరి 2-3 గంటల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురుస్తుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ సమయంలో గాలి వేగం గంటకు 40 కి.మీ కంటే తక్కువతో తేలికపాటి ఉరుములతో కూడిన వర్షాలు వచ్చే అవకాశం ఉందని అంచనా వేసింది..జగిత్యాల, మెదక్, సిద్దిపేట, హన్మకొండ జిల్లాలలో బుధవారం మోస్తరు వర్షం కురవనుండగా, గంటకు 41 - 61 కి.మీ.ల మధ్య గరిష్ట ఉపరితల గాలులు వీస్తాయని తెలిపింది.

లోతట్టు ప్రాంతాల వారు అప్రమత్తంగా ఉండాలి .నిలిచి ఉన్న నీళ్లు ఉన్నచోట జాగ్రత్తగా ఉండాలని, అన్ని జిల్లాల్లో అధికారులు ప్రజలకు సూచనలు చేస్తున్నారు.

# భారీగా నృసింహుని హుండీ ఆదాయం

## రూ.2,45,48,023 కోట్ల నగదుతో పాటు ,బంగారం,వెండి,విదేశీ కరెన్సీ



యాదగిరిగుట్ట, జూలై 23 (ప్రజాబలం న్యూ స్)బీ: తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి 41 రోజుల హుండీలను బుధవారం లెక్కించారు . 38 గ్రాముల మిశ్రమ బంగారం, రెండు కిలోల 8 00గ్రాముల మిశ్రమ వెండి తో పాటు ? 2,45,48,023 ( రెండు కోట్ల నలభై ఐదు లక్షల నలభై ఎనిమిది వేల ఇరవై మూడు రూపాయలు) నగదు ఆదాయం హుండీల ద్వారా సమకూరినట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎస్. వెంకట్రావు ఒక ప్రకటనలో తెలిపారు. విదేశీ కరెన్సీ కూడా సమకూరినట్లు ఆయన వివరించారు

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని అధిరోహించాలి

## మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు మను చౌదరి




**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జూలై 23:** విద్యార్థులు లక్ష్యాన్ని ఏర్పరచుకొని గమ్యం వైపు చూడాలి కాని మార్గంలోని కష్టాలకు భయ పడకూడదని, కష్టపడితే సాధించలేనిది ఏమి లేదని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు మను చౌదరి విద్యార్థులకు భోధించారు.

బుధవారం మల్కాజిగిరి మండలంలోని ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కాలేజిని జిల్లా అదనపు కలెక్టరురాధిక గుప్తాతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ కాలేజీకి అవసరమైన మౌళిక వసతుల గురించి , కాలేజీలో మొత్తం ఎంత మంది విద్యార్థులు ఉన్నారని కాలేజీ ప్రిన్సిపల్ ను అడిగి తెలుసుకున్నారు. కాలేజీకి ఏమి కావాలని అడుగగా అదనపు తరగతి గదులు, వాష్ రూమ్స్, ఫర్నిచరు, కంప్యూటర్లు, ల్యాబ్ అవసరమని ప్రన్సిపల్ తెలుపగా,వీటన్నింటికి అవసరమైన ఎస్టిమేషన్స్ వేసి నివేదికలు పంపాలని కలెక్టరు సూచించారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటిస్తూ ప్రిన్సిపల్ అడిగినవి కాకుండా ఇంకేమైన మీకు సమస్యలు ఉన్నాయా అని విద్యార్థులను కలెక్టరు అడిగారు. విద్యార్థులు సమాధానమిస్తూ స్పోర్ట్స్, క్యాంటీన్,రవాణా సౌకర్యం కావాలన్నారు. విద్యార్థులకు అవసరమైనవి సమకూరుస్తామని కలెక్టరు హామీ ఇచ్చారు.

# స్లమ్స్ ల నుంచి సురక్షిత గృహాలకు

## జిల్లా కలెక్టరు మను చౌదరి




**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జూలై 23:**జిల్లాలో ని తమ తమ మండల ప్రాంతాలలో ప్రభుత్వ స్థలాలలోని స్లమ్స్ ఏరియాలను గుర్తించి అక్కడ చిన్న చిన్న ఇళ్లలో ఉండే వారిని గుర్తించి ప్రభుత్వప జి ప్లస్ 3,4 అంతస్తులలో పక్కా ఇళ్లు నిర్మించి ఇచ్చేందుకు వారిని ఒప్పించేందుకు తహాసీల్దార్లు చొరవ తీసుకోవాలని జిల్లా కలెక్టరు మను చౌదరి తహాసీల్దార్లను ఆదేశించారు.

బుధవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ విసి హాల్ లో జిల్లా అదనపు కలెక్టర్లు రాధికగుప్తా, విజయేందర్ రెడ్డిలతో జిల్లా కలెక్టరు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ ఆక్రమణకు గురైన ప్రభుత్వ స్థలాలను కాపాడాల, భూదాన్ ల్యాండ్ లను గుర్తించి లిస్టు పంపాలని తహాసీల్దార్లకు, మున్సిపల్ కమీషనర్లకు సూచించారు. స్లమ్స్ ను అభివృద్ధి చేయాలని అక్కడ అవసరమైన కనీస వసతులను ఏర్పాటు చేయాలని కలెక్టరు ఆదేశించారు. ఇంతకు ముందు ప్రభుత్వం ఇచ్చిన ఇళ్లలో కేటాయించిన లబ్దిదారులే ఉంటున్నారా, లబ్దిదారులు కాకుండా వేరే వాళ్లు ఉంటున్నారా, కేటాయించిన ఇళ్లను అద్దెకు ఇచ్చినారా అనే అంశాలను గుర్తించి నివేదిక అందించాలని, అవసరమైన చోట నోటీసులు జారీ చేయాలని కలెక్టరు ఆదేశించారు. సంబంధిత శాఖల అధికారులతో కలిసి ఒక బృందంగా ఏర్పడి క్షేత్రస్థాయిలో పర్యటించి నివేదికలు పంపాలన్నారు. భూభారతి లో భాగం రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తుల పై సమీక్షి నిర్వహించి ఎన్ని దరఖాస్తులు పెండింగ్ ఉన్నాయి, వాటి తగు చర్యలు తీసుకోవాలని, అవసరవైన వారికి నోటీసులు జారీ చేయాలని కలెక్టరు ఆదేశించారు. వర్షాకాలంలో తీసుకోవలసిన చర్యల పై కలెక్టరు మాట్లాడుతూ ఎక్కడ వర్షపు నీళ్లు నిలువ ఉండకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. వర్షపు నీరు నిలువ ఉండే స్థలాలను గుర్తించి నిరంతరం మానిటర్ చేయాలన్నారు. సంబంధిత మెడికల్ ఆఫీసర్లతో సమన్వయం చేసుకుంటూ ఇంటింటికి వెళ్లి ఫీవర్ సర్వే నిర్వహించేలా చూడాలన్నారు. ఆర్బిఎస్కె బృందాలు హాస్టల్స్ ఇనిస్టిట్యూట్స్, స్కూలు వెళుతున్నారా అని తెలుసుకోవాలన్నారు. రేషన్ కార్డులు ఎక్కువ సంఖ్యలో పెండింగ్ లో ఉన్న చోట డిఎస్ఓ తో సమన్వయం చేసుకుంటూ అవసరమైతే అదనపు లాగిన్ ఐడిలు తీసుకొని పెండింగ్ ను క్లియర్ చేయాలన్నారు. కొత్త మున్సిపాలిటీలలో ప్రజల అవసరాల నిమిత్తం ఏమైన ప్రతిపాదనలు ఉంటే తనకు నివేదికలు పంపాలననారు. నీర్ణీత ప్రొఫార్మాలలో కోర్టు కేసులకు సంబంధించిన వివరాలను పొందుపస్తూ లిస్టులను తనకు పంపాలన్నారు. భారీ వర్షాల సందర్భంగా స్కూల్స్, గ్రామ పంచాయతీలు, కాలేజీలు, మండల భవనాలను పునరావాస కేంద్రాలుగా ఏర్పాటు చేసుకొని శిథిలావస్థలో ఉన్న ఇళ్లను, నిర్మాణాలను ముందుగా గుర్తించి అక్కడ ప్రాణ నష్టం జరుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలో మిడ్ డే మీల్స్, వంట సామాగ్రిని తరచుగా పరిశీలించాలని, విద్యార్థులకు ఏలాంటి అసౌకర్యం కలుగకుండా చూడాలని, ఏలాంటి సమస్యలు ఎదురవకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

# కలికోట సూరమ్మ చెరువు ప్రాజెక్టులో మరో ముందడుగు.

**కుడి, ఎడమ కాలువల భూ సేకరణకు 10 కోట్ల నిధులు మంజూరు చేసిన ప్రభుత్వం.**

**కుడి, ఎడమ కాలువ నిర్మాణానికి మార్గం సుగమం.**

**పిసిసి హోదాలో హామీ, ముఖ్యమంత్రి హోదాలో నిధుల మంజూరు.**

**ప్రభుత్వ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కృషితో పది కోట్ల నిధుల విడుదల.**



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, రుద్రంగి, ( ప్రజాబలం ),** కలికోట సూరమ్మ చెరువు ప్రాజెక్టులో మరో ముందడుగు పడింది. కలికోట సూరమ్మ చెరువు కుడి, ఎడమ కాలువల నిర్మాణ భూసేకరణ కోసం ప్రభుత్వం 10 కోట్ల నిధులను మంజూరు చేసి జిల్లా కలెక్టర్ ఖాతాలో రాష్ట్ర ప్రభుత్వం డబ్బులను జమ చేయడం జరిగింది. గతంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కలికోట సూరమ్మ చెరువు ప్రాజెక్టు నిర్మాణం చేయవలసిందిగా అనేక ఆందోళనలు చేసిన విషయం ఈ ప్రాంత ప్రజలకు విధితమే. నేడు ఎమ్మెల్యేగా గెలిచాక సూరమ్మ చెరువు ప్రాజెక్టు పనులు శరవేగంగా పూర్తి చేయడం లక్ష్యంగా ముందుకు పోతున్నారు. గతంలో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిసిసి చీఫ్ హోదాలో ప్రాజెక్టు సందర్శించి అధికారంలోకి రాగానే ప్రాజెక్టును పూర్తి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ప్రస్తుతం నీటిపారుదల శాఖ మంత్రి గతంలో రుద్రంగి పర్యటనకు విచ్చేసిన సందర్భంగా ప్రాజెక్టును సందర్శించి ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన నిధులను మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీకి అనుగుణంగా నేడు భూసేకరణకు 10 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగింది. 10 కోట్లతో కుడి, ఎడమ కాలువ నిర్మాణానికి భూసేకరణ చేయడం వల్ల ప్రాజెక్టు నిర్మాణం శరవేగంగా కొనసాగడంతో పాటు కుడి, ఎడమ కాలువల నిర్మాణం త్వరలోనే పూర్తవుతుంది అని ఈ ప్రాంత రైతులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# విజయవంతమైన జాబ్ మేళా

## క్రమశిక్షణ,నైపుణ్యత ఉంటే ఉద్యోగం పొందటం సులువు వేల్పుల విజేత




**ఖమ్మం ప్రతినిధి జులై 23 (ప్రజాబలం)** ఖమ్మం జిల్లా ఏదలాపురం మున్సిపాలిటీ పరిధిలో గల దరిపల్లి అనంతరములు ఇంజనీరింగ్ కళాశాల వేదికగా సమర్థనం ట్రస్టు ఆధ్వర్యంలో జరిగిన మెగా జాబ్ మేళా విజయవంతమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి ఖమ్మం జిల్లా మహిళా ప్రాంగణం అధికారి వేల్పుల విజేత పాల్గొని ప్రసంగించారు. ముందుగా జ్యోతి ప్రజ్వల చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విజేత మాట్లాడుతూ క్రమశిక్షణ నైపుణ్యత కలిగి ఉంటే ఉద్యోగంలో రాణించవచ్చని ఈ జాబ్ మేళాలో ఎక్కువగా మహిళలు హాజరు కావడం సంతోషాన్ని కలిగిస్తుందని అన్నారు. ఈ రోజుల్లో ఉపాధిని




పొందేందుకు చాలా శిక్షణ మార్గాలు ఉన్నాయని తద్వారా నైపుణ్యత పెంచుకొని ఉపాధి పొందేందుకు కృషి చేయాలని అన్నారు. క్రమశిక్షణ పట్టుదల ఉంటే ప్రైవేట్ రంగంలో సైతం ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని అన్నారు. ప్రతి ఒక్కరు తమ ప్రతిభతో ఉద్యోగం పొందాలని ఆకాంక్షించారు. జాబ్ మేళా నిర్వాహకులను అభినందించారు. 30 కంపెనీ లు పాల్గొన్న ఈ జాబ్ మేళా నందు 250 పైగా అభ్యర్థులు హాజరయ్యారుఈ కార్యక్రమంలో సమర్థనం రిపోర్టింగ్ ఆఫీసర్ సెంథిల్ తెలంగాణ రాష్ట్ర కో ఆర్డినేటర్ నలుపు శ్రావణ్ కుమార్ దరిపల్లి అనంతరములు ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ దరిపల్లి కిరణ్, కోడిరెక్క ఉమా శంకర్ మరియు వివిధ కంపెనీల హెచ్.ఆర్ లు పాల్గొన్నారు

# మల్దీవుల పర్యటనలో మోడీ



న్యూఢిల్లీ, జూలై 23 ఒకప్పుడు అధికారంలోకి రావడానికి ఆ దేశ అధ్యక్షుడు నోటికి పని చెప్పారు.. ఇండియా అవుట్ అంటూ.. అహంకారంతో చెలరేగిపోయాడు.. దీంతో వాణిజ్యం దెబ్బతింది.. పర్యాటకం కకలా వికలం అయ్యింది.. ఒకప్పుడు పర్యాటక సంపదతో బతికి బట్టకట్టిన దేశం.. ప్లీజ్ భారతీయులారా.. మా దేశాన్ని సందర్శించండి.. ఇకపై అలా అనడం.. అంటూ ప్రాథేయపడింది.. అలా అన్న దేశం ఏదో ఇప్పుడు ఓ క్లారిటీ వచ్చి ఉంటుంది.. ఆ దేశం ఏదో కాదు మాల్దీవులు.. మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజు చేసిన వ్యాఖ్యలు రెండేళ్ల క్రితం దుమారం రేపాయి.. ఈ క్రమంలో కేంద్రంలోని మోదీ సర్కార్ అనుసరించిన తీరు.. మాల్దీవుల ఆర్థిక వ్యవస్థను దెబ్బకొట్టింది.. చివరకు మా దేశంలో పర్యటించండి అనేస్థాయికి మాల్దీవులు దిగజారేలా చేసింది.. దీనికి ప్రధాన కారణం.. ప్రధాని మోదీ అనుసరించిన విధానాలే..ఆ తర్వాత క్రమంగా చైనాతో దగ్గరగా ఉండే.. మాల్దీవుల దేశం భారత్ తో బంధాలను మరింత పెంచుకునేందుకు చర్యలు తీసుకుంటోంది.. ఈ క్రమంలో ఆ దేశ అధ్యక్షుడు భారత్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీతో భేటీ అయి.. పలు విషయాలపై క్లారిటీ ఇచ్చి మరి తమ దేశంలో పర్యటించాలని కోరారు.. దీంతో భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ మాల్దీవుల పర్యటిస్తుండటం ప్రాధాన్యత సంతరించుకుంది.. చైనా అనుకూలుడిగా కనిపించే మొహమ్మద్ ముయిజు 2023 నవంబర్‌లో పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత దెబ్బతిన్న ద్వైపాక్షిక సంబంధాలను పునరుద్ధరించే దిశగా అడుగులు వేయడం.. ఇదే సమయంలో ప్రధానమంత్రి మాల్దీవుల పర్యటించడం కీలకమైన అడుగుగా భావిస్తున్నారు.

నాలుగు రోజులపాటు యునైటెడ్ కింగ్‌డమ్, మాల్దీవుల్లో పర్యటించనున్నారు.. ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ప్రధాని మోదీ బ్రిటన్‌కి నాలుగోసారి, మాల్దీవులకు మూడోసారి వెళ్తున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముందు యుకె కి వేళ్తారు.. ఈ పర్యటనలో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై సంతకం చేయనున్నారు. అనంతరం అక్కడి నుంచి మాల్దీవులకు వెళతారు.. జూలై 25, 26 తేదీలలో జరిగే మాల్దీవుల పర్యటన ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తోంది..దౌత్య సంబంధాలు దెబ్బతిన్న తర్వాత మోదీ మాల్దీవుల్లో పర్యటించడం ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజు ఆహ్వానం మేరకు అక్కడికి వెళ్తున్నారు. జూలై 26న జరిగే మాల్దీవుల 60వ స్వాతంత్ర్య వార్షికోత్సవ వేడుకల్లో గౌరవ అతిథిగా పాల్గొంటారు. మాల్దీవుల స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు గౌరవ అతిథిగా, అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజు ఆతిథ్యం ఇస్తున్న తొలి విదేశీ ప్రభుత్వాధినేత మోదీ నిలవనున్నారు. 2023 చివరలో “ఇండియా అవుట్” ప్రచారం ద్వారా అధికారంలోకి వచ్చిన ముయిజు ఇప్పుడు స్వయంగా ప్రధాని మోదీతో భేటీ కానుండటం చర్చనీయాంశంగా మారింది. ఈ పర్యటనలో భాగంగా.. ప్రధాని మోదీ అక్కడి అధ్యక్షుడు ముయిజుతో సమావేశం నిర్వహించి మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను ప్రారంభించబోతున్నారు. మాల్దీవులకు భారత్ అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా ఉంది. రక్షణ, భద్రతా సహకార సహకారాన్ని కూడా కలిగి ఉంది.. ద్వైపాక్షిక వాణిజ్యం దాదాపు 500 మిలియన్ డాలర్లు.. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం, పెట్టుబడి ఒప్పందంపై రెండు దేశాలు చర్చిస్తాయి. పునరుత్పాదక ఇంధనం, మత్స్య సంపద సహా కొత్త సహకార రంగాలపై పని చేస్తున్నాయి ఇరు దేశాలు.. మాల్దీవుల రక్షణ సామర్థ్యాన్ని పెంపొందించుకోవడంలో మాల్దీవుల రక్షణ సిబ్బందికి శిక్షణ ఇవ్వడంలో భారత్ సాయమందిస్తోంది.“ఇండియా అవుట్” ప్రచారం ద్వారా అధికారంలోకి వచ్చిన ముయిజు కొన్ని విధానాల కారణంగా భారతదేశం-మాల్దీవులు సంబంధాలు మరింత దెబ్బతిన్నాయి.. ఈ క్రమంలో పలు మీడియా సంస్థలు మాల్దీవులతో సంబంధాలు తెగిపోయాయని.. ప్రచారం చేశాయి. కానీ.. మోదీ ప్రభుత్వం ద్వీప దేశానికి చురకలంటిస్తూనే.. దౌత్య సంబంధాలను తిరిగి ప్రారంభించేలా ప్రణాళికను రచించింది. ఆ ఆ “సంబంధాలను ప్రభావితం చేసే లేదా మళ్లీ ప్రయత్నించే సంఘటనలు ఎల్లప్పుడూ ఉంటాయి” అని భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ మంగళవారం మీడియా సమావేశంలో అంగీకరించారు. “కానీ అత్యున్నత స్థాయిలలో శ్రద్ధతో సహా, ఈ సంబంధానికి ఇచ్చిన శ్రద్ధకు ఇది నిదర్శనమని నేను భావిస్తున్నాను.. మేము దానిపై పని చేస్తూనే ఉన్నాము.. ఫలితం మీరు చూడటానికి ఉందని నేను భావిస్తున్నాను” అని ఆయన అన్నారు. భారతదేశం పొరుగు ప్రాంతం మొదటి విధానం మహాసాగర్ (ప్రాంతాలలో భద్రత, వృద్ధి కోసం పరస్పర సహకారం, సమగ్ర పురోగతి) దృక్పథంలో మాల్దీవులు “చాలా ముఖ్యమైన భాగస్వామి” అని మిస్రి అన్నారుమాల్దీవుల మధ్య నావికా విన్యాసాలు సహా బలమైన రక్షణ, భద్రతా సహకారం ఉన్నందున, భారతదేశం దాని రక్షణ సిబ్బందికి శిక్షణ ఇవ్వడం ద్వారా మాల్దీవులకు సహాయం చేస్తూనే ఉంది. “మాల్దీవులు సంక్షోభంలో ఉన్నప్పుడు భారతదేశం వారికి కీలకమైన దేశంగా ఉంది. “మాల్దీవులు సంక్షోభాలను ఎదుర్కొన్నప్పుడల్లా వారి అవసరాలకు మేము ఎల్లప్పుడూ ముందుగా స్పందిస్తాము? బలమైన రాజకీయ సంబంధం ఉంది? ఉన్నత స్థాయిలలో క్రమం తప్పకుండా సందర్శనల ద్వారా ఇది బలపడింది” అని మిస్రి అన్నారు. అక్టోబర్ 2024 పర్యటన సందర్భంగా సమగ్ర ఆర్థిక, భద్రతా భాగస్వామ్యం కోసం ఉమ్మడి దార్శనికతను ముయిజు స్వీకరించారు. అది సంబంధాలకు “మార్గదర్శక చట్రం”గా మారిందని అధికారులు తెలిపారు.

# డ్రోన్లు ఉపయోగించడం వల్ల అనేక లాభాలు

## ఏవో రాంప్రసాద్



ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి (జూలై 23 ప్రజాబలం) సంగారెడ్డి : ఆందోల్ నియోజకవర్గం టెక్మల్, మండల పరిధిలోని తంపూరు గ్రామంలో, వ్యవసాయంలో డ్రోన్ల వినియోగం మరియు నానో యూరియా పై, మండల వ్యవసాయ అధికారి, రాంప్రసాద్,అవగాహన కల్పించారు, అందులో భాగంగా రైతులు, పురుగుల మందును పిచికారీ చేయడానికి, డ్రోన్లను ఉపయోగించడం వల్ల, రసాయనాలు పంటలపై ఏకరీతిగా,ప్రయోగించబడతాయని, ఇది మంచి పంట దిగుబడికి దారితీస్తుందని, ఇది ఉపయోగించిన రసాయనాల మొత్తాన్ని, తగ్గించడంలో కూడా సహాయపడుతుందని, ఇది పర్యావరణానికి ప్రయోజనకరంగా ఉంటుందని, అదనంగా డ్రోన్లు తక్కువ వ్యవధిలో పెద్ద ప్రాంతాన్ని కవర్ చేయగలవు, తద్వారా మ్యానువల్ స్ప్రేయింగ్ కు, అవసరమైన శ్రమ మరియు సమయాన్ని తగ్గిస్తుంది, మరియు పంట నిర్వహణకు సంబంధించిన, మరిన్ని పనుల కోసం రూపొందించబడ్డాయి, హెర్బిసైడ్లు, క్రిమిసంహారకాలు, మరియు ఆకుల ఎరువుల వంటి మరియు వివిధ రకాలైన పదార్థాలను ఉపయోగించి, ఖచ్చితమైన స్ప్రేయింగ్ మరియు సీడింగ్ కోసం ఈ డ్రోన్లు ఇప్పుడు ఉపయోగిస్తున్నారని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు గ్రామ ప్రజలు రైతులు పాల్గొన్నారు.



# గ్రామ పాలన అధికారి పరీక్షను సజావుగా నిర్వహించాలి

## కలెక్టర్ సందీప్ కుమార్ ఝా గ్రామ పాలన అధికారి పరీక్షల నిర్వహణ పై సమావేశం నిర్వహించిన కలెక్టర్

రాజన్న సిరిసిల్ల జిల్లా, జూలై - 23 (ప్రజాబలం ప్రతినిధి)గ్రామ పాలన అధికారి పరీక్షలను సజావుగా నిర్వహించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. గ్రామ పాలన అధికారి పరీక్షల నిర్వహణ పై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సంబంధిత అధికారులతో కలెక్టర్ బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ, ఈ నెల 27వ తేదీన ఆదివారం ఉదయం 10:00 నుంచి మధ్యాహ్నం 1:00 వరకు జరిగే గ్రామ పాలన అధికారి పరీక్షలకు జిల్లాలో 39 మంది అభ్యర్థులు హాజరవుతారని, సిరిసిల్ల లోని గీతానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పరీక్ష కేంద్రం ఏర్పాటు చేశామని తెలిపారు. సిరిసిల్ల రెవెన్యూ డివిజన్ అధికారి నోడల్ అధికారిగా ఈ పరీక్షలు చేపడుతామని పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాలకు సెల్ ఫోన్%ఎ% చేతి గడియారాలు అనుమతి లేదని స్పష్టం చేశారు. పరీక్షల ముగిసిన తర్వాత అభ్యర్థుల జవాబు పత్రాలను సీజ్ చేసి ఎస్కార్ట్ తో కన్వీనర్ జేఎన్టీయూ హైదరాబాద్ కు పంపాలని కలెక్టర్ తెలిపారు.పరీక్ష కేంద్రంలో ప్రతి బెంచ్ కు ఒక అభ్యర్థి ఉండేలా చూడాలని అన్నారు. పరీక్ష కేంద్రాల గేటు ఉదయం 10 గంటలకు మూసివేయడం జరుగుతుందని, నిర్ణీత సమయం ముగిసిన తర్వాత అభ్యర్థులను లోనికి అనుమతించవద్దని ఆదేశించారు. పరీక్షా సమయంలో నిరంతరాయంగా విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, విద్యాలయం ఆవరణలో శానిటేషన్ పనులు చేపట్టాలని, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని కలెక్టర్ తెలిపారు.పరీక్ష కేంద్రాలలో ప్రతి అరగంటకు అభ్యర్థులకు సమయం తెలిసేందుకు మోగాలని, పరీక్ష కేంద్రాల పరిసరాల్లో జిరాక్స్ షాపులను మూసివేయాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ చంద్రయ్య, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, కలెక్టరేట్ ఏవో రామ్ రెడ్డి, జిల్లా ఆడిట్ అధికారి శ్రీనివాస్, ఎండీ సెస్ రాము సుబ్బారెడ్డి, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, జిల్లా వైద్యాధికారి రజిత, గీతానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ శారద, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# లోతట్టు ప్రాంతాలను సందర్శించిన మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్



హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి జూలై 23జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లి, పిట్టలవాడ, క్రిష్ణ కాలనీ, అంబేద్కర్ కాలనీ, హౌసింగ్ బోర్డు కాలనీ లోతట్టు ప్రాంతాలను బుధవారం మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ సందర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ సిడిఎంఏ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మే, జూన్ నెలలో డ్రైన్ లోని సిల్ట్ ను ముందుగానే తొలగించడం జరిగిందన్నారు. రానున్న మూడు రోజులు వర్షాలు అధికంగా ఉన్నందున మున్సిపల్ పరిధిలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మున్సిపల్ సిబ్బందిని మూడు టీంలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అత్యవసరమైన సమయంలో మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకువస్తే సత్వర చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, ఏఈ వికాస్, శానిటరీ ఇన్స్ పెక్టర్ మహేష్, ఈ ఈ శ్రీ కాంత్, మున్సిపల్ జవాన్లు, సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

# మధ్యతరగతికి సొంతింటి కల సాకారం తక్కువ ధరలో రెడీ టు ఆక్యుపై రాజీవ్ స్వగృహ ఫ్లాట్లు

## రాష్ట్ర ప్రభుత్వ గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి, రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి. గౌతమ్



ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జూలై 23: దిగువ మధ్యతరగతి, మధ్యతరగతి వర్గాలకు అందుబాటులో ఉండేందుకే, రాజీవ్ స్వగృహ ఫ్లాట్లను వేలం విధానంలో కాకుండా, నిర్ణీత ధర నిర్ధారించి విక్రయిస్తున్నామని, రాష్ట్ర ప్రభుత్వ గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి, రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ వి.పి. గౌతమ్ అన్నారు. లాభాపేక్ష లేకుండా, మార్కెట్ ధరలకంటే తక్కువలో అందరికీ అందుబాటులో ఉండే ధరల్లోనే ఈ ఫ్లాట్లను కేటాయిస్తున్నామని ఆయన అన్నారు. స్వగృహ కార్పొరేషన్ ఉన్నతాధికారులు సి.భాస్కర్ రెడ్డి, నరేందర్ రెడ్డి తదితరులతో కలిసి బుధవారం ఉదయం పోచారం, నాగోలు బండ్లగూడలోని రాజీవ్ స్వగృహ ఫ్లాట్ల సముదాయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పోచారం వద్ద మీడియా ప్రతినిధులతో ఆయన మాట్లాడారు. అల్మారాలు/ కబ్ బోర్డులు కూడా నిర్మితమైన రెడీ టు ఆక్యుపై గా ఉన్న ఈ ఫ్లాట్లను కొనుగోలు చేసేందుకు ప్రజలకు మంచి అవకాశమన్నారు. 13 నుంచి 16 లక్షల రూపాయల్లో సింగిల్ బెడ్ రూం, 19 నుండి 22 లక్షల్లో డబుల్ బెడ్ రూం ఫ్లాట్లు బహిరంగ మార్కెట్ లో ఎక్కడా లభించవన్నారు.



ఫ్లాట్ విస్తీర్ణం ఎంత ఉంటే అంతమేరకే ధరలు నిర్ధారించామని, అదే ప్రైవేటు సంస్థలైతే ఇందుకు అదనంగా మరో 20–30 శాతం అదనంగా విస్తీర్ణానికి ఖరీదు కడతారన్నారు. రాజీవ్ స్వగృహ లాభాపేక్షమైన సంస్థ కాదనీ, కనుకనే వాస్తవ విస్తీర్ణంలోని కట్టడపు విస్తీర్ణాన్ని మాత్రమే పేర్కొంటున్నామని మేనేజింగ్ డైరెక్టర్ వివరించారు. పోచారం సద్భావనా టౌన్ షిప్ లో ఇప్పటికే సుమారు వెయ్యికు పైగా కుటుంబాలు నివసిస్తున్నారని, సింగిల్ బెడ్ రూం 255 ఫ్లాట్లు, డబుల్ బెడ్ రూం ఫ్లాట్లు 340 ఫ్లాట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వీటిని కూడా లాటరీ విధానంలో కేటాయిస్తామన్నారు. గతంలో ఎవరికి ఏ ఫ్లాట్ కేటాయించలేదే దానిని లాటరీ ద్వారా నిర్ధారించేవారని, కానీ ఈసారి ఒకే దరఖాస్తుతో, కొనుగోలు దారులు తమకు నచ్చిన ఫ్లాట్లను ఎంపిక చేసుకునే అవకాశం ఇచ్చామని ఆయన పేర్కొన్నారు. అంతే కాకుండా ఈ ఫ్లాట్లను ప్రత్యేకంగా మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి వర్గాలను దృష్టిలో ఉంచుకునే నిర్మించినందున, వారి సౌలభ్యం కోసం, ప్రాజెక్టు టౌన్ షిప్ లోనే , ఆసక్తి ఉన్న వారికి బ్యాంకు లోన్లు ఇప్పేలా ఆయా బ్యాంకర్లతో సమన్వయం చేసుకుంటు వారి కౌంటర్లను కూడా ఏర్పాటు చేస్తున్నామని ఎండీ గౌతమ్ వివరించారు.

ఇవే కాకుండా, పోచారం ప్రాంతంలోనే వివిధ ఉద్యోగ సంఘాలు, కో ఆపరేటివ్ సొసైటీలు, ఇతరత్రా సంస్థలు ఏకమొత్తంగా కొనుగోలు చేసేలా రూఫ్ పూర్తి అయి, గోడల వరకు నిర్మితమైన టవర్లను కూడా విక్రయిస్తున్నామన్నారు. వీటిని కొనుగోలు చేయడానికి సుమారుగా 20 గ్రూపుల వరకు ముందుకు వచ్చాయని చెప్పారు. స్థానికంగా టౌన్ షిప్ నకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించే అంశంపై అధికారులతో మాట్లాడతానని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

అన్ని సదుపాయాలతో నిర్మితమైన ఉన్న పోచారం రాజీవ్ స్వగృహ టౌన్ షిప్ లో మార్కెట్ కంటే తక్కువగా అందుబాటులో ఉండే ధరలతో సొంత ఇంటి కలను సాకారం చేసుకునేలా ప్రభుత్వం కల్పిస్తున్న సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# మల్కాజ్గిరి ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆకస్మిక తనిఖీలు

## కలెక్టర్ మను చౌధరి సమగ్ర సమీక్ష



ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జూలై 23:మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ మిక్కిలినేని మను చౌధరి , అదనపు కలెక్టర్ రాధికా గుప్తా తో కలిసి, ఈరోజు ఏరియా హాస్పిటల్ మల్కాజ్గిరి మరియు ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి (జనరల్ హాస్పిటల్), కుత్బుల్లాపూర్ కు ఆకస్మికంగా సందర్శన చేశారు. ఈ సందర్శనలో కలెక్టర్ ఆసుపత్రులలోని జెరియాట్రిక్ వార్డు (వృద్ధుల చికిత్స విభాగం), జిల్లా కేన్సర్ సెంటర్, పెడియాట్రిక్ వార్డు (శిశువైద్య విభాగం), ఔట్ పేషెంట్ వార్డు తదితర విభాగాలను పరిశీలించారు. చిన్నారులకు అందుతున్న చికిత్సను సమీక్షించి, వారికి అందుతున్న వైద్య సదుపాయాలపై వివరంగా విచారణ చేశారు.

ఆపరేషన్ థియేటర్లను పరిశీలించిన కలెక్టర్, ఆసుపత్రిలో జరుగుతున్న ప్రసవాలు మరియు శస్త్రచికిత్సల (ఆపరేషన్ల) సంఖ్యపై వైద్యుల వద్ద నుండి వివరాలు సేకరించారు. ఫార్మసీలో ఉన్న మందుల నిల్వలు, వాటి సరఫరా మరియు ఈ-ఔషధి పోర్టల్ పనితీరు గురించి సమీక్షించారు. అలాగే ఏ బి హెచ్ ఎ కార్డుల పంపిణీ, ల్యాబ్ సదుపాయాల కింద తీసుకున్న శాంపిళ్ల వివరాలు, క్షయవ్యాధి రోగుల చికిత్సకు అందుబాటులో ఉన్న సదుపాయాలపై కూడా వివరంగా విచారణ చేశారు. ఈ సందర్భంగా, అవసరమైన మౌలిక వసతులపై కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అవసరమైన సదుపాయాలపై అధికారులు తక్షణమే నివేదిక రూపంలో ప్రతిపాదనలు తమ కార్యాలయానికి సమర్పించాలని ఆదేశించారు. అంతేకాక, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ స్పష్టంగా సూచించారు.



డాక్టర్ శోభారాణ్, డిప్యూటీ సివిల్ సర్జన్ మరియు జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారిణి (ఇన్‌ఛార్జ్)డాక్టర్ సునీత, జిల్లా ఆరోగ్య సేవల సమన్వయ అధికారిణి, ఏరియా హాస్పిటల్ మల్కాజ్గిరిడాక్టర్ సంగీత్, ఫైనాన్స్ ఆఫీసర్ మరియు జిల్లా ఆరోగ్య సేవల సమన్వయ అధికారి ఆర్ అండ్‌బీ శాఖ, తెలంగాణ రాష్ట్ర మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ శాఖ అధికారులుమండల రెవెన్యూ అధికారి ఇతర ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## బనకచర్ల పై బిఆర్ఎస్వీ జంగ్ సైరెన్....



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 23(ప్రజాబలం)** సంగారెడ్డి జిల్లా:సంగారెడ్డి/ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గోదావరి కృష్ణ నదుల అనుసంధానంతో బనకచర్లలో నిభందనలకు విరుద్దంగా చేపట్టిన ప్రాజెక్ట్ కు వ్యతిరేకంగా బిఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు బిఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న జంగ్ సైరెన్ కార్యక్రమాన్ని బుధవారం సదాశివపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అద్యక్షులు మరియు సంగారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆదేశాలతో బిఆర్ఎస్వీ నియోజకవర్గ అద్యక్షులు పెద్దగొల్ల శ్రీహరి ఆద్వర్యంలో చేపట్టడం జరిగినది,కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు బనకచర్ల ప్రాజెక్ట్ ద్వారా జరుగుతున్న నష్టాన్ని కరపత్రాలను పంపిణీ చేసి వివరంగా వివరించడం జరిగినది. కేంద్ర జలసంఘం ఆమోదం, సిడబ్ల్యుసి ఆమేదం,అపెక్స్ కమిటీల అమోదం లేకుండా వరద జలాలలో మన తెలంగాణకు రావలసిన వాట తేల్చకుండా ప్రాజెక్టు నిర్మాణం అక్రమం అని తెలపడం జరిగినది.దీనికి సంభందించి మాజీ నీటి పారుదల మంత్రి తన్నీరు హరీష్ రావు ఇచ్చిన ప్రెస్ మీట్ ను చూడాలని తెలిపినారు,అదేవిధంగా కళాశాల నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగినది,ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మన్సూర్,జిల్లా కో ఆర్డినేటర్ రాజేందర్,పట్టణ మండలాల అద్యక్ష కార్యదర్శులు రోషన్, పాండు నాయక్, అక్షయ్, నాసర్, నాయకులు అఖిల్, నవీన్, కార్తీక్, శశి, శివ,రాకేష్, తరుణ్, భాను తదితరులు పాల్గోన్నారు..

## బాబు జగ్జీవన్ రామ్ నూతన కమిటీ అధ్యక్షుడిగా అజ్జిగళ్ల నరసింహులు ఏకగ్రీవం



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి (జూలై 23 ప్రజాబలం)** సంగారెడ్డి జిల్ల: అందోల్ జోగిపేట మున్సిపల్ పట్టణంలో బాబు జగ్జీవన్ రామ్ నూతన కమిటీని, పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియంలో అధ్యక్షుని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, బాబు జగ్జీవన్ రామ్, కమిటీ అధ్యక్షులుగా అజ్జిగళ్ల నరసింహులు, నియమితులైన సందర్భంగా, ఆయన మాట్లాడుతూ, దళిత వర్గాలకు పేద ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, సేవా కార్యక్రమాలు చేస్తామని అన్నారు, మా లక్ష్యం బాబు జగ్జీవన్ రామ్, ఆశయాలను ప్రజలకు, అండగా ఉంటూ, సేవా కార్యక్రమాలు చేస్తూ, ప్రజల గుండెల్లో స్థిర స్థాయిగా మెలిగారని, ఆయన చేసిన సేవలను ఎప్పటికీ మర్చిపోలేము అని ఎల్లవేళలా ఆయన అడుగుజాడల్లో నడుస్తూ, ఇంకా అభివృద్ధి కార్యక్రమాలు చేయడానికి మా కమిటీ సభ్యులు కృషి చేస్తారని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు బుడ్డోల్ల భుజంగం రావు, దన్నారం నవీన్ కుమార్, ప్రధాన కార్యదర్శి జోగ్యాల రాజు,, కోశాధికారి, సావిడి రాజశేఖర్, కన్వీనర్ బుడ్డోల్ల లక్ష్మణ్, కో కన్వీనర్ కొక్కొండ జగదీశ్వర్, సలహాదారులు శ్రావణి మల్లేశం,తు తుడుం యాదయ్య, జోగ్యాల్ల లక్ష్మీనారాయణ, సభ్యులు అజ్జిగల్ల సిద్దు, రవికుమార్, జున్ను, రాజు ధన్నారం వీరేశం తదితరులు పాల్గొన్నారు....

## సింగూర్ ప్రాజెక్టును సందర్శించిన జిల్లా ఎస్పీ

**ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల దృష్ట్యా జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.**

**లోతట్టు ప్రాంతాలను, జలశయాలను చూడడానికి వెళ్లకూడదు.**

**అత్యవసర సమయంలో డైల్ 100 లేదా జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ 8712656739 నంబర్ ను సంప్రదించండి.**

**జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్.**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 23(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:** సింగూర్/గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల దృష్ట్యా సింగూర్ ప్రాజెక్టు కు వచ్చే ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో,ప్రస్తుత నీటి మట్టం వివరాలు, ప్రమాద కారణాల దృష్ట్యా భద్రత ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్.కుండపోతలా కురుస్తున్న వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,అత్యవసరమైతే తప్ప ఇళ్లలో నుండి బయటికి రాకూడదని అన్నారు,ప్రమాద కారణాల దృష్ట్యా ప్రజలెవ్వరూ లోతట్టు ప్రాంతాలను, జలాశయాలు చెరువులు, కుంటలను చూడడానికి వెళ్లకూడదని,జలాశయాలు నిండు కుండలా మారి ప్రమాదాలు జరగడానికి అవకాశం ఉంటుందన్నారు. అత్యవసర సమయంలో డైల్ 100 లేదా జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నంబర్ 8712656739 ను సంప్రదించవలసిందిగా సూచించారు,జిల్లా పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండాలని, చెరువులు కుంటలకు ఎవ్వరూ వెళ్ళకుండా ప్రమాద సూచిక బోర్డ్ లను ఏర్పాటు చేసే విధంగా చూడాలన్నారు. యస్.హెచ్.ఒ. లు ప్రత్యేకంగా తమ తమ ఏరియాలో ఉన్న చెరువులు కుంటలను సమర్శించి, ప్రమాద అంచున ఉన్న ఆనకట్టల సమాచారం అందించవలసిందిగా సూచించారు.

భారీ వర్షాల దృష్ట్యా పాటించవలసిన జాగ్రత్తలు:

అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయకూడదు,ప్రమాద కారణాల దృష్ట్యా చెరువులు, కుంటలను చూడటానికి వెళ్లారాదు,రైతులు పొలాలో విద్యుత్ మోటార్ల వద్ద జాగ్రత్తలు వహించాలి,విద్యుత్ స్తంభాలను గాని, వైర్లను కానీ చేతులతో తాకకకూడదు,నీరు నిలువ ఉన్న విద్యుత్ స్తంభాల దగ్గర నుండి వెళ్లారాదు వాగులు వంకలు బ్రిడ్జ్ లపై నుండి పొంగి, ప్రవహించే సమయంలో దాటాడానికి ప్రయత్నించరాదు. పాడైన పాత భవనాల కింద, శిథిలావస్థలో ఉన్న భవనాల ప్రక్కన నివాసం ఉండరాదు,ఈ సందర్శనలో ఎస్పీ వెంబడి ఇరిగేషన్ ఎఇ ,పుల్కల్ ఎస్ఐ విశ్వజన్ తదితరులు ఉన్నారు.

## యూఏఇకి రండి లోకేష్ కు ఇన్విటేషన్

విజయవాడ, జూలై 23డేటా విప్లవం ద్వారా అంతర్జాతీయ స్థాయిలో వస్తున్న అవకాశాలను అందిపుచ్చుకోవడంలో ఆంధ్రప్రదేశ్ ముందువరుసలో నిలుస్తుందని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. విజయవాడలోని నోవాటెల్ హోటల్‌లో ఎకనమిక్ డెవలప్‌మెంట్ బోర్డు ఆధ్వర్యంలో జరిగిన ఇన్వెస్టోపియా గ్లోబల్ ? ఆంధ్రప్రదేశ్ సదస్సులో ఆయన పాల్గొని, ఎఐ మరియు డేటా సెంటర్లపై జరిగిన చర్చలో మాట్లాడారు. మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, ఏఐ సాంకేతికత అభివృద్ధిలో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యుఎఈ)ని ఆదర్శంగా తీసుకుంటున్నామని, ప్రపంచంలోనే తొలిసారి ఏఐ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసిన దేశం యుఎఈ అని లోకేశ్ గుర్తు చేశారు. యుఏఈ సహకారంతో డిజిటల్ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్ 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## బాలనగర్ డివిజన్ దిల్ ఖుష్ నగర్ లో ప్రభుత్వ పాఠశాలను ప్రారంభించారు.. ఎమ్మెల్యే మాధవరం



**కూకట్పల్లి (ప్రజాబలం) జులై 23 :** కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డితో కలిసి బాల నగర్ డివిజన్ దిల్ ఖుష్ నగర్ లో ప్రభుత్వ పాఠశాలను ప్రారంభించారు. డివిజన్ దిల్ ఖుష్ నగర్ లో ప్రభుత్వ పాఠశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ కాలనీ వారి కోరిక మేరకు ఇక్కడున్న పిల్లలకి ఇబ్బంది కలక్కుండా ఈ ప్రాంతంలో స్కూలు ఏర్పాటు చేయడం జరిగిందని విద్యార్థులు కష్టపడి చదువుకుని తల్లిదండ్రులు ఆశయాలు నెరవేర్చాలని సూచించారు. తల్లితండ్రులు కూడా విద్యార్థులకు వారికున్న ఆసక్తిని గమనించి ఆయా పాఠ్యాంశాలలో నైపుణ్యం పెంచే విధంగా ప్రోత్సహించాలని చదువు, క్రీడలు ,సాంస్కృతిక అన్ని రంగాల్లో కూడా విద్యార్థులు ముందుండేలా ఉపాధ్యాయులు తల్లిదండ్రులు సహకరించాలని తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఎంఈఓ హరీష్ చంద్ర.. ప్రధానోపాధ్యాయులు ఎస్ అరుణ జ్యోతి.. ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ బిల్లు ఆమోదం కోసం కాంగ్రెస్ సర్కారు మడమ తిప్పని పోరాటం చేస్తుంది... సత్యం శ్రీరంగం



**కూకట్పల్లి (ప్రజాబలం) జులై 23 :** గాంధీభవన్ లో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో మాట్లాడుతున్న టీపీసీసీ అధికార ప్రతినిధి కాంగ్రెస్ పార్టీకి బిసిలపై నిబద్ధత లేదు అని బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు అంటుండు, బీఆర్ఎస్, బీజేపీ ఒకే తానూ ముక్కలు అని బిఆర్ఎస్ సపోర్ట్ తో గెలిచిన బీజేపీ ఎంపీలకు సిగ్గు ఉంటే బిసి బిల్లుకు సపోర్ట్ చేయండి, మోడీ తెలంగాణ పై విషం చిమ్ముతున్నారు సహరించట్లేదు అని, ఇప్పటికైన బీజేపీ నేతలు జిత్తులు మానండి, రాష్ట్ర అభివృద్ధి లో బాగస్వాములు కండి అని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలుచేసే నిర్ణయం తీసుకోవడం కాంగ్రెస్ పార్టీ గొప్పతనాన్ని చూపుతోందని,బీఆర్ఎస్ పార్టీ అడ్రస్ లేకుండా పోవడంతో పాటు కార్యకర్తలకు కూడా గమ్యం లేకుండా పోయిందని, పార్టీలో అధికారం కోసం లోపాయికారిగా పోరు కొనసాగుతోందని, ప్రజల సమస్యలపైన వారికి దృష్టి లేకుండా పోయిందని, పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రైతుల సంక్షేమానికి చేసిన పనులు ఏమిటో చెప్పాలని,బీసీలపై ప్రేమ ఉంటే బీసీ నేతను పార్టీ అధ్యక్షుడిగా నియమించాలని,ఇప్పటి పరిస్థితిని గమనిస్తున్న ప్రజలు రాబోయే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్తారని,కాంగ్రెస్ పార్టీ ఎన్నో కష్టాలను ఎదుర్కొని అధికారంలోకి వచ్చిందని, పార్టీలో వ్యక్తిగత కోపాలు, ఫిరాయింపులకు చోటు లేకూడదని ఇతర పార్టీలు మనలో ఐక్యతను దెబ్బతీయాలనే ప్రయత్నిస్తున్నాయని, కార్యకర్తలు అపోహలకు లోనుకాకుండా పార్టీ పట్ల నిబద్ధతతో ముందుకు సాగాలని తెలిపారు. కేటిఆర్ కల్లు తగిన కోతిలాగా మాట్లాడుతుండు కేటిఆర్ కు చెప్పుదెబ్బలు తప్పవు అని అన్నారు. సొంత చెల్లె కవితే కేటిఆర్ మాట వినట్లేదు ముఖ్యమంత్రి పై కేటిఆర్ భాషను సరిదిద్దుకోవాలి కవిత చేసిన లిక్కర్ దందా దేశంలో ఎవరు చేయలేదు అని అన్నారు. కేటిఆర్ ,హరీష్ రావు మాటలు చూస్తుంటే రంగులు మార్చే ఊసరవెల్లి లు కూడా సిగ్గు పడతాయి అన్నారు. రేవంత్ రెడ్డి ఫ్లైట్ మోడ్ లో ఉండు అని కవిత అంటుంది. అభివృద్ధి కోసం మడమ తిప్పని యోధుడు లాగ ఎన్ని సార్లు అయినా డిల్లికి పోతాడు, మీలాగా అవినీతి సొమ్ముతో కొనుక్కున్న సొంత ఫ్లైట్ లో డిల్లికి పోవట్లేదు కదా, కేటిఆర్ కు గర్వమే కాదు నోటి దూల,అహంకారం, బలుపు తో అధ:పాతాళానికి పోయిండు అని అన్నారు.కేసీఆర్ కుటుంబంలో నెలకొన్నఅంతర్గత కుమ్ములాట వల్ల రాష్ట్రంలో అశాంతి నెలకొంటున్నది అని, మొదట మీ కుటుంబ సమస్యలను పరిష్కరించుకోలేని మీరు రాష్ట్ర సమస్యలను ఏం పరిష్కరిస్తారు అని ఎద్దేవా చేసారు. బీఆర్ఎస్ హయాంలో రేవంత్ రెడ్డి, కోదండరెడ్డి, మందకృష్ణమాదిగ వంటి వారిని అరెస్టు చేసిన మీకు ఇవాళ కేసులు, అరెస్టులు అంటే ఎందుకు భయపడుతున్నారు. లక్షల కోట్లు దోచుకున్న దొంగలు మీరే బయట తిరుగుతుంటే తెలంగాణ సమాజం మిమ్మల్నెందుకు సహించాలి. మిడిమిడి జ్ఞానంతో కాళేశ్వరం కట్టారని ఇప్పుడు ఇరు రాష్ట్రాల మధ్య చిచ్చుపెట్టాలని చూస్తున్నారు. కాళేశ్వరం ఇంత గొప్ప ప్రాజెక్టు అని చెప్పుకున్న వారు ఇప్పుడు ఆ గొప్పతనం మాదే అని చెప్పుకోవడానికి ఒక్కరూ ముందుకు రావడం లేదు అని రాష్ట్ర ఆర్థిక వెసులుబాటు లేని కారణంగానే కొన్ని పథకాల అమలు ఆలస్యం అవుతోందని త్వరలోనే అన్ని పథకాలు అమలు అవుతాయి అని అన్నారు. తొమ్మిదేళ్లుగా మీరిచ్చిన హామీలు నెరవేర్చకుండా ఇవాళ కాంగ్రెస్ హామీలపై మాట్లాడితే నడువదు అని అన్నారు. బంగారు తెలంగాణ ఏమో గాని రాష్టాని అప్పుల అప్పులపాడు చేసిండు చింతమాడక చింటూ కాక రాష్ట్రాన్ని దివాలా తీసిండు 10 సంవత్సరాలలో ఏది చేసినా స్కాములు తప్ప అభివృద్ధికి నోచుకోలేదు తెలంగాణ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ ఇదేనా దోచుకోవడానికి దాచుకోవడానికా ప్రశ్నిస్తుంది తెలంగాణ ప్రజానీకం అని అన్నారు. బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించేలా రాహుల్ గాంధీ ఆలోచన చేస్తున్నారు. రేవంత్ రెడ్డి రాహుల్ గాంధీ ఆలోచనలతో నిబద్ధత తో కులగణన చేసిండు, బిసి బిల్లు కోసం సీఎం రేవంత్ మడమ తిప్పని మాట తిప్పని పోరాట యోధుడుగా పోరాటం చేస్తుండు, రేవంత్ రెడ్డి లీకు వీరుడు అని అంటున్నారు. రేవంత్ రెడ్డి లీకు వీరుడు కాదు పోరాట యోధుడు కేవలం 18 సంవత్సరాలలో ఒక జాతీయ పార్టీకి అధ్యక్షుడుగా, ముఖ్యమంత్రిగా అయిండు అని, రేవంత్ రెడ్డి యూత్ ఐకాన్ రేవంత్ రెడ్డిని చూసి యువత రాజకీయాల్లోకి రావాలని ఆసక్తి చూపిస్తున్నారు అన్నారు. ఇప్పుడు వచ్చింది ప్రజా ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం ఇది రేవంత్ అన్న అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఎన్నో ఇంకా ఎన్నో పథకాలతో ముందుకు సాగాలని కోరుకుంటున్నాం అని అన్నారు. బీసీ రిజర్వేషన్లను ఆడ్డుకునే వారి సంగతి బీసీ సంఘాల నాయకులే చూడాలి అని అన్నారు.

## తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంపత్ రావుకు సన్మానం



**రాజన్న సిరిసిల్ల జిల్లా జూలై-23 (ప్రజాబలం ప్రతినిధి)**తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గా సంపత్ రావు ఫిజికల్ డైరెక్టర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇల్లంతకుంట ఎన్నిక అయ్యారు ఈ సందర్భంగా తేదీ 23-7-2025 బుధవారం రోజున వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం తెలంగాణ (పేటా టీఎస్) , ప్రైవేట్ పెట్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సత్కారం చేయడం జరిగింది ఇందులో పేటా టీఎస్ అధ్యక్షులు అనిల్ గౌడ్ సెక్రెటరీ డేవిడ్సన్ ప్రైవేట్ పెట్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు మదన్ కార్యదర్శి బాలాజీ , పేటా టీఎస్ సభ్యులు , వ్యాయామ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు(పేటా టీఎస్) పాల్గొన్నారు.

## డ్రగ్స్ కు దూరంగా ఉండాలి.. లక్ష్యం వైపు పయనించాలి

### కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
### మాదక ద్రవ్యాల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించిన కలెక్టర్



**రాజన్న సిరిసిల్ల జిల్లా, జూలై - 23 (ప్రజాబలం ప్రతినిధి)**విద్యార్థులు, యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని.. లక్ష్యం వైపు పయనించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు.

మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై

బుధవారం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని నిర్వహించారు.

జిల్లా నార్కోటిక్ కంట్రోల్ సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న ఎన్ డీపీఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాదక ద్రవ్యాల నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి చేయాల్సిన విస్తృత ప్రచారం వంటి పలు అంశాలను సుదీర్ఘంగా చర్చించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. డ్రగ్స్, మాదకద్రవ్యాల నియంత్రణ కోసం జిల్లా నార్కోటిక్ సమావేశంలో పాల్గొనే ప్రతి శాఖ ప్రత్యేక కార్యచరణ రూపొందించుకొని అమలు చేయాలని సూచించారు.

జిల్లాలో ఉన్న కస్తూర్బా గాంధీ విద్యాలయాలు, ఇంటర్, డిగ్రీ కళాశాలలు, ఇంజనీరింగ్ ఇతర ఉన్నత విద్యా సంస్థల వద్ద డ్రగ్స్, మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై పోలీస్, ఎక్సైజ్ ఇతర శాఖల అధికారులు సమన్వయంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సిలింగ్ అందించేలా చర్యలు తీసుకోవాలని వైద్యారోగ్య శాఖ అధికారులకు సూచించారు.

ఆసుపత్రిలో డీ అడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేసి, అవసరమైన వారికి ఇక్కడ చికిత్స అందించాలని కలెక్టర్ సూచించారు.

అటవీ శాఖ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములు పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలన్నారు.

జిల్లాలోని ఆసుపత్రులు, మెడికల్ షాపులలో స్టాక్ వివరాలను ప్రతి నెల తనిఖీ చేయాలని డ్రగ్ ఇన్స్ పెక్టర్ కు సూచించారు.

ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ చంద్రయ్య అడిషనల్ ఎస్పీ చంద్రయ్య మాట్లాడారు. మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా విద్యార్థులకు , యువతకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, వ్యాస రచన, డ్రాయింగ్ పోటీలు చేపట్టి విజేతలకు బహుమతులు అందజేశామని తెలిపారు. యువత గంజాయి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు.

సమావేశంలో డీఎం హెచ్ ఓ రజిత, డీఏఓ అఫ్జల్ బేగం, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్, డీఐఓ శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి పథకంతో మహిళలకు ఎంతో ఉపయోగం

**3 కోట్ల ఉచిత బస్ టికెట్లపై జిల్లా మహిళలు రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లో ప్రయాణించారు..**
**110 కోట్ల రూపాయలు ఆదా చేశారు..**
**కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**
**రాష్ట్ర వ్యాప్తంగా 200 కోట్ల టికెట్లపై ఉచిత బస్ ప్రయాణాలు పూర్తయిన సందర్భంగా జిల్లాలో సంబురాలు**




**రాజన్న సిరిసిల్ల జిల్లా, జూలై - 23 (ప్రజాబలం ప్రతినిధి)**మహాలక్ష్మి పథకం మహిళలకు ఎంతో ఉపయోగకరంగా ఉందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం మొట్టమొదటి సారిగా అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం విజయవంతంగా కొనసాగుతున్నది. 2023 డిసెంబర్ 9 నుంచి మహాలక్ష్మి పథకం అమల్లోకి రాగా.. ఆర్టీసీ బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణం చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 200 కోట్ల టికెట్లపై ఉచిత బస్ ప్రయాణాలు పూర్తయిన సందర్భంగా సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ ఆవరణలో సంబరాలు నిర్వహించగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. దేశంలోని కొన్ని రాష్ట్రాల్లో ప్రభుత్వ ఆధ్వర్యంలో బస్సులు నిర్వహించే సంస్థలు లేవని గుర్తు చేశారు. తెలంగాణ, కర్ణాటకలో మాత్రమే మహిళలకు ఉచిత బస్ ప్రయాణాన్ని అందిస్తున్నారని వెల్లడించారు. జిల్లాలోని మహిళలు దాదాపు 20 నెలల కాలంలో మూడు కోట్ల ఉచిత టికెట్లపై ప్రయాణం చేశారని వెల్లడించారు. దీంతో వారికి 110 కోట్ల రూపాయలు ఆదా అయ్యాయని తెలిపారు మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంతో ఆదా అవుతున్న డబ్బులను పిల్లల ఆరోగ్యం, ఉన్నత చదువులు, పొదుపు ఇతర మార్గాల్లో పెట్టాలని సూచించారు. మహాలక్ష్మి పథకాన్ని విజయవంతంగా కొనసాగిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఆర్టీసీ ఎండీ సజ్జనార్ కు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని ఆయా డీఎంలు, ఆర్టీసీ సిబ్బందికి అభినందనలు తెలియజేశారు.సిరిసిల్ల ఆర్టీసీ డిపో ఎదురుగా ఉన్న స్థలాన్ని మున్సిపల్ సిబ్బందితో శుభ్రం చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటి వరకు మహిళలు 200 కోట్ల ఫ్రీ టికెట్స్?పై ప్రయాణం చేశారని, వాటి విలువ రూ.6,680 కోట్లు అని ఆర్టీసీ అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేస్తున్న పలువురు మహిళలను కలెక్టర్, డీఎంలు, అధికారులు సన్మానించారు. మహాలక్ష్మి ఉచిత ప్రయాణ పథకం, మహిళా సాధికారత మొదలైన అంశాలపై విద్యార్థులకు వ్యాస రచన ఇతర పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. సంబురాల్లో సిరిసిల్ల ఆర్టీసీ డిపో మేనేజర్ ఏ ప్రకాశరావు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ బాధితులకు కలెక్టర్ ఆర్థిక సహాయం

**ఇద్దరు మహిళలకు రూ. 1,75,000 చెక్కులు అందించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**
**కృత్ఞతలు తెలిపిన ఆయా కుటుంబాల సభ్యులు**



**రాజన్న సిరిసిల్ల జిల్లా జూలై - 23 (ప్రజాబలం ప్రతినిధి)** జిల్లాలోని ఇద్దరు క్యాన్సర్ బాధిత మహిళలకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆర్థిక సహాయం అందజేశారు. ఎల్లారెడ్డిపేట మండలం దుమాల గ్రామానికి చెందిన నిరంక స్వప్న(లత), కోనరావుపేట మండలం వట్టెంల పరిధిలోని అజ్మీరా తండాకు చెందిన అజ్మీరా కళ క్యాన్సర్ తో ఇబ్బంది పడుతున్నారు. తమ వైద్యానికి ఆర్థిక సహాయం అందించాలని వారు బుధవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కు విన్నవించారు.

దీంతో వెంటనే స్పందించిన కలెక్టర్ ఆ మహిళలకు ఆర్థిక సహాయం అందజేశారు. కోనరావుపేట మండలం వట్టెంల పరిధిలోని అజ్మీరా తండాకు చెందిన అజ్మీరా కళకు రూ. లక్ష సహాయం, ఎల్లారెడ్డిపేట మండలం దుమాల గ్రామానికి చెందిన నిరంక స్వప్న(లత), రూ. 75 వేల ఆర్థిక సహాయం చెక్కులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అందజేశారు. తమ ఇబ్బందుల పై వెంటనే స్పందించి ఆర్థిక సహాయం అందించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కు ఆయా మహిళల కుటుంబాల సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## హనుమాజీపేట, లింగంపల్లి ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్.





**వేములవాడ టౌన్, ( ప్రజాబలం),** విద్యార్థుల ఉన్నత స్థానాలకు ఎదిగేందుకు ఆయుధమని కలెక్టర్ సందీప్ కుమార్ ఝ పేర్కొన్నారు. వేములవాడ రూరల్ మండలం లింగంపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, హనుమాజీపేట గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్వాడి కేంద్రాన్ని కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.

లింగంపల్లి ప్రాథమిక పాఠశాలలో ఎంతమంది విద్యార్థులు ఉన్నారు, అనే వివరాలను ఉపాధ్యాయులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రతి తరగతి గదిని పరిశీలించి, విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించారు. నిరుపయోగంలో ఉన్న గదులను వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. అందుబాటులో ఉన్న డెస్క్ ల వివరాలపై ఆరా తీశారు. మధ్యాహ్న భోజనం తయారు చేస్తున్న తీరును పరిశీలించారు. ఎక్కడ లేని విధంగా మధ్యాహ్న భోజనం తయారీ కోసం గ్యాస్ సిలిండర్లు సమకూర్చడం జరిగిందని, విద్యార్థుల కోసం నాణ్యమైన భోజనం ప్రతిరోజు సిద్ధం చేయాలని సూచించారు. తరగతి గదిలో అవసరమైన మరమత్తులు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శి, ఉపాధ్యాయులను ఆదేశించారు.

తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలి.

హనుమాజీపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తరగతి గదులను పరిశీలించి, ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. పదవ తరగతి విద్యార్థులకు పలు గణితం ప్రశ్నలు బోర్డు మీద రాసి సమాధానాలు రాయించి, వారి సామర్థ్యాలను పరిశీలించారు. ప్రతి ఒక్కరు జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదగడానికి చదివే ముఖ్యమైన ఆయుధమని, తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చు విధంగా ఉన్నత విద్యను అభ్యసించి లక్ష్యాన్ని చేరుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. పాఠశాల ప్రాంగణంలోని కంప్యూటర్ ల్యాబ్, స్టోర్ రూమ్, అటల్ టింకరింగ్ ల్యాబ్ ను సందర్శించారు. కంప్యూటర్ ల్యాబ్ లో అన్ని కంప్యూటర్లు, గ్రంథాలయాన్ని వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. మధ్యాహ్న భోజనం తయారు కచ్చితంగా గ్యాస్ సిలిండర్ మీద చేయాలని ఆదేశించారు. ప్రాథమిక పాఠశాలలోని తరగతి గదులు సందర్శించి, విద్యార్థుల నమోదు, హాజరు వివరాలపై ఆరా తీశారు. ఒకటవ తరగతి గది పక్కన కొంత ఎత్తులో గోడ నిర్మించి, రేకులతో పైకప్పు వేయాలని పంచాయతీ కార్యదర్శులు ఆదేశించారు. విద్యార్థులకు సరిపడ కంటే ఎక్కువ ఉన్న డిస్కులను అవసరమైన వేర ఇతర పాఠశాలలకు పంపించాలని అధికారులకు సూచించారు. అనంతరం పాఠశాల ఆవరణలోని అంగన్వాడి కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందించాలని, వారి వివరాలను ఎప్పటికప్పుడు యాప్ లో నమోదు చేయాలని సూచించారు.

### విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు. కలెక్టర్ సందీప్ కుమార్ ఝ.
### హనుమాజీపేట గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం),** వైద్య సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ సందీప్ కుమార్ ఝ హెచ్చరించారు. వేములవాడ రూరల్ మండలంలోని హనుమాజీపేట గ్రామంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలోని అన్ని విభాగాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, వైద్యులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎంతమంది వైద్య సేవల కోసం వస్తున్నారని, ఎంతమందికి డయాగ్నొస్టిక్ సేవలందిస్తున్నారని వివరాలపై ఆరా తీశారు. వైద్య పరీక్షల కోసం ఎన్ని శాంపిల్స్ ను టి హబ్ కు పంపిస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే పేషెంట్లకు అంకితభావంతో వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. సిబ్బంది అందరూ కచ్చితంగా ఆరోగ్య కేంద్రంలోని అందుబాటులో ఉండి, పేషెంట్లకు వైద్య సేవలు అందించాలని సూచించారు.

## నాంపల్లి మండలం తహసీల్దార్ ను సత్కరించిన గోషామహల్ కాంగ్రెస్ నాయకులు





**నాంపల్లి ప్రజాబలం ప్రతినిధి:** బుధవారంనాడు నాంపల్లి మండలం తహసీల్దార్ గా బదిలీపై వచ్చిన నయీమ్ ఉద్దీన్ ని మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించడం జరిగింది, తదనంతరం గోషామహల్ నియోజకవర్గం డెవలప్మెంట్ ఫోరమ్ తరపున దాదాపు 100మంది కుటుంబాలను నిరుపేదలుగా గుర్తించిన జాభితాను అధికారికంగా ఎస్ ఇ ఎస్ నిర్వహించి అతి నిరుపేదలుగా గుర్తించిన జాభితాను మాకు అందించవలసిందిగా కోరిన వెంటనే సానుకాలతను తెలియ చేసారని బద్దం సతీష్ గౌడ్ కన్వీనర్ నియోజకవర్గం డెవలప్మెంట్ ఫోరమ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తెలిపారు, ఈకార్యక్రమంలో నిర్మల్ కుమార్ యాదవ్ ఏఐసీసీ ఓబీసీ జాయింట్ కన్వీనర్, డాక్టర్ వంజరి శ్రీనివాస్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు,చేతనే యూత్ కాంగ్రెస్ నాయకులు, కామలుద్దీన్ సేవాదళ్ నాయకులు, రాధా కృష్ణ, సీనియర్ నాయకులు తదితరులు పాల్గోన్నారు.

## కొడుక్కి భోజనం తెచ్చిన పెద్దిరెడ్డి

రాజమండ్రి, జూలై 23 ఏపీ లిక్కర్ స్కాంలో అరెస్టయిన వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి ప్రస్తుతం రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న సంగతి తెలిసిందే. మిథున్ రెడ్డికి ఒక పూట ఇంటి భోజనం అందించేందుకు కోర్టు ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో, ఆయన తండ్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఇతర కుటుంబ సభ్యులు రాజమండ్రి జైలు వద్దకు భోజనం తీసుకువచ్చారు. జైల్లో మిథున్ రెడ్డిని కలిసి మాట్లాడారు. అనంతరం జైలు వెలుపల పెద్దిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ, టెర్రరిస్టులను ట్రీట్ చేసే విధంగా ఇక్కడి పరిస్థితులు ఉన్నాయని ఆరోపించారు. మిథున్ రెడ్డి ఒక ఎంపీ అని, ప్రజా ప్రతినిధులకు సౌకర్యాలు, గౌరవం అందించాల్సిన అవసరం ఉందన్నారు. న్యాయపరమైన హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. అయితే, వైద్య సమస్య ఉన్నప్పటికీ మిథున్ రెడ్డి ప్రత్యేక సౌకర్యాలు కోరే వ్యక్తి కాదని అన్నారు. తన కుమారుడు ఆరోగ్యంగా, సంతోషంగానే ఉన్నాడని వెల్లడించారు. కోర్టు ఒక పూట ఇంటి భోజనానికే అనుమతించిందని వెల్లడించారు. ఇటువంటి పరిస్థితులను వైసీపీ శ్రేణులు అధిగమిస్తాయని, త్వరలోనే చంద్రబాబు ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు వస్తాయని అన్నారు

# ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు పెద్దపీట.

**200 కోట్ల ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణాలు.**
**నేటి కైనా కేటీఆర్, హరీష్ రావు ఉచిత బస్ ప్రయాణాలను స్వాగతించాలి.**
**త్వరలోనే తిప్పాపూర్ బస్టాండ్ కు నూతన శోభ.**
**వేములవాడ బస్ డిపో ద్వారా ఒక కోటి 55 లక్షల ప్రయాణాల ద్వారా సుమారు 57 కోట్ల 66 లక్షలు ఆదా.**
**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.**
**వేములవాడలో ఆర్టీసీ సంబరాల్లో పాల్గొన్న విప్.**







**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు పెద్దపీట వేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం రోజున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంలో మరో మైళ్ళు రాయిని అధిగమించిన నేపథ్యంలో వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ ఆర్టీసీ డిపో ఆవరణలో ఏర్పాటు చేసిన సంబరాలలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించిన మహిళలను, విద్యార్థినిలను ప్రభుత్వ విప్ సన్మానించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే కాంగ్రెస్ సర్కార్ 2023 డిసెంబర్ 9వ తేదీన మహాలక్ష్మి పేరిట మహిళల కోసం ప్రారంభించిన ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం పథకం కింద గత 18 నెలల్లో రికార్డు స్థాయిలో 200 కోట్ల మంది ప్రయాణించారని తద్వారా ఆర్టీసీకి 6,680 కోట్ల మేరా మహిళలకు ఆదా అయిందని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యంలో చాలావరకు మహిళలు ఉచిత బస్సు ప్రయాణం ద్వారా మిగిలిన డబ్బులను ఆదా చేసుకుని వాటి ద్వారా చిట్టీలు వేస్తున్నామని మహిళలు చెప్పడం ప్రజా ప్రభుత్వానికి గర్వకారణం అన్నారు.

వేములవాడలో డిపో పరిధిలో ఆరు మండలాల పరిధిలో మహిళా ప్రయాణికులు సుమారు ఒక కోటి 55 లక్షల మంది ప్రయాణం చేశారని తద్వారా 57 కోట్ల 66 లక్షల రూపాయలను ఆదా చేసుకున్నారని ప్రతిరోజు సగటున26,330 మంది మహిళలు ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్నారని తెలిపారు.

మహిళలకు 500 కే ఉచిత గ్యాస్ సిలిండర్, గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందజేయడం జరుగుతుందన్నారు. రైతులకు రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. గత పది సంవత్సరాల లో బి.ఆర్.ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని కానీ ప్రజా ప్రభుత్వంలో నూతన రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందన్నారు.

ఆనాడు ఆర్టీసీ సంస్థ సంక్షోభంలో ఉండేదని కానీ ప్రజా ప్రభుత్వంలో ఆర్టీసీ డిపోలో ప్రయాణికులతో కిటకిటలాడుతున్నాయి అని తెలిపారు. బస్సు ప్రయాణాలు జరగడం వల్ల చిరు వ్యాపారులకు, కిరాణా దుకాణదారులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు.

నేటి కైనా కేటీఆర్, హరీష్ రావు ఉచిత బస్ ప్రయాణాలను స్వాగతించాలి.

ప్రజా ప్రభుత్వం ఏర్పడిన మూడు రోజుల్లోనే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రవేశపెట్టిన తొలినాలలో మహిళలను అవమానపరిచేలా మాట్లాడిన కేటీఆర్, హరీష్ రావు వారిని చులకనగా చూస్తూ మాట్లాడారని అన్నారు. మహిళలు ఉచిత బస్ ప్రయాణాన్ని సద్వినియోగం చేసి 200 కోట్ల ప్రయాణాలు చేశారని, ఇప్పుడు కేటీఆర్, హరీష్ రావు ఏమంటారని విప్ ప్రశ్నించారు. ఇప్పటికైనా కేటీఆర్, హరీష్ రావు మహిళలు క్షమాపణ చెప్పాలని ఈ పథకం దిగ్విజయంగా కొనసాగడం పట్ల వారు ప్రభుత్వానికి అభినందనలు తెలపాలని సూచించారు.

మహిళలు దర్జాగా ఆర్టీసీ బస్సులో తమ సొంత వాటిగా భావించి ప్రయాణాలు చేస్తున్నారని అన్నారు. మన ప్రాంతంలో బస్సుల సంఖ్య తక్కువగా ఉంటే మొన్న జరిగిన అసెంబ్లీ సమావేశాలలో బస్సుల సంఖ్య పెంచాలని కోరడం జరిగిందని ఇప్పటికే కొన్ని బస్సులను పెంచడం జరిగిందని త్వరలోనే ఇంకా బస్సుల సంఖ్య పెంచడం జరుగుతుందన్నారు.

త్వరలోనే తిప్పాపూర్ బస్టాండ్ కు నూతన శోభ.

గత ప్రభుత్వంలో తిప్పాపూర్ బస్టాండ్ తీసివేస్తామంటే నిలబడి దాన్ని ఆపడం జరిగిందన్నారు. తిప్పాపూర్ నుండి రోడ్డు వెడల్పు పనులు శరవేగంగా జరుగుతున్నాయని అన్నారు. భూ నిర్వాసితులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు. రోడ్డు నిర్మాణం పూర్తయితే తిప్పాపూర్ బస్టాండ్ కు నూతన శోభ సంతరించుకుంటుందని తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ తో మాట్లాడి తిప్పాపూర్ బస్టాండ్ కి నూతన శోభ సంతరించుకునేలా బస్టాండును తీర్చిదిద్దుతానని తెలిపారు.

మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే సంకల్పంతో ముందుకు పోతున్నారని తెలిపారు. అందులో భాగంగా రాష్ట్రంలో ఇందిరా మహిళా శక్తి పథకాన్ని ప్రారంభించడం జరిగిందని తద్వారా మహిళలకు వడ్డీ లేని రుణాలు మంజూరు చేసి వారిని వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి సంకల్పించారని అన్నారు.

ఆనాడు ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు మేలు జరుగుతే మళ్ళీ రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో మహిళా తల్లులకు పెద్దపీట వేయడం జరుగుతుందని తెలిపారు. గతంలో వైయస్ పావలా వడ్డీకే రుణాలు మంజూరు చేశారని, ఐకెపి కేంద్రాలను ప్రారంభం చేసి మహిళలకు ఆర్థిక స్వాలంబన దిశగా ప్రోత్సాహం అందించారని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో మహిళలకు 20వేల పైచిలుకు కోట్లను కేటాయించడం జరిగిందని తెలిపారు.

గత ప్రభుత్వం మహిళా సంఘాలను ఏమాత్రం పట్టించుకోలేదని చివరికి మూడు సంవత్సరాల వడ్డీని ఎగవేసినట్లు తెలిపారు. మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్, ఆర్టీసీ సంస్థకు అద్దె బస్సులు, పెట్రోల్ పంప్, ధాన్యం కొనుగోలు, రైస్ మిల్లు వంటి అనేక వ్యాపారాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రభుత్వం నూతనంగా అందించే రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లను కూడా మహిళల పేరు మీద మంజూరు చేస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, వేములవాడ పట్టణ సిఐ వీరప్రసాద్, ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆర్టీసీ సిబ్బంది, ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

## వామపక్ష విద్యార్థి సంఘం పిలుపుమేరకు వేములవాడలో విద్యా సంస్థలు బంద్.




**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** బుధవారం రోజున విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా( ఎస్ఎఫ్ఐ ) పిలుపుమేరకు వేములవాడ పట్టణంలో విద్యాసంస్థల బంద్ విజయవంతమైందని ఎస్ఎఫ్ఐ జిల్లా మహిళా కన్వీనర్ సంజన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 19 నెలలు గడుస్తున్న ప్రభుత్వ విద్యాసంస్థలను గాలికి వదిలేయడం సరైనది కాదు అని, పేద,బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు చదువుతున్న విద్యాసంస్థలకు గత సంవత్సరాల తరబడి రావాల్సిన స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ 8000 వేలకోట్ల బకాయిలు పెండింగ్లో ఉండడంతో విద్యార్థులు ఉన్నతమైన చదువులు చదువుకోవడానికి అనేక రకాలైన ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నదని, కాలేజీ యాజమాన్యాలు ఫీజులు కడితేనే సర్టిఫికెట్స్ ఇస్తామని వేధిస్తున్నారని,

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మూత్రశాలలు, మరుగుదొడ్లు నిర్మించకపోవడం వల్ల విద్యార్థులు బయటకు వెళ్లాల్సిన పరిస్థితి వస్తుందన్నరు.

రాష్ట్రంలో కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలలో విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తున్న ఫీజుల నియంత్రణ చట్టాన్ని ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థల్లో పకడ్బందీగా అమలు చేయాలని, తదితర డిమాండ్స్ పైన నిర్వహించిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైందని ఆమె తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ వేములవాడ మండల అధ్యక్షుడు సామల. సాయి భరత్, కార్యదర్శి కడారి శివ తదితరులు పాల్గొన్నారు.

## తల్లి జ్ఞాపకార్థం అంగన్వాడీ విద్యార్థులకు బ్యాగులు, ఆట వస్తువులు వితరణ చేసిన మాజీ కౌన్సిలర్.




**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** బుధవారం రోజున వేములవాడ పట్టణంలోని ఓల్డ్ అర్బన్ కాలనీ అంగన్వాడీ కేంద్రంలో వేములవాడ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ సిరిగిరి చందు తన తల్లి గారైన సిరిగిరి కౌసల్య జ్ఞాపకార్థం అంగన్వాడి విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, పలకలు, ఆట వస్తువులు అందజేశారు. ముందుగా బి.ఆర్.ఎస్ నాయకులతో కలిసి తన తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సిరిగిరి చందు మాట్లాడుతూ తన తల్లి అంగన్వాడీ టీచర్ గా సేవలందించారని ఆమె జ్ఞాపకార్థం అంగన్వాడి విద్యార్థులకు బ్యాగులు, పలకలు, ఆట వస్తువులను అందజేశామని తెలిపారు. అనంతరం బి ఆర్ ఎస్ నాయకులు మాట్లాడుతూ తల్లి జ్ఞాపకార్థం ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలు చేయడం హర్షణీయమన్నారు. విద్యార్థులకు చదువుకు సంబంధించిన సామాగ్రి అందజేయడంతో విద్యార్థుల్లో చదువు కోవాలనే ఉత్సాహం పెరుగుతుందని, ప్రజా ప్రతినిధులు సామాజిక సేవా కార్యక్రమాల్లో విరివిరిగా పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు, వేములవాడ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ నిమ్మిశెట్టి విజయ్, మాడిశెట్టి కృపాల్, కందుల క్రాంతి కుమార్, గంద్ర రాజేందర్, దేవరాజు, ముద్రకోల వెంకటేష్, జోగిని శంకర్, కమర్ బిన్ బలాల, స్థానిక అంగన్వాడీ టీచర్ తదితరులు పాల్గొన్నారు.

## రుద్రంగిలో అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి.



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, రుద్రంగి, ( ప్రజాబలం),** రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలోని నంది వాగు సమీపంలో ఆదరవేణి వెంకటి అనే వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. మృతుడి పూర్తి వివరాలు ఇంకా వెల్లడి కావలసి ఉంది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటన స్థలానికి చేరుకొని క్షేత్రస్థాయిలో పరిస్థితిని పరిశీలిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

వెంకట మృతి వెనుక కారణాలపై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇది ప్రమాదమా, మరేదైనా కారణమా, అనే దానిపై స్పష్టత రావాల్సి ఉంది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుగుతున్నట్లు సమాచారం.

## ఆశీరెడ్డిపల్లి లో ఘనంగా జాతీయ జెండా దినోత్సవం. దేశభక్తికి నిదర్శనం మూడు రంగుల జెండా.



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, చందుర్తి, ( ప్రజాబలం ),** చందుర్తి మండలం ఆశిరెడ్డిపల్లి పాఠశాలలో జాతీయ జెండా దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు జాతీయ జెండాను చేతిలో పట్టుకుని ప్రదర్శన నిర్వహించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్. రజిత మాట్లాడుతూ రెపరెపలాడే మూడు రంగుల జెండా భారతీయులలో గొప్ప స్ఫూర్తిని చాటుతూ దేశభక్తిని నింపిందని, మన జెండా దేశానికి బానిస సంకెళ్ళ నుంచి విముక్తి కల్పించడంతోపాటు, సమస్త భారతావనిని ఏకతాటిపైకి వచ్చేలా చేసిందని, దేశ సమగ్రతను, సార్వభౌమత్వాన్ని ప్రతిబింబింపజేసే త్రివర్ణ పతాకాన్ని 1947, జూలై 22న జరిగిన సమావేశంలో రాజ్యాంగ సభ ఆమోదించిందని, త్రివర్ణ పతాకాన్ని తెలుగువారైన పింగిలి వెంకయ్య రూపొందించారని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంపతి రమేష్, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com